Published by Telangana
TS-25-0034017

# సత్యమేవ జయతే

తెలుగు దినపత్రిక

- ధర్మం నిలబడాలి, సత్యం గెలవాలి, సత్యం మాత్రమే గెలవాలి జైహింద్

సంపుటి : 01 సంచిక : 26 ప్రచురణ : తెలంగాణ, ఎడిటర్ : జె. భాస్కర్, గురువారం 23-01-2025 పేజీలు : 12 వెల : 2/-

**విలేకరులు కావలెను**

తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా "సత్యమేవ జయతే" తెలుగు దినపత్రికలో బ్యూరో మండలాల రిపోర్టర్లా పనిచేయుటకు జిల్లాల నియోజకవర్గ స్థాయిలో ఉత్సవంతులు అయిన యువతి యువకులు కావలెను కొత్త వారికి మరియు అనుభవం ఉన్నవారికి అవకాశం ఇవ్వబడును. రిపోర్టర్లుగా అపాయింట్మెంట్ అయిన తర్వాత వారికి లైవ్ అకౌంట్ కూడా ఇవ్వబడును. సంప్రదించవలసిన ఫోన్ నెంబర్ 9959479325

## ఒకే వేదికపై ముగ్గురు ముఖ్యమంత్రులు

# ఎంతో సంతోషంగా ఉంది

- ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

- మూడు ప్రాంతాలుగా తెలంగాణ అభివృద్ధి
- తెలంగాణలో రూ.45వేల కోట్లతో సన్ పెట్రో ప్రాజెక్టులు - రేవంత్ సమక్షంలో ఒప్పందం







దావోస్‌లో జరుగుతున్న వరల్డ్ ఎకనామిక్ ఫోరమ్ సదస్సు వేదికగా తెలంగాణ, ఏపి, మహారాష్ట్ర రాష్ట్రాల ముఖ్యమంత్రులు రేవంత్ రెడ్డి, చంద్రబాబు , దేవేంద్ర ఫడ్నవీస్ కీలక భేటీ అయ్యారు. ఈ సందర్భంగా పలు కీలక అంశాలపై చర్చ జరిగింది. సరిహద్దు రాష్ట్రాలతో స్నేహపూర్వక సంబంధాలు కొనసాగిస్తూ అభివృద్ధి విషయంలో ప్రపంచంతో పోటీ పడాలన్నదే తెలంగాణ ఆకాంక్ష అని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఈ సందర్భంగా వ్యాఖ్యానించారు. రేవంత్, చంద్రబాబు, ఫడ్నవీస్ భేటీవరల్డ్ ఎకనమిక్ ఫోరం ఆధ్వర్యంలో దావోస్ లో జరిగిన "కంట్రీ స్ట్రాటజిక్ డైలాగ్" రౌండ్ టేబుల్ సమావేశంలో మాట్లాడారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, మహారాష్ట్ర ముఖ్యమంత్రి దేవేంద్ర ఫడ్నవిస్‌తో కలిసి ఒకే వేదిక పంచుకున్నారు. ఈ సందర్భంగా రేవంత్ రెడ్డి పలు ప్రశ్నలపై మాట్లాడారు. 'పొరుగు రాష్ట్రాలైన ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు, అలాగే మహారాష్ట్ర ముఖ్యమంత్రి దేవేంద్ర ఫడ్నవీస్‌తో వేదికను పంచుకోవడం నాకు ఎంతో సంతోషంగా ఉంది.

న్యూయార్క్, టోక్యో లాంటి నగరాల స్థాయికి హైదరాబాద్ రాజధానిగా ఉన్న తెలంగాణ ప్రపంచంతోనే పోటీ పడుతుంది. అభివృద్ధి బాటలో నడవడానికి తెలంగాణ పొరుగు రాష్ట్రాలతో సుహృద్భావ సంబంధాలను కొనసాగిస్తుంది. కంప్యూటర్స్, టెలికాం రంగాల్లో రాజీవ్ గాంధీ ప్రారంభించిన సంస్కరణలు, ఆ తర్వాత పీవీ నరసింహారావు సరళీకృత ఆర్థిక విధానాలతో ప్రపంచ దేశాలతో పోటీ పడే మార్గాన్ని చూపించారు. చంద్రబాబు, రాజశేఖర రెడ్డి రాష్ట్రాన్ని, ముఖ్యంగా హైదరాబాద్‌ను అభివృద్ధి చేసిన తీరు అసాధారణం అని రేవంత్ రెడ్డి కొనియాడారు. ఇప్పుడు, తెలంగాణ ప్రపంచ స్థాయి నగరాలతో, టోక్యో, సింగపూర్ వంటి నగరాలతో పోటీపడుతోంది. దేశీయ రాష్ట్రాలతో పోటీ పడటం కాకుండా చైనా ప్లస్ వన్ కంట్రీకి తెలంగాణ గమ్యస్థానంగా ఉంటుంది. దేశాన్ని ఐదు ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా అభివృద్ధి చేయాలన్న భారత ప్రధానమంత్రి లక్ష్యసాధనలో తెలంగాణ భాగస్వామ్యమవు తుంది. 1 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా ఎదిగేందుకు తెలంగాణ ప్రభుత్వం పకడ్బందీ ప్రణాళికలతో

మిగతా 2లో



## 'బేటీ బచావో బేటీ పఢావో'కు పదేళ్లు

**న్యూఢిల్లీ :** 'బేటీ బచావో బేటీ పఢావో' పథకం పది సంవత్సరాలు పూర్తి చేసుకోవడంతో లింగ వివక్షలను అధిగమించడంలో అది కీలకం అయిందని, అదే సమయంలో విద్య, తన కలల సాకారానికి అవకాశాల కల్పన బాలికకు అందుబాటులో వచ్చేలా సరైన వాతావరణాన్ని అది సృష్టించిందని ప్రధాని నరేంద్ర మోడీ బుధవారం వెల్లడించారు. బేటీ బచావో బేటీ పఢావో (బిబిబిపి) పథకాన్ని ప్రధాని 2015 జనవరి 22న హర్యానా పానిపట్‌లో ప్రారంభించారు. శిశు లింగ నిష్పత్తి (సిఎస్ఆర్) క్షీణతను అరికట్టడానికి, జీవన వలయంలో మహిళా సాధికారత సమస్యలు పరిష్కరించడానికి బిబిబిపి దోహదం చేస్తుంది. 'ఇప్పుడు మనం బేటీ బచావో బేటీ పఢావో ఉద్యమానికి పది సంవత్సరాలు పూర్తి చేసుకుంటున్నాం. గడచిన దశాబ్దంలో అది పరివర్తనాత్మక, ప్రజల సాధికార పథకంగ మారింది.
అన్ని వర్గాల ప్రజలను భాగస్వాములను చేసింది' అని మోడీ తెలిపారు. 'బేటీ బచావో బేటీ పఢావో' పథకం లింగ వివక్షలను అధిగమించడంలో కీలకం అయిందని, అదే సమయంలో బాలిక విద్య సౌకర్యం, తన కలల సాకారానికి అవకాశాలు పొందేటా సరైన వాతావరణాన్ని సృష్టించిందని

మిగతా 2లో

## 54 మంది మంత్రులతో కలసి పుణ్య స్నానం చేసిన సిఎం యోగి ఆదిత్యనాథ్



**ప్రయోగ్‌రాజ్ :** ఉత్తరప్రదేశ్ ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్, ఉపముఖ్యమంత్రి కేశవ్ ప్రసాద్ మౌర్య సహా 54 మంది రాష్ట్ర మంత్రులు మహా కుంభమేళా నేపథ్యంలో త్రివేణి సంగమం వద్ద నేడు పుణ్యస్నానాలు ఆచరించారు. త్రివేణి సంగమంలో పుణ్యస్నానాలు ఆచరించేం దుకు ప్రపంచవ్యాప్తంగా భక్తకోటి తరలి వస్తోంది. 45 రోజుల పాటు జరగనున్న ఈ కుంభమేళాలో ప్రతిరోజు కోటి మందికి పైగా భక్తులు పుణ్యస్నానాలు ఆచరిస్తున్నారు.
మంత్రులతో కలిసి సీఎం యోగి ఆదిత్యనాథ్ కూడా ఈరోజు పుణ్యస్నానాలు ఆచరించారు. గంగమ్మ తల్లికి

మిగతా 2లో

## అప్పుడు రేవంత్ రెడ్డివి కోతలు.. ఇప్పుడు ఎగవేతలు: హరీష్ రావు



**సిద్ధిపేట:** దరఖాస్తుల పేరుతో ప్రజల ఉసురు ఎందుకు పోసుకుంటున్నారు? ప్రజల డబ్బులు ఎందుకు వృథా చేస్తున్నారని బిఆర్ఎస్ ఎంఎల్ఏ హరీష్ రావు ప్రశ్నించారు. ప్రజలు ఎన్నిసార్లు ప్రభుత్వానికి దరఖాస్తులు పెట్టాలి? దరఖాస్తు పెట్టిన ప్రతిసారి 30, 40 రూపాయలు ఖర్చు అవుతుందని, ప్రజాపాలనలో అప్లికేషన్ పెట్టాం, మీ సేవలో అప్లికేషన్ పెట్టాం, ఇప్పుడు మళ్లీ గ్రామసభల్లో అప్లికేషన్ పెట్టుకున్నామని ప్రజలు అంటున్నారని, ప్రజాపాలన కార్యక్రమంలో తీసుకున్న దరఖాస్తులను ఆన్ లైన్ ఎందుకు చేయలేదని ప్రశ్నించారు. ఆన్ లైన్ దరఖాస్తులు కట్టగట్టి పక్కకు పడేయడం వల్ల మళ్ళీ మళ్ళీ దరఖాస్తులు పెట్టుకునే పరిస్థితి ఏర్పడిందని ధ్వజ మెత్తారు. సిద్దిపేట పట్టణం గాడిచర్లపల్లి 15వ వార్డ్‌లో

మిగతా 2లో



## పదేళ్లు రేషన్ కార్డులే ఇవ్వలేదు : మంత్రి సీతక్క

**హైదరాబాద్:** పదేళ్లుగా రేషన్ కార్డులు ఇవ్వలేదని, అందుకే ఉద్దేశ పూర్వకంగా బిఆర్ఎస్ పార్టీ నేతలు గొడవలు సృష్టిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. కేసీఆర్, కేటీఆర్ మాటలు నమ్మి కొందరు ఆర్థిక సామాజిక రాజకీయ కుల సమగ్ర ఇంటిటి సర్వేలో పాల్గొనలేదని, అటువంటి వారికి ఇప్పుడు పథకాలు రావనే ఆందోళన చెందుతున్నారని అన్నారు. ఏ ఒక్క అర్హుడు నష్టపోకుండా ప్రజాపాలన దరఖాస్తులు తీసుకున్నామని, గ్రామ సభల్లో కూడా దరఖాస్తులు తీసుకుంటున్నామని తెలిపారు. పది సంవత్సరాల్లో అన్ని సాఫీగా చేస్తే ఇన్ని సమస్యలు ఎందుకు ఉంటాయని ఆమె

మిగతా 2లో

## దాడులకు భయపడే ప్రసక్తే లేదు.. ఎమ్మెల్సీ కవిత

- మా పార్టీ కార్యాలయాలు, ఇళ్లపైకి వచ్చినా భయపడం
- 60లక్షల మంది సైనికులున్న కుటుంబం బీఆర్ఎస్
- వారు తలచుకుంటే కాంగ్రెస్ నాయకులు తిరిగే పరిస్థితి ఉండదు
- ఖబడ్దార్ కాంగ్రెస్ నాయకులు
- బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత



**యాదాద్రి భువనగిరి:** తమ పార్టీ కార్యాల యాలు, ఇళ్లపైకి వచ్చినా భయపడమని, 60లక్షల మంది సైనికులున్న కుటుంబం బీఆర్ఎస్ అని ఆ పార్టీ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత అన్నారు. బుధవారం స్థానిక పార్టీ కార్యాలయంలో ఆమె మాట్లాడారు. 60 లక్షల మంది బీఆర్ఎస్ కార్యకర్తలు తలుచుకుంటే తెలంగాణలో కాంగ్రెస్ నాయకులు తిరిగే పరిస్థితి ఉండదన్నారు. ఖబర్దార్ కాంగ్రెస్ నాయకులు జాగ్రత్తగా ఉండండి అంటూ ఆమె హెచ్చరించారు. ఇంకోసారి బీఆర్ఎస్ కార్యాలయం వైపు

మిగతా 2లో

## పోలీస్ వ్యవస్థ గౌరవాన్ని మరింత పెంచుతాం - వంగలపూడి అనిత



**హైదరాబాద్:** చట్టానికి వ్యతిరేకంగా ఎవ్వరు తప్పు చేసిన, ఎంతటి వారైనా పోలీసు వ్యవస్థ నుండి తప్పించుకోలేరని రాష్ట్ర హోం, విపత్తు నిర్వహణ శాఖ మంత్రి వంగలపూడి అనిత హెచ్చరించారు. రాష్ట్రవ్యాప్తంగా ఫ్రెండ్లీ పోలీసింగ్ విధానాన్ని అమలు చేస్తున్నామన్న ఆమె ప్రజా భాగస్వామ్యంతో నేర రహిత సమాజ స్థాపనకు పని చేస్తున్నామన్నారు. ఇప్పటికే డ్రగ్స్ గంజాయి వంటి వాటిపై ఉక్కు పాదం మోపామని, సురక్షతో ప్రజలకు మరింత భద్రత పెరగనుందని పోలీస్ వ్యవస్థ గౌరవాన్ని మరింత పెంచేలా ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. విజయవాడలోని ఏ ప్లస్ కన్వెన్షన్ సెంటర్లో బుధవారం జిల్లావ్యాప్తంగా కొత్తగా ఏర్పాటు చేసిన 1000 సీసీ కెమెరాలు డిజిపి ద్వారకా తిరుమల రావు, ఎంపీ కేసినేని శివనాద్, కలసి లాంఛనంగా ప్రారంభించారు. అలాగే స్టేషన్ల వారీగా ఏర్పాటుచేసిన సురక్ష కమిటీలను సైతం ఆమె ప్రారంభించారు. ఈ సందర్భంగా నిర్వహించిన సమావేశంలో ఆమె మాట్లాడుతూ అవగాహనతోనే

మిగతా 2లో



## యుఎస్‌కు సమర్థులు రావాలని

# నా ఆకాంక్ష

**వాషింగ్టన్ :** హెచ్1బి గెస్ట్ వర్కర్స్ వీసాపై రెండు పక్షాల వాదనను ఇష్టపడతానని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ చెప్పారు. అమెరికాకు'అత్యంత సమర్థులైన','ఘనులైన' వ్యక్తుల అవసరం ఉందని. అది ఈ వీసా కార్యక్రమం ద్వారా సాధ్యం అవుతుందని ట్రంప్ తెలిపారు. తాను కూడ హెచ్1బి వీసా కార్యక్రమాన్ని వినియోగించుకున్నానని ట్రంప్ తెలియజేశారు. సైద్ధాంతిక లేదా సాంకేతిక నైపుణ్యం అవసరమైన ప్రత్యేక ఉద్యోగాల్లో విదేశీ కార్మికులను నియమించుకోవడానికి యుఎస్ కంపెనీలను అనుమతించే నాన్ ఇమ్మిగ్రంట్ వీసా హెచ్1బి వీసా,

మిగతా 2లో

# ఇందిరమ్మ ఇళ్లు, రేషన్ కార్డులు నిరంతర ప్రక్రియ : జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు.
















## అర్హులందరికీ సంక్షేమ పథకాలు లబ్ధి చేకూర్చడమే ధ్యేయంగా ప్రభుత్వం ప్రజా పాలన గ్రామ సభలు.

**సత్యమేవ జయతే పుల్కల్**జిల్లాలోని అర్హులందరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందజేయడమే లక్ష్యంగా గ్రామసభలు నిర్వహిస్తున్న సంగారెడ్డి జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతి అన్నారు.బుధవారం చౌటకూర్ మండలం బద్రి గూడెం గ్రామంలో ఏర్పాటు చేసిన గ్రామ సభకు కలెక్టర్ వల్లూరు క్రాంతి, మునిపల్లి మండలంలో బుధేరా గ్రామంలో అదనపుకల్లెక్టర్ చంద్రశేఖర్ లు వేరువేరుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాల్లో ఏర్పాటు చేసిన గ్రామసభలలో జిల్లా కలెక్టర్, అదనపు కలెక్టర్లు మాట్లాడారు. ఈ నెల 26 నుండి ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేయనున్న రైతు భరోసా, ఇందిరమ్మ ఇల్లు, రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకాల కింద లబ్ధి పొందేందుకు గాను అర్హులైన ప్రతి ఒక్కరు గ్రామ సభలను సద్వినియోగం చేసుకోవాలని గ్రామస్తులకు సూచించారు. ఈ నెల 26 నుండి ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా రైతు భరోసా, ఇందిరమ్మ ఇళ్లు, రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకాల ప్రారంభిచనునట్లు తెలిపారు. సంక్షేమ పథకాల అమలు నిరంతర ప్రక్రియగా కొనసాగుతుందని, ముసాయిదా జాబితాలో పేర్లు రాని వారు ఎలాంటి ఆందోళనకు, అపోహలకు గురి కావలసిన అవసరం లేదన్నారు. అర్హత కలిగిన వారందరూ కూడా మళ్ళీ గ్రామ సభలో లేదా ఎంపీడీఓ కార్యాలయంలో ఏర్పాటుచేసిన ప్రజా పాలన సేవా కేంద్రాలలో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇల్లు తదితర పథకాల కోసం వచ్చిన ప్రతి దరఖాస్తును పరిశీలించి, అర్హులందరికీ లబ్ధి చేకూరుస్తామని భరోసా కల్పించారు. ఈ మేరకు గ్రామాలలో అర్హులైన వారు ఆయా సంక్షేమ పథకాల కింద దరఖాస్తులు చేసుకునేలా విద్యావంతులు, యువకులు ,గ్రామ పెద్దలు చొరవ చూపాలని సూచించారు. గ్రామసభలు ప్రశాంతంగా కొనసాగుతున్నాయని తెలిపారు. అర్హులైన అందరికీ పథకాలు వర్తిస్తాయని, ఇదొక నిరంతర ప్రక్రియ అని గ్రామస్తులకు తెలిపారు. ప్రజలు ఈ సభలను ఉపయోగించుకుని తమ అర్హతను నిర్ధారించి, పథకాల లబ్ధి పొందాలని సూచించారు.పంటలు సాగు చేస్తున్న ప్రతి రైతుకు ప్రభుత్వం రైతు భరోసా పథకం కింద ఎకరానికి 12,000 రూపాయలు చొప్పున పెట్టుబడి సాయం అందిస్తుందని అన్నారు. సాగు భూమిలేని వ్యవసాయ కూలీ కుటుంబాలకు ఇందిరమ్మ ఆత్మీయ భరోసాపథకింద ఒక్కో విడతహా౬ వేల రూపాయలు చొప్పున రెండు విడుదలకు 12 వేల రూపాయలు అందించడం జరుగుతుందన్నారు. రేషన్ కార్డులో కుటుంబ సభ్యుల పేర్లను చేర్చడం లేదా తొలగించడం జరగలేదని అన్నారు. ప్రస్తుతం ప్రభుత్వం అర్హులైన వారికి కొత్త రేషన్ కార్డులను జారీ చేయడాన్ని ప్రధాన లక్ష్యంగా పెట్టుకుందని పేర్కొన్నారు. అర్హుల నిర్ధారణ కోసం సామాజిక-ఆర్థిక సర్వే, మీ సేవా దరఖాస్తులు, గ్రామ సభలు, వార్డు సభల ద్వారా అందిన దరఖాస్తులను స్వీకరించి, సమగ్రంగా పరిశీలన జరుపుతున్నామని తెలిపారు . ప్రతి అర్హుడికి రేషన్ కార్డులు అందించేందుకు పారదర్శకంగా చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఇందిరమ్మ ఇళ్ల కోసం ప్రభుత్వం అర్హులైన సభ్యులకు సర్వే ఆధారంగా ఎంపిక చేసిన లబ్ధిదారుల వివరాలను వార్డు,గ్రామ సభలో అందరి సమక్షంలో చదివి వినిపించడం జరుగుతుందని అన్నారు. ఎక్కడ కూడా నిర్లక్ష్యాని తావు లేకుండా అధికారులందరూ అత్యంత జాగ్రత్తగా ఈ ప్రక్రియను సజావుగా నిర్వహించాలని పేర్కొన్నారు. ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ కార్యక్రమాలు ప్రజల అభివృద్ధికి ఎంతో దోహదపడతాయని చెప్పారు. ప్రజల సమస్యలను ప్రత్యక్షంగా తెలుసుకునేందుకు గ్రామ, వార్డు సభలు ఎంతో ఉపయుక్తంగా ఉంటాయని పేర్కొన్నారు. లబ్ధిదారుల పేర్లు లిస్ట్‌లో రాకపోతే ఎటువంటి ఆందోళనకు గురి కావాల్సిన అవసరం లేదని, గ్రామ, వార్డు సభలో మళ్లీ దరఖాస్తు చేసుకోవచ్చని,సంబంధిత సమస్యలను పరిష్కరించడానికి అధికారులు ఎప్పుడూ అందుబాటులో ఉంటారని తెలిపారు.అర్హులైన ప్రతి ఒక్కరికీ లబ్ధి చేకూర్చేందుకు కృషి చేస్తామన్నారు. గ్రామసభల తరువాత కూడా తహసిల్దార్, మున్సిపల్ కార్యాలయాల్లోని ప్రజా పాలన కేంద్రాలలో ఎప్పుడైనా దరఖాస్తు చేసుకోవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమాలలో ప్రజా ప్రతినిధులు, సంబంధిత అధికారులు,ప్రజలు,తదితరులు పాల్గొన్నారు.

## భక్తి మార్గంలో నడుచుకోవాలి. అందోల్ మాజీ ఎమ్మెల్యే చంటి క్రాంతి కిరణ్.






**సత్యమేవ జయతే: రేగోడు:** ప్రతి ఒక్కరూ భక్తి మార్గంలో నడుచుకోవాలని అందోల్ మాజీ ఎమ్మెల్యే చంటి క్రాంతి కిరణ్ అన్నారు. బుధవారం మండలంలోని ఇటిక్యాల గ్రామంలో శ్రీ సద్గురు శాంతప్ప మహారాజు 68వ వార్షికోత్సవ మహొత్సవనికి ఆయన ముఖ్య అతిథి హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బి ఆర్ఎస్ రాష్ట్ర నాయకులు జైపాల్ రెడ్డి, బి ఆర్ ఎస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి సుంకే రమేష్, బిఆర్ఎస్ పార్టీ రేగోడు గ్రామ అధ్యక్షులు రాచోటి సుభాష్, మాజీ ఎంపిటిసి గొల్ల నరసింహులు, నాయకులు వీరారెడ్డి, బసవరాజ్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజాపాలన కాదు, మీది ముమ్మాటికీ ప్రజా వ్యతిరేక పాలన:బండారి సునంద్



**సత్యమేవ జయతే – జోగులాంబ గద్వాల్** జోగులాంబ గద్వాల్: జిల్ల కేంద్రంలో బి ఆర్ యస్ జిల్లా నాయకులు బండారి సునంద్ మాట్లాడుతూ మీ సోకాల్డ్ ప్రజాపాలన పట్ల ప్రజలు ఎంత ఆగ్రహంతో ఉన్నారో ఇప్పటికైనా అర్ధమైందా?మీరు ఎంతో ఆడంబరంగా నిర్వహిస్తున్న గ్రామ సభల సాక్షిగా మీ ప్రభుత్వంపై ప్రజల్లో నెలకొన్న వ్యతిరేకత తేటతెల్లమైంది. ఊరూరా తిరగబడుతున్న జనం, ఎక్కడిక్కడ నిలదీస్తున్న ప్రజానీకాన్ని చూస్తే మీ ఏడాది పాలన పెద్ద ఫెయిల్యూర్ అని అర్థమవుతున్నది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డీ గారు విదేశాల్లో, మంత్రులందరూ పక్క రాష్ట్రాల్లో బిజీగా ఉంటే ప్రజలను ఎవరు పట్టించుకోవాలె. ఇందిరమ్మ రాజ్యంలో పోలీసు పహారా నడుమ గ్రామ సభలు నిర్వహించాల్సిన దుస్థితి రావడం దారుణం.పథకాల లబ్ధిదారుల ఎంపిక కోసం ప్రభుత్వం ఒకవైపు గ్రామ సభలు నిర్వహిస్తుంటే, మరోవైపు కార్యకర్తలకే పథకాలు ఇస్తామని అధికార పార్టీ ఎమ్మెల్యేలు, నాయకులు చెప్పడం సిగ్గుచేటు.అలాంటపుడు గ్రామ సభలు తూతూ మంత్రంగా నిర్వహిస్తున్నట్లేనా.? అర్హులైన వారికి పథకాలు ఎగ్గొడుతున్నట్లేనా?ఎన్నికల ముందు హామీలిస్తం, అధికారంలోకి వచ్చాక ఎగ్గొడుతం అన్నట్లుగా వ్యవహరిస్తే, ప్రజలు తగిన గుణపాఠం చెబుతారు.రుణమాఫీ, రైతు భరోసా, పంట బోనస్, ఇందిరమ్మ ఇండ్లు, రేషన్ కార్డులు.. అర్హులైన అందరికి ఇస్తామని చెప్పి ఇప్పుడు భారీ కోతలు విధిస్తే ప్రజలు తిరగబడకుండా ఏం చేస్తారు.మీరు నిర్వహిస్తున్న గ్రామ సభలు దగా..ఆరు గ్యారెంటీలు అమలు దగారుణమాఫీ చేయడం దగా
పంట బోనస్ ఇవ్వడం దగారైతు భరోసా అమలు దగారేషన్ కార్డుల జారీ దగాఇందిరమ్మ ఇండ్ల ఎంపిక దగా..ఏడాది కాలంలో మీరు చేసిన దగాను ప్రజలు అర్థం చేసుకున్నరు.మీరు చేసిన మోసాన్ని, నయవంచనను తెలుసుకున్నరు. నేడు యావత్ తెలంగాణ ఏకమై మీ దుర్మార్గ పాలనను నిలదీస్తున్నది. అడుగడుగునా ప్రశ్నిస్తున్నది.మరి ఇప్పుడు వారిపై ఎన్ని కేసులు పెడతరు. ఎంత మందిని అరెస్టులు చేస్తరు.మీ రాక్షస పాలనలో విసిగి, వేసారి పోయిన తెలంగాణ ప్రజలు ఉప్పెనగా ఉద్యమించక ముందే కళ్లు తెరవండి.ప్రతిపక్షాల మీద బురదజల్లడం మాని పరిపాలన మీద దృష్టి సారించండి.ఎన్నికల హామీలో చెప్పినట్లుగా అర్హులందరికీ ప్రభుత్వ పథకాలను అందజేయాలని ప్రభుత్వాన్ని బీఆర్ఎస్ పక్షాన డిమాండ్ చేస్తున్నాం అని బండారి సునంద్ గారు అన్నారు.ఈ కార్యక్రమంలో రఫీ లు మరియు బండారి సునంద్, ప్రేమ్ రాజ్ లు పాల్గొన్నారు.

## రైతు ఆత్మహత్యలపై ఏర్పాటు చేసిన బీఆర్ఎస్ అధ్యయన కమిటీ సమావేశం ప్రారంభం

ఎసమావేశానికి హాజరైన మాజీ మంత్రిల కేటీఆర్, మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్



**సత్యమేవ జయతే- హైదరాబాద్** రైతు ఆత్మహత్యలపై భారత రాష్ట్ర సమితి పార్టీ ఏర్పాటు చేసిన అధ్యయన కమిటీ సమావేశం బుధవారం జరిగింది.కమిటీ చైర్మన్ నిరంజన్ రెడ్డి అధ్యక్షతన సమావేశం హాజరైన భారత రాష్ట్ర సమితి వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, రాథోడ్, యాదవ రెడ్డి, జోగు రామన్న,బాజిరెడ్డి గోవర్ధన్, షాద్ నగర్ మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్,రసమయి బాలకిషన్, పువ్వాడ యాదవ్ తదితరులు హాజరయ్యారు. రైతు ఆత్మహత్యలు, రైతు భరోసా అమలు, సంపూర్ణ రైతు రుణమాఫీ, యాసంగి పంటకు సాగునీరు,రాష్ట్రంలో రైతులు ఎదుర్కొంటున్న తదితర అంశాలపై చర్చ జరిగింది..

# చికెన్ తినేవారికి బిగ్ షాక్, కోళ్లకు అంతుచిక్కని వైరస్, లక్షల్లో మృతి.

కోళ్లను మృత్యువాత పడేలా చేస్తున్న అంతుచిక్కని వైరస్ పశ్చిమగోదావరి జిల్లాను తీవ్రంగా ప్రభావితం చేస్తోంది. సాయంత్రం ఆరోగ్యంగా కనిపించే కోడి, తెల్లవారుజామున చనిపోతున్న దారుణ పరిస్థితులు నెలకొన్నాయి.

ఈ వ్యాధి కారణంగా జిల్లాలో ఇప్పటివరకు లక్షకు పైగా కోళ్లు మృత్యువాత పడ్డాయని తెలుస్తోంది. ముఖ్యంగా పందేలు కోసం ప్రత్యేకంగా పెంచిన కోళ్లు కూడా వైరస్ బారిన పడి మరణించాయి, దీంతో కోళ్ల పెంపకందారులు భారీ నష్టాలు ఎదుర్కొంటున్నారు.

ఇదే వైరస్ నాలుగేళ్ల క్రితం కూడా పశ్చిమగోదావరిలో కోళ్లను తీవ్రంగా ప్రభావితం చేసింది. అప్పట్లో కోళ్లు పెద్ద సంఖ్యలో చనిపోవడంతో మార్కెట్‌లో అమ్మకాలు పూర్తిగా పతనమయ్యాయి. వైరస్ తగ్గుముఖం పట్టడానికి చాలా రోజులు పట్టింది. ఇప్పుడు మరోసారి ఇదే వైరస్ తిరిగి ప్రబలుతోందని ఆరోపణలు వినిపిస్తున్నాయి.ఈ వైరస్ సోకిన కోడికి ప్రత్యేకమైన లక్షణాలు కనిపించవు. ఉదయం ఆరోగ్యంగా ఉన్న కోడి, మధ్యాహ్నానికి లేదా సాయంత్రానికి చనిపోతుంది. వైద్యుల ప్రకారం.. ఈ వైరస్ కోడి గుండెపై నేరుగా ప్రభావం చూపిస్తుంది.గుండె చుట్టూ నీరు చేరి గుండెపోటుతో కోడి మరణిస్తుంది. వ్యాక్సిన్ అందుబాటులో ఉన్నప్పటికీ, వైరస్ సోకిన కోళ్లకు అది పని చేయడం లేదు.వైరస్ సోకిన కోడి వల్ల సుమారు మూడు కిలోమీటర్ల పరిధిలో ఉన్న ఇతర కోళ్లకు కూడా వైరస్ సోకే అవకాశం ఉందని వైద్యులు హెచ్చరిస్తున్నారు. కోళ్ల మధ్య వేగంగా వ్యాపించే ఈ వైరస్ కారణంగా కొన్ని గంటల్లోనే పెంపక కేంద్రాల్లోని అన్ని కోళ్లు చనిపోతున్నాయి.



మృత్యువాత చెందిన కోళ్లను రహదారుల పక్కన సంచుల్లో వేయడం వల్ల వైరస్ మరింత వేగంగా వ్యాపించే ప్రమాదం ఉందని వైద్యులు హెచ్చరిస్తున్నారు.కోళ్ల కళేబరాలను 3 అడుగుల లోతైన గోతిలో పూడ్చి, సున్నం వేసి నశింపజేయాలని, లేదా కాల్చేయాలని సూచిస్తున్నారు. ఈ విధంగా చేస్తే వైరస్ వ్యాప్తి నుంచి మిగిలిన కోళ్లను రక్షించవచ్చు.వైరస్ ప్రభావిత ప్రాంతాల్లో కోళ్ల మాంసం తినడం ప్రమాదకరమని వైద్యులు సూచిస్తున్నారు. ప్రజలు మాస్కులు, గ్లవ్స్ వంటివి ఉపయోగించి జాగ్రత్తగా వ్యవహరించాలని స్పష్టం చేశారు. ఈ వైరస్ కారణంగా మార్కెట్‌లో కోళ్ల ధరలు పడిపోవడం, అమ్మకాలు తగ్గడం వంటి పరిణామాలు ఏర్పడే అవకాశముందని పెంపకందారులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఈవైరస్ ప్రభావాన్ని తగ్గించేందుకు కోళ్లను గుంపులుగా ఉంచకుండా, శుభ్రత పాటిస్తూ, ప్రభుత్వం సూచించిన నిబంధనలను పాటించాలని వ్యాపారులు, పెంపకందారులకు వైద్యులు విజ్ఞప్తి చేస్తున్నారు.

# కుటుంబ క్షేమం కోసం ప్రతి ఒక్క వాహనదారుడు హెల్మెట్ ధరించాలి.








### జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్.

### రోడ్డు ప్రమాదాల నివారణకు

### ప్రతి ఒక్కరు రోడ్డు భద్రత ట్రాఫిక్ నిబంధనలు పాటించాలి.

**సత్యమేవ జయతే: మెదక్** రోడ్ భద్రత అనేది అరరీ సమిష్టి బాధ్యత ఇందులో ప్రతి ఒక్కరు భాగస్వాములుకావాలని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ అన్నారు.బుధవారం రోడ్డు భద్రత మాసోత్సవాలలో భాగంగా జిల్లా రవాణా శాఖ ఆధ్వర్యంలో మెదక్ జూనియర్ కళాశాలలో వివిధ పాఠశాలల విద్యార్థులకు ప్రమాదాల నివారణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన కల్పించారు అనంతరం ర్యాలిని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ , జిల్లా ఎస్పీ, ఉదయకుమార్ రెడ్డి జెండా ఊపి ప్రారంభించారు. మెదక్ కలెక్టర్ రాహుల్ రాజ్, ఎస్పీ ఉదయ్ కుమార్ రెడ్డి, రోడ్ భద్రత నియమాలు సంబంధించి ప్లా కార్డులు పట్టుకుని జూనియర్ కళాశాల నుండి రాందాస్ చౌరస్తా వరకు భారీ ర్యాలీలో పాల్గొన్నారు. విద్యార్థినీ విద్యార్థులు ప్రమాదాల నివారణకు ప్రజలు వాహనదారులు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై ట్రాఫిక్ నిబంధనలు పాటించండి ప్రమాదాలను అరికట్టండి హెల్మెంట్ ధరించడం మన ప్రాణానికి ఎంతో రక్షణ విద్యార్థినీ విద్యార్థులతో నినాదాలతో పురవీధులు మారుమోగాయి, ర్యాలీ ప్రజల్లో చైతన్య దిశగా కొనసాగింది.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ మాట్లాడుతూ. ట్రాఫిక్ రూల్స్ కచ్చితంగా ప్రతి ఒక్క వాహనదారుడు పాటించాలి ప్రాణం చాలా విలువైనదని రోడ్ భద్రత నియమాలు ప్రతి ఒక్కరూ పాటించాలని కలెక్టర్ రాహుల్ రాజ్ సూచించారు. మోటార్ సైకిల్ మీద ప్రయాణించే ప్రతి ఒక్కరూ తప్పకుండ హెల్మెట్ ను ధరించాలని, మద్యం సేవించి వాహనం నడపరాదని, ఓవర్ స్పీడింగ్ ఓవర్ టేకింగ్ చెయ్యరాదని చెప్పారు.తల్లితండ్రుల చేతుల్లో విద్యార్థుల భవిష్యత్తు ఉంటుంది అన్నారు.మీ తల్లిదండ్రులకు బైక్ నడిపే టప్పుడు హెల్మెట్ పెట్టుకోవాలని విద్యార్థులు చెప్పాలని కోరారురోడ్ భద్రత నియమాలు ట్రాఫిక్ సిగ్నల్స్ గురించి వివిధ పాఠ్యాంశంగా చేర్చారని చెప్పారు. ట్రాఫిక్ రూల్స్ ప్రకారం కచ్చితంగా లెఫ్ట్ సైడ్ నుండి వెళ్ళాలని కోరారు..వాహనదారులు ట్రాఫిక్ సిగ్నల్ పాటించకుండా జంప్ చేస్తున్నారని దానీ వలన ప్రమాదాలు జరిగే అవకాశం ఉంటుందన్నారు. సినిమాలో మాదిరిగా యువకులు స్టంట్స్ వేస్తూ బైక్ విన్యాసాలు చేయద్దు అన్నారు.. సినిమా కేవలం వినోదం కోసమేనని భావించాలని చెప్పారు.జిల్లా ఎస్పీ ఉదయ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ.యుద్ధంలో మరణించిన దానీ కంటే కూడా రోడ్ ప్రమాదాలలో మరణించే వారి సంఖ్య ఎక్కువ ఉంటుందని ఆందోళన వ్యక్తం చేశారు..స్టూడెంట్ లైఫ్ నుండి రోడ్ భద్రత నియమాలు పాటించాలని కోరారు.రోడ్ ప్రమాదాలు జరిగినప్పుడు వెంటనే హాస్పిటల్ తరలించాలని కోరారు...స్కూల్ లో పాఠాలు నేర్చుకునేటప్పుడే రోడ్డు భద్రత నియమాలు నేర్చుకోవాలని కోరారు. పోలీస్ శాఖ ఆధ్వర్యంలో రోడ్డు భద్రత నియమాల కోసం అనేక అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని చెప్పారు. రోడ్డు భద్రత అవగాహన కార్యక్రమాలను నిర్వహించడం ద్వారా 20 మరణాలు జిల్లాలు తగ్గాయి అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా రవాణా శాఖ అధికారి ఆర్. వెంకటస్వామి, ఆర్ అండ్ బి ఈ ఈ, సర్దార్ సింగ్, డీఎస్పీ ప్రసన్నకుమార్, ఎంఈఓ నీలకంఠం, మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ విజయలక్ష్మి, అసిస్టెంట్ మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ లు శ్రీలేఖ, శ్రీనివాస్, సంబంధిత అధికారులు విద్యార్థినీ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆరు గ్యారంటీలు అమలు చేయడం సాధ్యమా .

**సత్యమేవ జయతే–తెలంగాణ**

ఐదు సంవత్సరాల కాల పరిమితి ప్రజా సంక్షేమ ప్రభుత్వ కాలంగా పరిగణించబడునుందా. అందుకు వేచి చూద్దాం ఊహ లోకంలో ప్రజానీకం .

తెలంగాణ రాష్ట్రంలో పది సంవత్సరాల తర్వాత కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చింది తెలంగాణ రాష్ట్రాన్ని సాధించిన రాష్ట్ర సాధన రథసారథి రాష్ట్రం వచ్చిన తర్వాత ఇచ్చిన హామీలు తెలంగాణ ఆకాంక్షలు నీళ్లు నిధులు నియామకాలు చేపట్టడంలో విఫలమయ్యాడని ప్రజానికం 10 సంవత్సరాలు అధికారాన్ని ఇచ్చింది అయినా ఆ ప్రభుత్వం లక్ష్యాలను చేరుకోవడంలో విఫలమైంది, ఈ సందర్భంలో తెలంగాణ ప్రజానీకం వారి ఆశలు ఆకాంక్షలు నెరవేరాలని తిరిగి పది సంవత్సరాల తర్వాత రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వాన్ని అధికారంలోనికి తీసుకొని రావడం జరిగింది. అంతేకాకుండా ప్రజలు తిరుగుబాటే కాకుండా కాంగ్రెస్ ప్రభుత్వం గత 10 సంవత్సరాలు తెలంగాణ రాష్ట్ర సమితి పై విమర్శన బాణాలకు పెట్టింది. ప్రభుత్వ పథకాల తీరుతనులను వెన్న వెంటనే ప్రజానీకం లోకి తీసుకొని పోవడంలో సఫలమైంది. దానికనుంగనంగానే రాష్ట్రంలో అధికారంలోకి వచ్చింది వచ్చిన వెంటనే ఆరు గ్యారెంటీలను వంద రోజులు అమలు చేస్తామని నమ్మబలికింది కానీ ఈ పథకాలన్నిటిని అమలు చేయడంలో కాలం వెళ్లదీస్తొ ఉంది దీనికి ప్రధాన కారణం ఏందంటే గత ప్రభుత్వం ప్రపంచ బ్యాంకు నుంచి అప్పు తీసుకువచ్చింది అది కోట్లల్లో ఉంది దాన్ని తిరిగి కట్టడం ప్రజా సంక్షేమాన్ని చూడడం భారంగా మారిందని ప్రజలకు నమ్మబలుకుతా ఉంది. దేశంలో కాంగ్రెస్ ప్రభుత్వం సరళీకృత ఆర్థిక విధానాలకు అమలు పలికింది ఆ కాలం నుంచి ఈ కాలం వరకు కాంగ్రెస్ ప్రభుత్వం ఏమైనా ప్రపంచ బ్యాంకు రుణాలు తీసుకురాకుండా దేశాన్ని గాని ఈరోజు రాష్ట్రాన్ని గాని గతంలో అభివృద్ధి చేసిందా, అని ప్రశ్నించవలసినటువంటి అవసరం ఈరోజు ఏర్పడింది .అధికార ప్రభుత్వానికి విపక్షంలో ఉండి మాట్లాడడమే కాదు అధికారానికి వచ్చిన తర్వాత కూడా అధికార పార్టీ విపక్షంలో ఉన్నట్టు మాట్లాడి ప్రజల సంక్షేమం కోసం పనిచేయాల్సిన అవసరం ఈ దేశంలో ఏర్పడింది. దేశంలో నూటికి 80 శాతం ప్రజలు మూడు పూటల భోజనము తినలేని పరిస్థితుల్లో ఉన్నారు భూములు లేవు ఉద్యోగాలు లేవు నీళ్ల గురించి మాట్లాడవలసి వస్తే ఇవి కొన్ని ప్రాంతాలకు మాత్రమే ప్రాజెక్టుల రూపంలో పరిమితమై ఇవి భూస్వాములకు మాత్రమే ఉపయోగపడే నీటి నిలువలుగా ఆ ప్రాజెక్టులు గతంలో నిర్మించబడ్డాయి. ఈ




క్రమంలో కాంగ్రెస్ ప్రభుత్వం గానీ టీఆర్ఎస్ ప్రభుత్వం గానీ బిజెపి ప్రభుత్వం గానీ దేశంలో ప్రాంతీయ పార్టీలు గానీ విమర్శకు లోనవ్వకుండా ఉండగలవా లేదంటే విమర్శను ఎదుర్కొనే సామర్థ్యం వీటికి ఉందా అనే ప్రశ్న నెలకొంది. అధికారం లేనప్పుడు ఓ మాట అధికారం వచ్చినప్పుడు ఓ మాట ,పెద్దల అనేవారు ఓడ ఎక్కే వరకు ఓడ మల్లన్న ఓడ దిగిన తర్వాత బోడి మల్లన్న అనే సామెత ఈరోజు ఏ దేశంలో రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన ప్రభుత్వాలకు అన్వయించక తప్పదేమో మరి ఈ పరిస్థితుల్లో ఇదిలా ఉంటే జాతీయ పార్టీల్లో కూడా రాష్ట్రాల్లో దేశంలో నియంత పద్ధతులను పాటిస్తున్నటువంటి పరిస్థితులు ఈరోజు కనిపిస్తూ ఉన్నాయి . ప్రపంచాన్ని ప్రపంచ గత చరిత్రను గమనిస్తే నియంతల ఎవరు కూడా ప్రపంచ దేశాల్ని అభివృద్ధిలో నడిపినట్టు చరిత్ర ఆనవాలు ఎక్కడ కనిపించడం లేదు .ప్రజా సంక్షేమం అంటూ ప్రజల అభివృద్ధి అంటూ దేశ అభివృద్ధి అంటూ ఇంకోమాటకొస్తే ఆ దేశ భౌగోళిక బౌండరీలు దాటకుండా దేశభక్తిని చాటుతూ దేశ అభివృద్ధిని కోరుకోవడం ఈరోజు సర్వసాధారణమైపోయింది కాబట్టి ప్రభుత్వాలు ప్రజలకు ఇచ్చినటువంటి హామీలు అమలు చేయకుంటే ప్రజలు ఏం చేస్తారో ఏం చేయిస్తారో గత అనుభవాలు మనకు నేర్పిస్తాయి. తెలంగాణ రాష్ట్రం వచ్చినప్పుడు రాష్ట్రం వస్తే దోపిడీ నుంచి విముక్తి జరుగుతుందని నిధులు నీళ్లు నియామకాలు తమవే అని భావించిన ప్రజలు అవి రాకుంటే నియంతను కూల్చిన చరిత్ర ఈ రాష్ట్రంలోనే చూసాం. ఆ పరిస్థితి ఈ రోజున ప్రభుత్వానికి కూడా త్వరలోనే వస్తుందేమోనని భావన కలుగుతావుంది కాబట్టి ప్రజల సంక్షేమంకై అప్పులు కడుతూనే అప్పులు తెస్తూనే పనిచేయాల్సిన అవసరం ఉందని ఈరోజు ఆర్థిక మేధావులైన సామాజిక మేధావులైన చెప్పే పరిస్థితి నెలకొంది, ఎందుకంటే విదేశాలాను పాలిస్తున్న ప్రభుత్వాలు బూర్జువా భూస్వామ్య మతోన్మాద పార్టీలే కాబట్టి వీటికి ఇదే సరిపోతుందని మేధావులు అంచనా వేస్తారు . ఆ అంచనా మీ పార్టీల్లో వేసుకోరా అనేది ఈరోజు ప్రజల్లో మేధావుల్లో నెలకొన్నటువంటి అపరాధ భావం లేని తొలగించాలంటే ప్రజల సంక్షేమాన్ని కాపాడాలి .ఆకాంక్షలు సఫలమయ్యే దిశగా ప్రభుత్వం ప్రయాణం చేయాలి లేదంటే గత ప్రభుత్వం పొందిన పరాభావాన్ని పొందక తప్పదని ప్రకటించవచ్చు కాబట్టి ప్రభుత్వాలు స్పందించి ఎన్నికల హామీల అమలు విషయములో అశ్రద్ధ వహించకుండా ప్రజా సంక్షేమం వైపు అడుగులు వేస్తే భవిష్యత్తులో మంచి పరిణామాలు ఉంటాయని చెప్పకనే చెప్పగలం.

# ఆశావర్కర్ల సమస్యల పై మాజీ ఎమ్మెల్యేకు నివేదన

**సత్యమేవజయతే నారాయణఖేడ్**నారాయణఖేడ్ మాజీ శాసనసభ్యులు మహా రెడ్డి భూపాల్ రెడ్డిని ఈరోజు ఆశా వర్కర్లు కలుసుకొని వారి బాధను వారి గోడును చెప్పుకున్నారు. ఆశా వర్కర్లు మాట్లాడుతూ గత బీఆర్ఎస్ ప్రభుత్వం తెలంగాణ తొలి ముఖ్యమంత్రి గౌరవ కేసీఆర్ గారి హయాంలో మీరు ఎమ్మెల్యేగా ఉన్నప్పుడు మాకు 2500 రూపాయల జీతాన్ని మీరు ఎన్నికైన తర్వాత 9000 రూపాయలకు పెంచారు అని గుర్తు చేశారు.ఈ కాంగ్రెస్ ప్రభుత్వం ఈ చేతకాని ముఖ్యమంత్రి ఎన్నికల సమయంలో మాకు 9000 రూపాయలు ఉన్న జీతాన్ని 18000 రూపాయలకు పెంచుతామని చెప్పి ఎన్నికలు గడిచి సంవత్సరం దాటుతున్న ఇంకా పెంచలేదు అని మా గురించి పట్టించుకోక పోగా మమ్మల్ని కలిసి మాట్లాడే టైం కూడా ఇవ్వటం లేదు అని తెలిపారు.కెసిఆర్ 9000 రూపాయలకు పెంచారు కదా వీళ్లు కూడా మా జీతాన్ని 18000 రూపాయలకు పెంచుతారని నమ్మి వీళ్ళకి ఓట్లు వేసి మేము పెద్ద తప్పు చేసాము సార్ మమ్మల్ని వీలు మోసం చేశారు సార్ అని తెలిపారు. వచ్చే ఎన్నికల్లో మేమందరం కలిసికట్టుగా పనిచేసి మరలా కెసిఆర్ ని



ముఖ్యమంత్రిగా మిమ్మల్ని ఎమ్మెల్యేగా భారీ మెజార్టీతో గెలిపించుకుంటామని తెలిపారు.ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి నరసింహారెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు రామ్ సింగ్, మాజీ జిల్లా కో ఆప్షన్ సభ్యులు డాక్టర్ ఆలీ, మాజీ సర్పంచ్ పండరి, మాజీ ఎంపీటీసీ శ్రీనివాస్ గౌడ్, పిఏసియస్ వైస్ చైర్మన్ రామ్ రెడ్డి, గ్రామ పార్టీ అధ్యక్షులు రాములు, గ్రామ రైతు సమన్వయ సమితి అధ్యక్షులు పీరయ్య, నాయకులు చంద్రశేఖర్ రెడ్డి, చంద్రప్ప, హనుమాన్లు, వెంకయ్య, పేతురు తదితరులు ఉన్నారు.

## సిర్పూర్ నియోజకవర్గంలోని మారుమూల ఆదివాసి మానిక్ పఠార్, మాలిని గ్రామంలో డాక్టర్ ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ సార్ గారు పర్యటించారు.



**సత్యమేవ జయతే – సిర్పూర్ కాగజ్ నగర్** ప్రవీణ్ కుమార్ సార్ వారితో మాట్లాడి,వారి సమస్యలు అడిగి తెలుసుకున్నారు.మానిక్ పటార్ 1950 నుండి గుర్తించబడిన గ్రామంగా ఉందని,70 ఏళ్లుగా నివసిస్తున్నా అక్కడి ప్రజలకు కనీసం ఇళ్లు,రోడ్డు సౌకర్యం,కనీస మౌలిక సౌకర్యాలు కల్పించకపోవడం దారుణమన్నారు. ప్రస్తుతం ఆ గ్రామాన్ని టైగర్ రిజర్వ్ ప్రాంతంగా పరిగణిస్తూ తొలగించాలని కుట్ర చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. గోండ్ వీరుడు కొమురం భీమ్ ఉద్యమ కాలం నుండి ఈ గ్రామం ఉందని,ఇపుడు తీసివేస్తే అక్కడి ప్రజలు ఎక్కడికి వెళ్లాలని ప్రశ్నించారు ఆదివాసులకు మౌలిక సౌకర్యాలు కల్పించకుండా వారిని తీసివేయాలని చూస్తే ఊరుకోమన్నారు. కొమురం భీం స్ఫూర్తితో ప్రజల కోసం పోరాడుతామని హెచ్చరించారు. ట్రైబల్ ఆఫీసర్ ను కలుస్తామని,కలెక్టర్ ను కలిసి,అధికారులందరితో సహకరించి మీకు న్యాయం చేస్తామని ప్రవీణ్ కుమార్ సార్ హామి ఇచ్చారు. ఈ గ్రామ పిల్లలంతా,కెసిఆర్ పెట్టిన గురుకులాల్లో చదివి ఉద్యోగులుగా,డాక్టర్లుగా తయారుకావాలని కోరారు.ఆదివాసుల హక్కులు కాలరాయాలని చూస్తే,ఫారెస్ట్ అధికారుల అరాచకారులను మేం నిలదీస్తామన్నారు.ఇంతవరకు నియోజకవర్గంలో గెలిచిన ఒక్క ఎమ్మెల్యే కూడా ఈ ప్రాంతానికి వచ్చి ఇక్కడి ప్రజల పరిస్థితులు చూడకపోవడం అన్యాయమన్నారు.రాబోయే కాలంలో ఈ గ్రామానికి అన్ని రకాల సౌకర్యాలు కల్పిస్తామన్నారు.

## : హాజ్రత్ ఫతే ఖాన్ సాబ్రీ మజ్జూబ్ రహేమాతుల్లాల లైహి ఉర్సు ఉత్సవాలు.

## ౧- పాల్గొన్న ఫోరమ్ ఫర్ బెటర్ సంగారెడ్డి నాయకులు.



**సత్యమేవ జయతే సంగారెడ్డి** సంగారెడ్డి జిల్లా కేంద్రంలోని హాజ్రత్ ఫతే ఖాన్ సాబ్రీ మజ్జూబ్ రహేమాతుల్లాల లైహి 140వ ఉర్సు ఉత్సవాల్లో భాగంగా ఫోరమ్ ఫర్ బెటర్ సంగారెడ్డి ఆధ్వర్యంలో పూల చాదర్ ని సమర్పించి దర్గాలో నిర్వాహకుల సమక్షంలో ప్రార్ధనలు చేయడం జరిగింది ఇట్టి కార్యక్రమంలో పాల్గొన్న ఫోరమ్ ఫర్ బెటర్ సంగారెడ్డి అధ్యక్షులు, శ్రీధర్ మహేంద్ర,ఉపాధ్యక్షులు సజ్జాద్ ఖాన్, మాట్లాడుతు ఆధ్యాత్మిక భక్తితో ప్రతి ఒక్కరు ప్రేమ,శాంతి, సేవ భావన్ని ఆధ్యాత్మిక ఆచరణలో పొందాలని. హాజ్రత్ ఫతే ఖాన్ సాబ్రీ మజ్జూబ్ రహేమాతుల్లాల లైహి ఉత్సవాలకు వచ్చే భక్తులకు దర్గా కమిటీ ఆధ్వర్యంలో చేసిన ఏర్పాట్లు వైభవంగ ఉన్నాయన్నారు. దర్గాను మరింత అభివృద్ధి చెందాలని ఆకాంక్షిస్తూన్నాం అన్నారు. ఇట్టి కార్యక్రమంలో పాల్గొన్న ఫోరమ్ నాయకులని దర్గా కమిటీ నిర్వాహకులు గులం సమద్ సందాని, వారి బృందం అడ్వకేట్ లు, మహబూబ్ అలీ, మొహమ్మద్ అలీ, మాజీ సర్పంచ్ వజీర్ అలీ, జుబెర్ మీరాజ్ హష్మీ,లు పూలమాల వేసిసత్కరించారు.ఇట్టి కార్యక్రమంలో ఫోరమ్ ప్రధాన కార్యదర్శి మహేష్ కుమార్, సహా కార్యదర్శి శ్రీక

## ఘనంగా భేటీ బచావో భేటీ పడవో దశాబ్దా వేడుకలు




**సత్యమేవజయతే / నారాయణఖేడ్:**జిల్లా మహిళా శిశు సంక్షేమ శాఖ జిల్లా మహిళా సాధికారత కేంద్రం ఆధ్వర్యంలో భేటీ బచావో భేటీ పడవో దాశబ్ద వేడుకల కార్యక్రమం బుధవారం నారాయణఖేడ్ వాగ్దేవి జూనియర్ కళాశాలలో విద్యార్థులచే బైక్ ర్యాలీ మరియు ప్రతిజ్ఞ, సంతకాల సేకరణ, కల్చరర్ కార్యక్రమాలు నిర్వహించడం జరిగింది. ఇందులో భాగంగా జిల్లా మహిళా సంక్షేమ శాఖ మహిళ సాధికారత కేంద్రం జెండర్ స్పెషలిస్ట్ బి.యాదగిరి మాట్లాడుతూ..బాలల హక్కులు మరియు చట్టాలను మరియు బాల్యవివాహాలు ,బాలల అక్రమ రవాణా , హెల్ప్ లైన్ నంబర్స్ 181,1098 గురించి తెలియజేశారు.చదువుతోపాటు బాల బాలికలకు అన్ని రంగాల్లో సమాన అభివృద్ధి అవసరం అని సూచించారు. నారాయణఖేడ్ ఐసిడిఎస్ సూపర్వైజర్ జామున మరియు మంజుల మాట్లాడుతూ.. బాలికల విద్య మరియు మహిళా సమానత్వ మరియు మహిళా సాధికారత గురించి అన్ని రంగాలలో బాలికలు ముందు వుండాలి అని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా మహిళా సాధికారత కేంద్రం ఫైనాన్సియల్ స్పెషలిస్ట్ పి నర్సింలు, కళాశాల ప్రిన్సిపాల్ రవీందర్, కళాశాల కరస్పాండెంట్ ఈ.కిరణ్, అధ్యాపకులు విద్యార్థులు తదితరులు పాల్గోన్నారు.

సత్యమేవ జయతే

గురువారం 22 జనవరి 2025

# అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలు అందించాలన్న ప్రభుత్వ లక్ష్యం

## జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్

**సత్యమేవ జయతే: నర్సాపూర్** నర్సాపూర్: మున్సిపాలిటీ ప్రజా పాలన వార్డు సభ కార్యక్రమంలో బుధవారం జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్, పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ మాట్లాడుతూ. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేయనున్న నాలుగు సంక్షేమ పథకాలకు జనవరి 26న ప్రారంభించుకోవడం శు భపరిణామంగా పేర్కొన్నారు. వ్యవసాయ యోగ్యంగల భూములకు రైతు భరోసా అందించడం జరుగుతుందని అర్హులైన ప్రతి ఒక్కరికి రేషన్ కార్డులు అందించాలని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ దృఢ నిశ్చయంతో ఉందని తెలిపారు. ఎవరు అధైర్య పడవలసిన పనిలేదని భరోసా కల్పించారు. రేషన్ కార్డుల విషయంలో సర్వే ఆధారంగా నివేదికలు తీసుకోవడం జరిగిందని, రేషన్ కార్డ్ లు కుటుంబ సభ్యుల పేర్లు చేర్పుల కొరకు గతంలో మీ సేవలో దరఖాస్తు చేసుకున్న దరఖాస్తులు కూడా పరిగణలోకి తీసుకుంటున్నట్లు 100 రేషన్ కార్డులు అందించడమే లక్ష్యంగా ముందుకు పోతున్నామన్నారు నిరుపేదలకు ఇందిరమ్మ ఇండ్లు అందిస్తామన్నారు పక్కా ఇండ్ల లేని వారికి క్యాటగిరి 1 కేటగిరి టూ గా విభజించి అర్హతను బట్టి ప్రభుత్వ ఆదేశాల మేరకు ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేసేందుకు కృషి చేస్తామన్నారు. మొదటి రోజు నిర్వహించిన గ్రామసభలు విజయవంతంగా నిర్వహించడం పట్ల భాగస్వాములైన యంత్రాంగాన్ని, పాల్గొన్న ప్రజలను అభినందించారు.

మిగిలిన మూడు రోజులు ఇదే స్ఫూర్తితో గ్రామసభలు నిర్వహించాలని సూచించారు. ముందస్తు రూపొందించిన గ్రామసభల షెడ్యూల్ ప్రకారం పక్కాగా నిర్వహించాలని సూచించారు. గ్రామసభలు ప్రారంభానికి సందేశం చదివి వినిపించాలని ఆదేశించారు. గ్రామసభల్లో అర్హులైన వారి నుండి రైతు భరోసా, ఇందిరమ్మ ఇండ్లు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రేషన్ కార్డుల దరఖాస్తులు స్వీకరణకు ప్రత్యేక కౌంటర్లు ద్వారా స్వీకరిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ తెలిపారు. ఈ గ్రామసభలు నిర్వహణ ద్వారా అర్హులైన ప్రజలకు సంక్షేమ పథకాలు అందించడానికి అవకాశం ఉంటుందని ఆయన స్పష్టం చేశారు. గ్రామసభలకు ఇందిరమ్మ కమిటీ సభ్యులను ఆహ్వానించాలని సూచించారు. గ్రామసభలు నిర్వహణ సమాచారం ప్రతి ఒక్కరికీ తెలియాలని అన్నారు.

ఈ కార్యక్రమంలో తాసిల్దార్ శ్రీనివాస్, మున్సిపల్ చైర్మన్ అశోక్ గౌడ్, వైస్ చైర్మన్ నయీముద్దీన్, సంబంధిత ప్రజాప్రతినిధులు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.






# అసత్య వార్త కథనాలతో ప్రజలను తప్పుదోవ పట్టిస్తే చర్యలు తప్పవు.





## జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్.

**సత్యమేవ జయతే: జనవరి 22: నర్సాపూర్** వైద్య ఆరోగ్యశాఖ, ప్రభుత్వ ఆసుపత్రులపై అసత్య వార్తలు ప్రచురించి ప్రజలను తప్పుదోవ పట్టిస్తే సంబంధిత వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ స్పష్టం చేశారు. బుధవారం నర్సాపూర్ ఏరియా ఆసుపత్రిని ఆకస్మికంగా పరిశీలించారు. ముందుగా ఆస్పత్రి మొత్తం అన్ని వార్డులు పరిశీలించి సిబ్బంది, హాజరు పట్టికలు, స్టాక్ రిజిస్టర్లు , రోగులు చికిత్స పొందే వార్డులు పరిశీలించారు . ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ మందులు లేక రోగుల అవస్థలు అని కొందరు ఆ వాస్తవ వార్తలు వ్యాప్తి చేయడం వీటిపై స్పందించి ఆసుపత్రిని ఆకస్మిక పరిశీలన చేయగా ఇది కేవలం అసత్య కథనం అని వాస్తవాలు లేవని కలెక్టర్ స్పష్టం చేశారు ఆసుపత్రిలో సమర్థవంతంగా నిర్వహించడం జరుగుతుందని ఎటువంటి లోటుపాట్లు లేవని రోగులు తమంతట తాము చెప్పడం చూస్తే ఆసుపత్రి సిబ్బంది చాలా బాగా పనిచేస్తున్నారని అర్థమవుతుందని చెప్పారు. ప్రభుత్వ ఆసుపత్రులలో డాక్టర్లు సిబ్బంది విధి నిర్వహణపై నిఘానేత్రాల ద్వారా సమీకృత కలెక్టరేట్ కార్యాలయం నుండి పర్యవేక్షణ చేయడం జరుగుతుందని వివరించారు ప్రజల కోసం నిరంతరం కృషి చేస్తున్న డాక్టర్లను ఈ సందర్భంగా అభినందించారు. డాక్టర్ల మనోధైర్యం దెబ్బతిని విధంగా అసత్య ప్రచారాలు చేస్తే ఇకపై చట్టరీత్యా చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆసుపత్రి సూపరిండెంట్ పావని సంబంధిత వైద్యాధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా పాలన సభలు అంతా బోగస్ : ఎమ్మెల్సీ రవీందర్‌రావు.

**సత్యమేవ జయతే – మహబూబాబాద్** మహబూబాబాద్ : ప్రజా పాలన పేరుతో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలను మరోసారి మోసం చేసింది. ప్రజా పాలన సభలు అంతా బోగస్ అని ఎమ్మెల్సీ తక్కెళ్లపల్లి రవీందర్ రావు మండిపడ్డారు. మహబూబాబాద్‌లోని క్యాంప్ కార్యాలయంలో మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. పనికి మాలిన సభల కోసం కోట్ల రూపాయల ప్రజా ధనం వృథా అవుతుందన్నారు. 13 నెలలు గడిచినా రాష్ట్రంలో ఒక్క అభివృద్ధి పని జరగలేదని ఆరోపించారు. నాటి సీఎం కేసీఆర్ పార్టీలకు అతీతంగా పథకాలను అన్ని వర్గాలకు అందించిన గొప్ప నాయకుడని ప్రశంసించారు. కానీ, నేటి కాంగ్రెస్ పాలకులు పార్టీ ఆధారంగా పథకాలను రూపకల్పన చేస్తున్నారని విమర్శించారు. రేవంత్ రెడ్డి లాంటి మూరపు ముఖ్యమంత్రిని ప్రజలు వదిలించుకోవడానికి సిద్ధంగా ఉన్నారనన్నారు. ఒక్క పథకాన్ని ఐనా సరిగ్గా అమలు పర్చవా రేవంత్ రెడ్డి అని సూటిగా నిలదీశారు. రేవంత్ రెడ్డి పాలనలో ప్రజలు దరఖాస్తులు ఇవ్వడానికే సమయం సరిపోవడం లేదు. బీఆర్ఎస్ నేతలు ప్రజా సమస్యలపై పోరాడితే అక్రమ కేసులు నమోదు చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రజాస్వామ్యాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం కూనీ చేస్తున్నదని మండిపడ్డారు.



## అంత్యక్రియలో షేట్కార్ కుటుంబ సభ్యులు

సత్యమేవజయతేబినారాయణఖేడ్ నారాయణఖేడ్ మండల్ చాప్ట కే గ్రామానికి చెందిన నారాయణఖేడ్ నియోజికవర్గం సోషల్ మీడియా కోఆర్డినేటర్ శేరికర్ నందు గారి తండ్రి అనారోగ్యం తో మరణించిన విషయం తెలుసుకొని ఈరోజు వారి అంత్యక్రియలో మాజీ సర్పంచ్ మాలదేవి నాగేష్ షేట్కార్ ఉమ్మడి జిల్లా ప్రణాళిక సంఘం సభ్యులు దంపతులు, వర్ష శ్రీనివాస్ పీసీసీ సభ్యులు దంపతులు ,సాగర్ షేట్కార్, గ్రీష్మ షేట్కార్ లు పాల్గొని భౌతిక దేహాన్ని నివాళులు అర్పించారు.వారితో పాటు నారాయణఖేడ్ నియోజికవర్గ ప్రజలు గ్రామస్తులు పాల్గొన్నారు.



## రావి, బాదం ఆకుపై సుభాష్ చంద్రబోస్ చిత్రం



**సత్యమేవజయతే / నారాయణఖేడ్:** నేతాజీ సుభాష్ చంద్రబోస్ జయంతిని పురస్కరించుకునిరావి, బాదం ఆకుపై సుభాష్ చంద్రబోస్ చిత్రం గీసి నారాయణఖేడ్ కు చెందిన లోఫ్ ఆర్టిస్ట్ గుండు శివకుమార్ జయంతి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..నేతాజీ సుభాష్ చంద్రబోస్, "మీ రక్తాన్ని నాకు ఇవ్వండి, నేను మీకు స్వాతంత్ర్యం ఇస్తాను" అన్న మాటలు, బ్రిటీష్ వలస పాలన నుండి స్వాతంత్ర్యం కోసం పోరాటంలో ఆయుధాలను చేపట్టేందుకు అసంఖ్యాక భారతీయ యువకులను ప్రేరేపించాయన్నారు. నేతాజీ భారత విముక్తి పోరాటంలో కీలక పాత్ర పోషించారన్నారు. ప్రతి సంవత్సరంజనవరి 23న, భారతదేశంలోస్వాతంత్ర్య ఉద్యమంలో సుభాస్ చంద్రబోస్ పాత్రను గౌరవించేందుకు దేశవ్యాప్తంగా సుభాస్ చంద్రబోస్ పుట్టినరోజును జరుపుకుంటారన్నారు.

## సదాశివపేటలో ప్రజా పాలన కార్యక్రమంలో పాల్గొన్న టీజీఐఐసీ చైర్మన్ నిర్మల జయప్రకాశ్



**సత్యమేవ జయతే– సదాశివపేట్** సదాశివపేట పట్టణంలో 18 వ వార్డు, ప్రజా పాలన కార్యక్రమం లో టీజీ ఐఐసి చైర్మన్ తూర్పు నిర్మల జయప్రకాశ్ రెడ్డి గారు మాట్లాడుతూ ప్రభుత్వం ప్రకటించిన పథకాలకు అర్హులైన ప్రతి ఒక్కరు ప్రభుత్వ పథకాలు ప్రజలకు చేరవేయడం కోసం ప్రభుత్వ పాలన గ్రామసభలు నిర్వహిస్తుందన్నారు. గత ప్రభుత్వంలో 10 సంవత్సరాల నుండి కొత్త రేషన్ కార్డులు ఇవ్వలేదు అన్నారు. కాంగ్రెస్ పాలన అంటే ప్రజా పాలన అని అన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మనిపల్లి సత్యనారాయణ సి డి సి చైర్మన్ గడీల రాంరెడ్డి, కౌన్సిలర్ నాగరాజు గౌడ్, కాంగ్రెస్ పార్టీ నాయకులు బిట్ల ప్రేమ్ కుమార్, సాబేర్ ,వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

## అంత్యక్రియలకు హాజరైన డీసీసీ ప్రధాన కార్యదర్శి



**సత్యమేవజయతే నారాయణఖేడ్** నారాయణఖేడ్ మండలం చాప్ట గ్రామ కాంగ్రెస్ నాయకులు సోషల్ మీడియా కోఆర్డినేటర్ శేరికర్ నందీష్ తండ్రి గారు అనారోగ్యంతో మరణించిన విషయం తెలుసుకొని వారినీ వారి కుటుంబ సభ్యులకు ధైర్యాన్ని చెప్పి పరామర్శించి అంత్యక్రియలకు హాజరైన డీసీసీ ప్రధాన కార్యదర్శి పట్లోల చంద్రశేఖర్ రెడ్డి వారితోపాటు నారాయణరెడ్డి.మాజీ సర్పంచ్ బస్వారాజ్, మాజీ ఎంపిటిసి పండర్ రెడ్డి, పట్లోళ్ల నారాయణరెడ్డి,ఎన్ఎస్ యుఐ జిల్లా ఉపాధ్యక్షులు శ్రీనివాస్ రెడ్డి . యువనేత బి.రాజు,అల్లాబక్షా గ్రామ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పథకాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి. తాసిల్దార్ నరేష్. :



**సత్యమేవ జయతే రేగోడు:** ప్రభుత్వం అందించే సంక్షేమ పథకాలను అర్హులైన లబ్ధిదారులు సద్వినియోగం చేసుకోవాలని తాసిల్దార్ నరేష్ అన్నారు. బుధవారం మండలంలోని దోసపల్లి, జగిర్యాల, గజవాడ, తాటిపల్లి ఇటిక్యాల పోచారం గ్రామలలో గ్రామ సభ నిర్వహించారు. రైతు భరోసా, ఇందిరమ్మ ఇల్లు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, కొత్త రేషన్ కార్డుల లబ్ధిదారుల ఎంపిక నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో సీతారావమ్మ, ఏవో జావిద్, ఎంపీ ఓ విటల్ రెడ్డి, ఆయా గ్రామాల కార్యదర్శులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

సత్యమేవ జయతే


# తెల్లాపూర్ కమిషనర్ డబుల్ గేమ్ ఆడుతున్నాడు.....

**మహిళా చైర్మన్ కు కనీస మర్యాద ఇవ్వని కమిషనర్**

**కమిషనర్ తోనే ఈ పరిస్థితి ఏర్పడింది**

**తెల్లాపూర్ మున్సిపల్ చైర్పర్సన్ మల్లెపల్లి లలితా సోమిరెడ్డి ఆవేదన**



రామచంద్రాపురం:తెల్లాపూర్ మున్సిపల్ కమిషనర్ సంగారెడ్డి డబుల్ గేమ్ ఆడటం వల్లనే తాము తెల్లాపూర్ వాసుల కోసం కష్టపడి నిర్మించిన కళ్యాణ మండపాన్ని ఈరోజు ప్రారంభించు కోలేకపోయామని తెల్లాపూర్ మున్సిపల్ చైర్ పర్సన్ మల్లెపల్లి లలిత, మాజీ సర్పంచ్ సోమిరెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. బుధవారం తెల్లాపూర్ నూతన మున్సిపల్ కళ్యాణ మండపం వద్ద ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ మున్సిపల్ ఆధ్వర్యంలో నిర్వహించిన కళ్యాణ మండపాన్ని తమ హయాంలో ప్రారంభించడం కమిషనర్ సంగారెడ్డికి మొదటి నుంచి ఇష్టం లేదని తెలిపారు. గతంలో ఈ ప్రారంభ కార్యక్రమం కోసం తానే స్వయంగా మంత్రి దగ్గరికి వెళ్తానని చెప్పడం జరిగిందని తెలిపాడు. అక్కడ ఒక మట తిరిగి ఎమ్మెల్యే వద్ద మరో మాట చెప్పడంతో ఈ ప్రారంభోత్సవం వాయిదా పడుతూ వచ్చిందని తెలిపారు. తర్వాత మున్సిపల్ కమిషనర్ సంగారెడ్డి స్వయంగా మంత్రి దామోదర్ రాజనర్సింహ విదేశాలకు వెళ్తాడని ఆ సమయంలో ప్రారంభించమని సలహాలు ఇవ్వడం జరిగిందన్నారు. దీన్ని కాంగ్రెస్ కౌన్సిలర్లు, కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ కాటా శ్రీనివాస్ గౌడ్ రాజకీయ లబ్ధి కోసం దీనిని ప్రారంభించకుండా అడ్డుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. వీటి కోసం తాము గతంలో రాజీనామా సైతం చేయడం జరిగిందని వారు గుర్తు చేశారు. రాజీనామాతో సాధించుకున్న ఫంక్షన్ హాల్ ను తాము హయామ్ లో కాకుండా తమ పదవి ముగిసిన తర్వాత ప్రారంభించాలని కమిషనర్ తో పాటు పలువురు కుట్రలు పొందుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇది ఎంతవరకు సబబు అని వారు ప్రశ్నించారు. గతంలో సైతం తాము మున్సిపల్ కార్యాలయ ప్రారంభోత్సవానికి మంత్రి దామోదర్ రాజనర్సింహా ను ఆహ్వానించడం జరిగిందని తెలిపారు. ఆ సమయంలో కాంగ్రెస్ పార్టీకి చెందిన పలువురు నేతలు తమకు ఇచ్చిన తేదీని మార్చి మరొక తేదీ ఖరారు చేసుకుని వచ్చారని ఆయన గుర్తు చేశారు. అందులో భాగంగానే కాంగ్రెస్ నాయకుల్ని మంత్రిని ఆహ్వానించాలని తెలిపినట్టు తెలిపారు. అదేవిధంగా గత కొద్దిరోజుల క్రితం తెల్లాపూర్ మున్సిపల్ సర్వసభ్య సమావేశంలో సైతం ఈనెల 22వ తేదీన నూతన కళ్యాణ మండపాన్ని ప్రారంభించుకుందామని తీర్మానం చేసుకోవడం జరిగిందని తెలిపారు. అందరి ఆమోదం అనుగుణంగానే ఈ ప్రారంభోత్సవాలు చేయడం జరిగిందని వివరించారు. తీర్మాన సమయంలో చేతులెత్తిన కాంగ్రెస్ కౌన్సిలర్లు మరి ఇప్పుడు దీన్ని ఎందుకు అడ్డుకుంటున్నారని వారు ప్రశ్నించారు. సమావేశమైన తర్వాత మున్సిపల్ కమిషనర్ సంగారెడ్డి సైతం పొంతన లేని సమాధానం చెప్పారని వారు ఆవేదన వ్యక్తం చేశారు. కలెక్టర్ ఫోన్ చేసి కళ్యాణ మండపాన్ని ప్రారంభించవద్దని చెప్పడం ఎంతవరకు సబబు అని అన్నారు. తమ హయాంలో నిర్మించుకున్న కళ్యాణ మండపం శిలాఫలకంపై తమ పేర్లు లేకుండా చేయాలన్నదే కమిషనర్, స్థానిక కాంగ్రెస్ నాయకుల కుట్రద అని తెలిపారు. గత ఏడాదిగా మున్సిపల్ కమిషనర్ సంగారెడ్డి మహిళా చైర్ పర్సన్ గా కనీస మర్యాద కూడా తనకి ఇవ్వలేదని లలిత ఆవేదన వ్యక్తం చేశారు. ఈ విషయాన్ని అధికారులకు ఫిర్యాదు చేస్తే అభివృద్ధికి కుంటుపడుతుందని ఉద్దేశంతోనే భరిస్తూ వచ్చానని తెలిపారు. దీనికి కమిషనరే బాధ్యత వహించాలని అన్నారు. మంత్రి దామోదర్ రాజనర్సింహ దీనిపై స్పందించి ఈనెల 27వ తేదీ లోపు కళ్యాణ మండపాన్ని ప్రారంభించే విధంగా చర్యలు తీసుకోవాలని తెలివారు. కాంగ్రెస్ నాయకులు ముందుకొచ్చి తెల్లాపూర్ మున్సిపాలిటీ అభివృద్ధి చేస్తే చాలా బాగుంటుంది తప్ప అభివృద్ధిని అడ్డు పడొద్దు అని వారు ప్రాధేయపడ్డారు. నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కాటా శ్రీనివాస్ గౌడ్ వాళ్ళ ప్రాంతంలో అందరితో కలిసి ఉంటూ ఇక్కడ మాత్రం చిచ్చులు పెట్టడం సరైనది కాదని తెలిపారు. పార్టీలు ఏవైనా గెలిచిన తర్వాత అందరూ కలిసికట్టుగా పనిచేస్తేనే అనుకున్న అభివృద్ధిని సాధిస్తామని తెలిపారు. ఫంక్షన్ హాల్ ప్రారంభోత్సవ విషయంలో మంత్రి దామోదర్ రాజనర్సింహా కలగజేసుకొని శిలాఫలకంపై తమ, కౌన్సిలర్ ల పేర్లు ఉండేవిధంగా ప్రారంభించాలని కోరారు. జిల్లా మంత్రి, ఎంపీ, ఎమ్మెల్యే ఏ పార్టీ వారైనా తెల్లాపూర్ అభివృద్ధికి ప్రోటోకాల్ ప్రకారం అందరి సహాయ సహకారాన్ని తీసుకుంటామని అన్నారు. తెల్లాపూర్ నాయకుల పేర్లు లేకుండా తమ పదవీకాలం పూర్తి అయిన తర్వాత కళ్యాణ మండపాన్ని ప్రారంభిస్తే అది తెల్లాపూర్ నాయకులకు, వాసులకు అవమానపరచడమే అవుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో తెల్లాపూర్ కౌన్సిలర్లు, కో ఆప్షన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## గ్రామ సభల్లో అధికారులను నిలదీస్తున్న ఆయా గ్రామాల ప్రజలు



**సత్యమేవజయతే నారాయణఖేడ్**నారాయణఖేడ్ నియోజకవర్గం లోని బోర్గి, సత్యగామ ఇతర గ్రామాలలో ఈరోజు నిర్వహించిన గ్రామసభలలోప్రజాపాలన దరఖాస్తులేమైనయ్..? గ్రామసభల సాక్షిగా సర్కారును నిలదీసిన జనంగ్రామసభల్లో పెల్లుబికిన జనాగ్రహంకాంగ్రెస్ సర్కారును ఎక్కడికక్కడ ఏకిపారేసిన ప్రజలురేషన్కార్డులు, ఇండ్ల లబ్ధిదార్ల ఎంపికపై మండిపాటుఅధికారుల అడ్డగింత జరిగింది.ప్రజాపాలన దరఖాస్తులు ఏమయ్యాయంటూ ఫైర్ అయ్యారు అర్హుల జాబితాలో తమ పేర్లు లేకపోవడంపై ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేశారు.కాంగ్రెస్ కార్యకర్తలకు ఎట్లా ఇచ్చారని ప్రశ్నల వర్షం కురిపిస్తు అనేకచోట్ల లబ్ధిదారుల జాబితా రీసర్వే కోసం పట్టు పట్టారు.సమాధానం చెప్పలేక తల పట్టుకున్న అధికారులుపోలీసు పహారాలో సభలు జరిగాయి .ఆందోళనలతో అర్ధాంతరంగా గ్రామసభల ముగింపు జరిగాయి. కాంగ్రెస్ గ్యారెంటీలు ఏమయ్యాయి. బడ్జెట్ లేని హామీలిచ్చి ఉన్న పథకాలను ఎగ్గొట్టి అమలు చేస్తున్న కొద్దిపాటి పథకాల్లోనూ కోతలు, కొర్రీలు పెడుతున్న రాష్ట్ర సర్కారు తీరుపై జనాగ్రహం పెల్లుబికింది. గ్యారెంటీలపై ఎవరిని అడగాలో తెలియక ఇన్నాళ్లూ వేచిచూసిన జనం.గ్రామసభల్లో తమ ఆగ్రహాన్ని వెళ్లగక్కారు. రేషన్ కార్డులు, రైతుభరోసా, ఆత్మీయ భరోసా, ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల ఎంపిక కోసం చేపట్టిన గ్రామసభల సాక్షిగా అధికారులపై ప్రశ్నల వర్షం కురిపించారు. లబ్ధిదారుల జాబితాల్లో తమ పేర్లు ఎందుకు లేవంటూ అధికారులను, కాంగ్రెస్ ప్రజాప్రతినిధులను, నేతలను ఎక్కడికక్కడ నిలదీశారు.



## సంక్రాంతి పండుగ తర్వాత రైతు భరోసా అన్నారు ఇప్పుడు ఉగాది తరువాతన

**-సంగారెడ్డి ఎమ్మెల్యే, బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు చింతా ప్రభాకర్**

**సంగారెడ్డి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ప్రభుత్వం పై ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ ఫైర్...**




**సత్యమేవ జయతే-సంగారెడ్డి**

రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇళ్లు, రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకాలకు లబ్ధిదారులను ఎంపిక పారదర్శకంగా ఉండాలి .... ఎకరం లోపు భూమి ఉన్న వారిని కూడా వ్యవసాయ కూలీలుగా గుర్తించాలి.. వ్యవసాయ కూలీలకు ఇచ్చే రూ.12వేలు ఇవ్వాలి...

1 గుంట భూమి ఉన్న వారికి రూ.250 రైతు భరోసా కింద వస్తే.. భూమి లేని వారికి రూ.12వేలు వస్తున్నాయి. 1 గుంట భూమి ఉండటం వల్ల ఆ కూలి నష్టపోతున్నాడు....

- కాంగ్రెస్ సర్కార్ తప్పుకు దరఖాస్తుదారులకు సమాధానం చెప్పలేక అధికారులు సతమతం.....
- ప్రభుత్వాన్ని తిట్టించుకునే సభలుగా మారిన గ్రామ సభలు ...
- మంత్రులతో పాటు ఎమ్మెల్యే ను గౌరవించుకోవలసిన బాధ్యత ఉంది... ఎక్కడుంది ఆ గౌరవం...?
- ఇష్టారాజ్యంగా పరిపాలన కొనసాగిస్తున్నారు.... ఏడాదికే తీవ్రమైన ప్రజా వ్యతిరేకత ఎదుర్కొంటున్నది కాంగ్రెస్ ప్రభుత్వం...
- కాంగ్రెస్ నాయకుల తప్పులకు అధికారులు బలవుతున్నారు... గ్రామాల్లో ప్రజలు అధికారులను నిలదీస్తున్నారు...
- రైతు భరోసా వానకాలం, యాసంగికి కలిపి 15వేల రూపాయలు ఇవ్వాలి...
- అక్కచెల్లమ్మలకు కెసిఆర్ ఇచ్చే లక్షతో పాటు తులం బంగారం ఇస్తామని చెప్పారు. ..తులం బంగారం సంగతి. ..?
- మహిళలకు ప్రతి నెల రూ.2,500 ఇస్తామన్న హామీ ఏమైంది...
- ఎలక్షన్ల ముందు అందరికీ పరమాన్నమన్నారు, ఇప్పుడు అందరికీ పంగనామాలు పెడుతున్నారు...
- వ్యవసాయ కూలీలందరికీ, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా ఇవ్వాలి... పేదలందరికీ రేషన్ కార్డులు, ఇళ్లు ఇవ్వాలు, ఎస్సీ ఎస్టీ లకి ఇళ్ల కోసం ఆరు లక్షల రూపాయలు ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు...కార్యక్రమం లో మాజీ సీడీసీ చైర్మన్ కాసాల బుచ్చిరెడ్డి ఉన్నారు.

## పుష్ప 2 డైరెక్టర్ సుకుమాం ఇంట్లో ఐటీ సోదాలు



**సత్యమేవ జయతే-హైదరాబాద్** సినీ ఇండస్ట్రీలో మంగళ వారం ఉదయం నుంచి ఐడీ దాడులు కలకలం రేపుతున్నాయి. ప్రముఖ నిర్మాణ సంస్థల ఆఫీసులు, నిర్మాతల నివాసాలపై ఆదాయపు పన్ను శాఖ అధికారులు ఏకకాలంలో మెరుపు దాడులు చేపట్టారు. ఇప్పటి వరకు నిర్మాతలు, ఫైనాన్షియర్లపై మాత్రమే ఐటీ దాడులు జరుగగా ఇప్పుడు దర్శకుడు సుకుమార్ ఇంట్లోనూ ఐటీ దాడులు జరుగుతున్నా యి.డైరెక్టర్ సుకుమార్‌ను ఎయిర్ పోర్టు నుంచి నేరుగా ఇంటికి తీసుకు వెళ్లినట్లుగా తెలుస్తోంది. పుష్ప 2 మూవీకి తీసుకున్న రెమ్యూనరేషన్, ఆదాయ వివరాలపై ఆరాతీస్తున్నా రు. ఆర్థిక లావాదేవీలకు సంబంధించిన వివిధ డాక్యుమెంట్లను పరిశీలి స్తున్నారు.దిల్ రాజు నివా సంలోనూ కొనసాగుతున్న సోదాలు..మరో వైపు ప్రముఖ నిర్మాత, తెలంగాణ ఎఫ్‌డీసీ ఛైర్మన్ దిల్ రాజు నివాసాలు, కార్యాలయాల్లో రెండో రోజూ అధికారులు తనిఖీలు చేస్తున్నారు. నిర్మాణ సంస్థ మైత్రీ మూవీ స్, మ్యాంగో మీడియా కార్యాలయాల్లోనూ సోదాలు జరుగుతున్నా యి. ఆర్థిక వ్యవహారాలకు సంబం ధించి పలు పత్రాలను ఐటీ అధికారులు స్వాధీనం చేసుకున్నారు. ఐటీ దాడులు చేస్తున్న ఈ నిర్మాతల చిత్రాలు ఇటీవల బ్లాక్ బాస్టర్ విజయాలను అందుకున్నాయి. మైత్రీ మూవీస్ నిర్మించిన పుష్ప 2 కలెక్షన్ల సునామీ సృష్టిం చింది. ఈ చిత్రానికి సుకు మార్ దర్శకత్వం వహించారు.

## గాంధీ భవన్‌లో కొట్టుకున్న యూత్ కాంగ్రెస్ నేతలు.



**సత్యమేవ జయతే - హైదరాబాద్ హైదరాబాద్ :** రాష్ట్ర రాజధాని హైదరాబాద్ నగరంలోని గాంధీ భవన్‌లో ఉద్రిక్త వాతావరణం నెలకొంది. గాంధీ భవన్ వేదికగా జరిగిన యూత్ కాంగ్రెస్ సమావేశం రసాభాసగా మారింది. యూత్ కాంగ్రెస్ నేతలు రెండు వర్గాలుగా విడిపోయారు. ఆ తర్వాత రెండు పక్షాలు బాహాబాహీకి దిగారు. పార్టీలో పదవుల కోసం ఇరు వర్గాల నేతలు కొట్టుకున్నారు. ఇతర పార్టీల నుంచి వచ్చిన వారికి పదవులు కట్టబెడుతున్నారని కొత్తగూడెం కాంగ్రెస్ నేతలు ఆందోళనకు దిగారు. ఘర్షణకు దిగిన ఇరు వర్గాలను పోలీసులు చెదరగొట్టారు. ఇక రెండు వర్గాల వారు వ్యతిరేకంగా నినాదాలు చేసుకున్నారు. దీంతో అక్కడ ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి.

## గ్రామ సభలో ఏడుస్తూ అధికారుల కాళ్లు మొక్కిన మహిళ



**సత్యమేవ జయతే - కరీంనగర్ కరీంనగర్ :** కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టిన గ్రామ సభలు ఘర్షణలకు నిలయంగా మారాయి. పేరుకే గ్రామ సభలు నిర్వహిస్తున్నా పెత్తనం అంతా కాంగ్రెస్ నాయకులదేనని విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. లంచాలు తీసుకొని ఇందిరమ్మ ఇండ్లు అనర్హులకు కేటాయిస్తున్నారని ప్రజలు ఆరోపిస్తున్నారు. దీంతో ఆగ్రహం చెందిన ప్రజలు అధికారులు, ప్రజా ప్రతినిధులపై తిరగబడుతున్నారు. తాజాగా కరీంనగర్ జిల్లా గన్నేరు వరం మండల కేంద్రంలో నిర్వహించిన గ్రామ సభలో ఓ మహిళ తనకు అన్యాయం జరిగిందని కంట తడి పెట్టుకుంది. ఆత్మీయ భరోసాలో ప్రజలకు అన్యాయం జరుగుతుందని, ఇందిరమ్మ ఇండ్లలో అర్హులైన తమ పేరులేదని, తనకి న్యాయం చేయాలని ఏడుస్తూ అధికారులకు దండం పెడుతూ కాళ్లు పట్టుకుంది. ఇప్పుడు ఈ వీడియో సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది.

## తప్పిపోయిన అమ్మాయి ఆచూకీ తెలుపగలరు



**సత్యమేవ జయతే- పటాన్చెరువు**

పటాన్ చేరు లోకల్ టైమ్స్ బుధవారం అందాజా ఉదయము మూడు గంటల ఐదు నిమిషాలకు మధ్యలో మానసిక స్థితి బాగాలేని వి. తేజస్విని వయస్సు 15 సంవత్సరాలు పటాన్చెరువు పట్టణంలోని శ్రీనగర్ కాలనీ తన ఇంటి నుండి వెళ్లిపోయినది అందుకు వారి తల్లి పీఎస్ కు వచ్చి దరఖాస్తు ఇవ్వగా తప్పిపోయినట్లు కేసు నమోదు చేయనైనది ఎవరికైనా ఆచూకీ తెలిసినచో పటాన్చెరు పిఎస్ మొబైల్ నెంబర్ 9440006561 కు గాని 8332863767 వారి తల్లి కి ఫోను చేయగలరని మనవి

ప్రజా పాలన రెండవ రోజు 11వ,16వ,9వ వార్డ్ లో జరిగిన కార్యక్రమంలో భాగంగా.

అర్హులైన లబ్ధిదారులకు న్యాయం జరిగేలా చూడాలి..



**సత్యమేవ జయతే – రాజన్న సిరిసిల్ల** అర్హుల జాబితాలో పేరు లేని వారు మళ్లీ దరఖాస్తు చేసుకోవాలి.మున్సిపల్ చైర్ పర్సన్ రామతీర్థపు మాధవి రాజు గారు గారు. ఈ సందర్భంగా నిన్నటి రోజున మరియు ఈరోజు పలు వార్డులో జరిగిన వార్డు సభలలో మున్సిపల్ చైర్ పర్సన్ గారు పర్యటించి వారు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికలలో ఇచ్చిన హామీల మేరకు 6 గ్యారంటీలను తప్పకుండా అమలు చేయాలని అర్హులైన లబ్ధిదారులకు ప్రభుత్వ పథకాలు అదే విధంగా చర్యలు తీసుకోవాలని ఇప్పటికే అన్ని వార్డులలో ప్రజలు చాలావరకు దరఖాస్తులు సమర్పించారని సమర్పించిన వారిలో కొంతమంది పేర్లే అర్హుల జాబితా లో వచ్చాయని అర్హులై పేర్లు రాని వారి దరఖాస్తులను కూడా పరిశీలించి న్యాయం జరిగేలా చూడాలని వారన్నారు,దరఖాస్తు చేసుకొని వారి కోసం కూడా దరఖాస్తు చేసుకునే అవకాశం ప్రభుత్వం కల్పించిందని అదేవిధంగా వార్డులలో నివసిస్తున్న ప్రజలకు ఇందిరమ్మ ఆత్మీయ భరోసా,ఇందిరమ్మ ఇళ్లు,కొత్త రేషన్ కార్డుల,జారీ ప్రక్రియ ను అధికారులు పకడ్బందీగా నిర్వహించాలని గతంలో మన వేములవాడ పట్టణంలో

## కృష్ణాపూర్ గ్రామంలో పలువురిని పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే



**సత్యమేవజయతే నారాయణఖేడ్** కల్హేర్ మండలం కృష్ణాపూర్ గ్రామ తాజా మాజీ సర్పంచ్ కిష్టారెడ్డికి కంటి ఆపరేషన్ జరిగినందున మరియు అదే గ్రామానికి చెందిన బేగరి అమృత్ ఇటీవల మరణించినందున,అలాగే చాకలి మొగులయ్య కుమారుడికి రోడ్డు ప్రమాదం జరిగినందున వారి ఇంటికి వెళ్లి వారిని పరామర్శించి వారి కుటుంబ సభ్యుల మనోధైర్యం కల్పించిన నారాయణఖేడ్ మాజీ శాసనసభ్యులు మహా రెడ్డి భూపాల్ రెడ్డి వారితోపాటు మాజీ జెడ్పిటిసి నరసింహారెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు రామ్ సింగ్, మాజీ జిల్లా కో ఆప్షన్ సభ్యులు డాక్టర్ ఆలీ, మాజీ సర్పంచ్ పండరి, మాజీ ఎంపీటీసీ శ్రీనివాస్ గౌడ్, పిఏసియస్ వైస్ చైర్మన్ రామ్ రెడ్డి, గ్రామ పార్టీ అధ్యక్షులు రాములు, గ్రామ రైతు సమన్వయ సమితి అధ్యక్షులు పిరయ్య, నాయకులు చంద్రశేఖర్ రెడ్డి, చంద్రప్ప, హనుమాన్లు, వెంకయ్య, పేతురు తదితరులు ఉన్నారు.

## నేడు గంగారం గ్రామానికి ఉదయం 10 :00 గంటలకు గ్రామ సభ

## కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాల్గొన్న నాయబ్ తహశీల్దార్ మర్రి ప్రదీప్



**సత్యమేవా జయతే-కొండాపూర్**
1 రేషన్ కార్డులు
2 ఇందిరమ్మ ఇండ్ల
3 ఇందిరమ్మ ఆత్మీయ భరోసా
4 రైతు భరోసా

గంగారాం: నేడు గంగారాం గ్రామంలో నేడు గ్రామసభలో మాట్లాడుతు

1 రేషన్ కార్డులు : రేషన్ కార్డుల దరఖాస్తుల స్వీకరణ ప్రక్రియ ప్రారంభమైంది. ఇప్పటికే ప్రజాపాలన ద్వారా ప్రభుత్వం దరఖాస్తులను తీసుకున్నప్పటికీ%ౌ% వాటిపై సర్కార్ ఎలాంటి నిర్ణయం తీసుకోలేదు. అయితే ఇటీవలే నిర్వహించిన కుటుంబ సర్వే ఆధారంగా%ౌ% రేషన్ కార్డుల జారీ ప్రక్రియను ప్రారంభించినట్లు సర్కార్ ప్రకటించింది. ఈ సర్వే ఆధారంగా.. కొన్ని పేర్లతో కూడిన జాబితాలు వచ్చాయి. కొత్త రేషన్ కార్డుల కోసంతో పాటు మార్పులు చేర్పులు కోరే వారు కూడా అప్లికేషన్లు ఇస్తున్నారు. 2 ఇందిరమ్మ ఇండ్ల : తెల్ల రేషన్ కార్డు కలిగి ఉన్నవారే ఈ పథకానికి అర్హులు అవుతారు.ఇందిరమ్మ ఇంటిని మహిళల పేరు మీదే మంజూరు చేస్తారు.పేదవాళ్ల ఇంటి నిర్మాణానికి రూ. 5 లక్షల ఆర్థిక సాయం ఇవ్వటం, స్థలం లేని వారికి ఇంటి స్థలంతో పాటు ఆర్థిక సాయం అందజేయటం ఈ స్కీమ్ ప్రధాన ఉద్దేశ్యం.దారిద్ర్య రేఖకు దిగువన ఉన్న కుటుంబాలను పరిగణనలోకి తీసుకోనున్నారు. పూర్తిగా ఇల్లు లేకుండా%ౌ% ఎలాంటి ఆధారం లేని వారిని తొలి విడతలోనే ఎంపిక చేస్తారు. సొంత జాగాలు ఉన్నవారికి ఈ దశలో ఇళ్లను మంజూరు చేయనున్నారు.సర్కార్ ఇచ్చే రూ.5 లక్షలను దఫాలవారీగా ఇస్తారు. మొదటి విడతగా లక్ష రూపాయలు ఇస్తారు. బేస్మెంట్ స్థాయిలో రూ.లక్ష, శ్లాబ్ నిర్మాణం జరిగే సమయంలో రూ.లక్ష ఇస్తారు. పైకప్పు నిర్మాణం పూర్తయిన తరవాత రూ.2 లక్షలు, ఇంటి నిర్మాణం పూర్తయ్యాక మరో రూ.లక్ష ఇస్తారు.ఇల్లు లేని నిరుపేదలకు ఇంటి స్థలంతో పాటు రూ.5 లక్షలు అందిస్తారు.

ఇందిరమ్మ ఇంటికి సంబంధించి ఇటీవలనే ప్రభుత్వం నమూనాలను ఖరారు చేసింది. స్థలాన్ని బట్టి సింగిల్‌బెడ్ రూమ్, డబుల్ బెడ్ రూమ్, నిర్మించుకునే వెసులుబాటు కల్పించింది. 400 చదరపు అడుగుల కంటే ఎక్కువ విస్తీర్ణంలో ఇంటిని నిర్మించుకున్న వారికి కూడా ఆర్థిక సాయాన్ని అందిస్తామని ప్రభుత్వం చెప్పింది. 3 ఇందిరమ్మ ఆత్మీయ భరోసా : భూమిలేని నిరుపేద కూలీల కోసం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అమలు చేయనున్న ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకానికి సుమారుగా 10 లక్షల మంది అర్హులు ఉంటారని రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖలు ప్రాథమికంగా అంచనా వేశాయి. భూమిలేని వ్యవసాయ కూలీలకు ప్రతి ఏటా రూ.12 వేల చొప్పున ఆర్థిక సాయం అందించాలని ప్రభుత్వం నిర్ణయించింది. లబ్ధిదారుల ఎంపిక ప్రక్రియకు మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని ప్రామాణికంగా తీసుకోవాలని సూచించింది.
4 రైతు భరోసా : పంట పెట్టుబడి సాయం అందించేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకువచ్చిన స్కీమ్ రైతు భరోసా. ఈ స్కీమ్ కింద.. రైతులకు పంట పెట్టుబడి సాయం అందిస్తారు.రైతు భరోసా కార్యక్రమంలో భాగంగా వ్యవసాయ యోగ్యమైన భూములన్నింటికీ రైతు భరోసా సాయం అందిస్తారు.ఎలాంటి షరతులు లేకుండా ప్రతీ ఎకరానికి రైతు భరోసా అందించాలని నిర్ణయించారు.అయితే రైతు భరోసా కింద ఏడాదికి రూ. 12 వేలు ఇస్తారు.వ్యవసాయానికి యోగ్యం కాని భూములు, అంటే రాళ్లు, రప్పలు, గుట్టలు, రోడ్ల నిర్మాణంలో కోల్పోయిన భూములు, మైనింగ్ చేస్తున్న భూములు, నాలా కన్వర్షన్ అయిన భూములు, రియల్ ఎస్టేట్ వెంచర్లు చేసిన భూములు, పరిశ్రమలకు తీసుకున్న భూములు, రైతుల నుంచి ప్రభుత్వం సేకరించిన భూములకు రైతు భరోసా వర్తించదు.రూ. 10 వేల నుంచి రూ. 12 వేలకు పెంచిన నేపథ్యంలో%ౌ% ఎకరా చొప్పున ప్రతి రైతు ఖాతాలో రూ. 6వేలు జమ అవుతాయి. ప్రతి ఏడాదికి రైతు భరోసా కింద కింద రెండుసార్లు పంట పెట్టుబడి సాయం అందుతుంది.

# నేడు టెంట్లను కూలగొట్టినట్టే..

# రేపు ఏదో దశలో ఈ ప్రభుత్వాన్ని తిరస్కరిస్తారు

## : బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, ఎమ్మెల్యే కేటీఆర్



**సత్యమేవ జయతే– హైదరాబాద్** హైదరాబాద్ గ్రామసభల్లో కాంగ్రెస్ ప్రభుత్వం పట్ల తీవ్ర నిరసన వ్యక్తం అవుతుందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తెలిపారు. ఇవాళ ఆగ్రహంతో టెంట్లను కూలగొట్టినట్టే.. రేపు ఏదో దశలో ఈ ప్రభుత్వాన్ని ప్రజలు తిరస్కరిస్తారని కేటీఆర్ సంచలన వ్యాఖ్యలు చేశారు. బీఆర్ఎస్ అధ్యయన కమిటీ చైర్మన్ మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి అధ్యక్షతన మంచిరేవులలోని ఆయన నివాసంలో ఈ సమావేశం జరగ్గా.. వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ హాజరయ్యారు. సమావేశం ముగిసిన అనంతరం కేటీఆర్ మీడియాతో మాట్లాడారు.
నల్లగొండలో బీఆర్ఎస్ రైతు మహాధర్నాకు ఈ నెల 28న అనుమతి ఇచ్చింది. అయితే ఈ రాష్ట్రంలో ప్రజాపాలన నడుస్తున్నది.. నిరసన చెప్పొచ్చు అని సీఎం రేవంత్ రెడ్డి చాలా సార్లు చెప్పారు. మా చిన్న ధర్నాకే ఆగమాగం అయిపోయి.. చివరికి అనుమతి నిరాకరించారు. సీఎం రేవంత్ రెడ్డి స్వయంగా రాజ్‌భవన్ ముందు ధర్నా చేయొచ్చట. వందలాది వాహనాలు తిరిగే బిజీ రోడ్డు రాజ్‌భవన్ రోడ్డు.. అక్కడ సీఎం, మంత్రులు ధర్నా చేస్తే ట్రాఫిక్‌కు ఇబ్బంది కాదంట. కానీ మేం నల్లగొండ క్లాక్ టవర్ వద్ద ధర్నా చేస్తే.. ట్రాఫిక్ స్తంభించిపోతుందట. అది అంతర్జాతీయ రహదారి అయినట్టు రాష్ట్రాల మధ్య రాకపోకలు దెబ్బతినే విధంగా ఉందని రిపోర్టు ఇచ్చి నిరాకరించారు. చివరకు హైకోర్టు న్యాయం చేసింది. రైతు మహాధర్నాకు అనుమతి ఇచ్చినందుకు హైకోర్టుకు ధన్యవాదాలు. కోర్టు ఆదేశాల మేరకు నడుచుకుని రైతుల ఆవేదన, సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తామని కేటీఆర్ తెలిపారు.
6 లక్షల 47 వేల పైచిలుకు రేషన్ కార్డులు ఇచ్చాం..
ఒక అబద్దాన్ని నిజం చేయడానికి వందసార్లు చెప్తే నిజం అవుతుందనే అపోహలో కాంగ్రెస్ ప్రభుత్వం ఉంది. మేం మీలాగా రేషన్ కార్డు ఇచ్చేందుకు హడావుడి చేయలేదు. పబ్లిషిటి చేయాలనే పిచ్చి కాంగ్రెసోళ్లకు ఉంది. మా ప్రభుత్వ హయాంలో 6 లక్షల 47 వేల పైచిలుకు రేషన్ కార్డులు ఇచ్చాం. ఏనాడూ కూడా పబ్లిషిటి చేయలేదు. మీ సేవ ద్వారా లబ్దిదారులు దరఖాస్తు చేసుకుంటే ఇచ్చాం. కానీ మేం అసలు రేషన్ కార్డులు ఇవ్వనట్టు కాంగ్రెస్ నేతలు అబద్దాలు ప్రచారం చేస్తున్నారని కేటీఆర్ మండిపడ్డారు.
గ్రామసభల్లో ప్రజలు మర్లబడుతున్నారు..
గ్రామసభల్లో ప్రజలు అడుగుతున్న ప్రశ్నలకు కాంగ్రెస్ ప్రభుత్వం వద్ద సమాధానాలు ఉన్నాయా? ఆరు గ్యారెంటీలు, రుణమాఫీ, రైతుబంధు గురించి ప్రజలు అడుగుతున్నారు. వీటికి సమాధానం చెప్పేందుకు ప్రభుత్వం వద్ద సత్తా లేదు. అధికారంలోకి రాగానే ప్రజా పాలన పేరిట కోటి 6 లక్షల దరఖాస్తులు తీసుకున్నారు. రేషన్ కార్డు, రైత భరోసా కోసం దరఖాస్తులు తీసుకున్నారు. మళ్లీ ఇప్పుడు ఎందుకు తీసుకుంటున్నారని ప్రజలు ప్రశ్నిస్తున్నారు. ఎవరి తప్పు ఇది.. ఆ దరఖాస్తులు ఎక్కడ..? ప్రభుత్వం వద్ద సమాచారం లేదు. ప్రభుత్వం పరిపాలనలో నిమగ్నం కావాలి.. ఇతర కార్యక్రమాలు బంద్ చేయాలి. ప్రజలకు మేలు చేసే విధంగా పని చేస్తే నిరసనలు తప్పుతాయి. లేదంటే నిరసనలు తప్పవు. ఇవాళ గ్రామసభల్లో ప్రజలు మర్లబడుతున్నారు.. టెంట్లు కూలగొడుతున్నారు. రేపు ఇదే తీరుగా కొనసాగితే ఏదో దశలో ప్రజలు తిరస్కరిస్తారు అని కేటీఆర్ కీలక వ్యాఖ్యలు చేశారు.

వాళ్ల ప్రయారిటీ ఫార్ములా కేసు.. మా ప్రయారిటీ ఫార్మర్..
ఈ రాష్ట్రంలో శాంతి భద్రతలు పడకేశాయని దేశమంతా అంటోంది. క్రైమ్ రేట్ పెరిగింది. హోం మంత్రి లేరు. సీఎం కేవలం ప్రతిపక్షాల మీద కేసులు పెడుతున్నారు. వాళ్ల ప్రయారిటీ ఫార్ములా కేసు.. మా ప్రయారిటీ ఫార్మర్. ఎవరేం అనుకున్నా.. మేం రైతుల పక్షాన పోరాటం చేస్తాం. రైతుల్లో ఆత్మవిశ్వాసం నింపేందుకు ప్రయత్నిస్తున్నాం అని కేటీఆర్ తెలిపారు.

# మహారాష్ట్రలో ఘోర రైలు ప్రమాదం?



సత్యమేవ జయతే -మహారాష్ట్ర
మహారాష్ట్రలోని, జల్గావ్ లో ఈరోజు మధ్యాహ్నం రైలు ప్రమాదం చోటుచేసు కుంది, జలగావ్‌లోని పరండా రైల్వే స్టేషన్ సమీపంలో ప్రమాదశాత్తు పుష్పక్ ఎక్స్‌ప్రెస్ రైలులో మంటలు వ్యాపించడంతో 20 మంది ప్రయాణికులు మరణించారు. వారు ప్రయాణిస్తున్న రైల్లో ఒక్కసారిగా మంటలు చెలరేగడంతో ప్రయాణి కులు భయంతో పుష్పక్ ఎక్స్‌ప్రెస్ నుంచి దూకారు. ప్రాణాలు కాపాడుకునేం దుకు కిందకు దూకిన ప్రయాణికులను ఎదురుగా వస్తున్న బెంగుళూరు ఎక్స్ ప్రెస్ ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో 20 మంది ప్రయాణికులు మృతి చెందినట్లు తెలుస్తోంది.
మృతుల సంఖ్య పెరిగే అవకాశం ఉందని సమాచారం. అయితే ఈ ప్రమాదంలో చాలా మంది గాయపడినట్లు తెలుస్తోంది. పుష్పక్ ఎక్స్‌ప్రెస్‌లో పొగలు రావడంతో ప్రయాణికులు చైన్‌ను లాగారు. దీంతో ప్రయాణికులు రక్షించుకు నేందుకు ట్రాక్‌పై దూకినట్లు తెలుస్తోంది. అదే సమయంలో జల్గావ్ లో మరో వైపు అతివేగంతో వెళ్తున్న బెంగళూరు ఎక్స్ ప్రెస్‌తో ప్రయాణికులను అతివేగంతో ఢీకొట్టింది. జల్గావ్‌లోని పచోరాలోని పర్ధాడే వద్ద ఈ ప్రమాదం జరిగినట్లు సమాచారం. 35 నుంచి 40 మంది ప్రయాణి కులు ఎక్స్‌ప్రెస్ నుంచి దూకినట్లు తెలుస్తోంది. ఇదిలా ఉండగా.. ఎక్స్‌ప్రెస్ లో పొగలు రావడంతో చైన్ లాగిన తర్వాత ప్రయాణి కులు రైలు దూకి దూకి ట్రాక్ దాటుతుండగా ప్రమాదం జరిగిందని కొందరు చెబుతున్నారు.
ఈ ఘటనకు సంబంధించిన సమాచారం ఇంకా అందాల్సి ఉంది. ప్రమాద విషయం తెలియగానే పోలీసులు, రైల్వే సిబ్బంది హుటాహుటిన ఘటన స్థలానికి చేరుకుని సహా యక చర్యలు చేపట్టారు. క్షతగాత్రులను చికిత్స నిమి

# పిల్లలను పెంచడం కూడా ఒక కళేనా?

**నేటి బాలలే రేపటి పౌరులు**

**తల్లి తండ్రులు వారి పిల్లలను ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దుతున్నారా?**

**తరాలు మారే కొద్దీ పెంపకం కూడా మార్పులు**

**పిల్లల విషయంలో నిపుణుల సలహాలు తప్పనిసరి.**



ఉత్తమ పౌరులుగా ఎదగాలంటే వారి " పెంపకం" అనేది కీలక పాత్ర పోషిస్తుంది

తరాలు మారే కొద్దీ సమాజ పోకడలొ మార్పిడులు వచ్చినట్లే, పిల్లల పెంపకం లోను మార్పులు వచ్చాయి.

ఒకప్పుడు పిల్లలను పెంచడం అనేది ఒక సాధారణ విషయం. తల్లి తండ్రులకు వారి పనులలో తీరిక లేకున్నా, ఉమ్మడి కుటుంబంలోని మిగిలిన వారు పిల్లల పెంపకం లో ప్రముఖ పాత్ర పోషించే వారు.
చిన్న పిల్లలు ఎప్పుడైనా పెద్ద వారిని, వారి పనులను అనుకరిస్తారు. ఆసక్తి చూపుతారు , అందుకే అప్పట్లో పెద్దలు పిల్లలను వారి పనులలో భాగం చేసుకునేవారు "ముంతంత పిల్లుంటె ముంతకాసరా" అనే తెలంగాణ నానుడి అక్కడి నుంచే వచ్చింది.
చిన్న చిన్నగా పని చేస్తు, ఆ పనితోనే ఆటలు ఆడుతూ, వారికి తెలియకుండానే అటు పని ని , ఇటు బాధ్యత లను, నైతిక విలువలను నేర్చుకునేవారు ,
తెలుసుకునే వారు.
**మరి నేటి పిల్లల్లో అటువంటి బాల్యం ఏమైంది?**
నేడు ఆనందకరమైన బాల్యం అయితే ఉంది. కానీ, ఆనందానికి గల కారణాలు, మాత్రం పిల్లల శారీరక, మానసిక ఆరోగ్యాన్ని దెబ్బతీస్తున్నాయి.

నేడు పిల్లల పెంపకంలో ముఖ్యమైనవి మూడు విషయాలు

1. చరవాణి (%ఎశీఎఱశ్రీవ జూష్ట్రశీఅవ
% 3 సం" ల లోపు పిల్లలు అస్సలు %జూష్ట్రశీఅవ% చూడకపోవడమే మంచిది

ఒక వేళ ఏ వయస్సు పిల్లలైనా %జూష్ట్రశీఅవ% చూడవలసి వేస్తే, ఎంతో సమయం చూస్తున్నారు, ఎం చూస్తున్నారు అనేది ఎంతో ముఖ్యం.తగు జాగ్రత్తలు తీసుకోకపోతే శారీరక, మానసిక, నైతిక సమస్యలు వస్తాయి.
తీసుకోవలసిన జాగ్రత్తలు:
అతి గారాబం పనికి రాదు
పిల్లలు ఆసక్తి కనబరిచేవాటిలో ఉపయోగపడేవి, మంచివి ముందే download చేసి ఉంచాలి.
* Phone% కి timer set చేయాలి. Time అయిపోగానే phoneగాని %ఖజూజూ% గాని దానంతట అదే %శీటట% అయ్యేలా చూడాలి.
అన్నిటికంటే ముఖ్యమైనది మీరు మీ పిల్లలతో రోజులో ఏదో ఒక సమయాన్ని తప్పకుండా గడపాలి.
2 . మంచి పెంపకం = మంచి పేరున్న పాఠశాల ?
ఇంట్లో ఎన్ని ఇబ్బందులు ఉన్న , మన స్థోమతకు మించి డబ్బు ఖర్చు చేయాల్సి వచ్చినా సరే , పేరున్న పెద్ద పాఠశాలలో చదివిస్తే, మా పిల్లల భవిష్యత్తు చాలా బాగుంటుంది మరియు
పిల్లల దృష్టిలో, చుట్టుపక్కల వారి దృష్టిలో గొప్పగా కనిపిస్తాము. అనే ఆలోచన చాలా మంది తల్లి తండ్రులలో కనిపిస్తుంది.
ఈ ధోరణి సరైనది కాదంటున్నారు నిపుణులు. పిల్లలు నాణ్యమైన విద్యను పొందలంటున్నారు.
నాణ్యమైన విద్య అంటే:
లి పిల్లలు చదువుకున్నది ఎంత వరకు వారు అవగతం చేసుకున్నారు అనేది ముఖ్యం
లి లలిత కళలు, క్రీడలు కూడా ఒక విధమైన విద్యనే , వీటి వల్ల ఒక విద్యలో ప్రావీణ్యం తో పాటు మానసిక ఉల్లాసాన్ని, ఆత్మ విశ్వాసం, మానసిక, శారీరక దృఢత్వాన్ని పొందుతారు.
విహార యాత్రలే కాకుండా, ప్రసిద్ధి గాంచిన తీర్థయాత్రలకు , విజ్ఞాన యాత్రలకు పిల్లలను తీసుకెల్లి, ఆ స్థల చారిత్ర తొ పాటు, వారిని ఆలోచింపజేసే, ఉపయోగపడే ప్రతి అంశాన్ని వారికి చెప్తూ, వారిలోని జిజ్ఞాసను తెలుసుకోవాలి.
3 ఆరోగ్యమే మహాభాగ్యము.
మధ్య తరగతి వారిని పేదవారిగా మార్చగలిగే శక్తి ఆసుపత్రి బిల్లు కి ఉంటుంది. నేటి జీవన శైలి వల్ల ఆహారం సమతుల్యత లేక చిన్న వయసులోనే పెద్ద పెద్ద ఆరోగ్య సమస్యలు వస్తున్నాయి.

ఒకప్పుడు "%ast foods లేవు, %chemical farming foods% లేవు, %processed foods% లేవు, %junk foods% లేవు
కాబట్టి సమతుల్య ఆహారం లేకపోయినా, పెద్దగా ఆరోగ్య సమస్యలు తలెత్తేవి కావు. కానీ ఇప్పుడు అలా కాదు, పిల్లల ఆహారం విషయంలో చాలా జాగ్రత్తలు తీసుకోవాలి.
ఆరోగ్యానికి ఐదు సూత్రాలు
సమతుల్య ఆహారం తీసుకోవాలి
3 సం " లకు ఒక్కసారైనా పూర్తి ఆరోగ్యాన్ని %ఎష్ట్రవఎఱ% చేయించాలి
లి పిల్లలను క్రీడల వైపు ప్రోత్సాహించాలి. ఏదైనా ఒక క్రీడలో ప్రావీణ్యం వచ్చేలా శిక్షణ ఇప్పించాలి
లి తల్లితండ్రులుగా మీరు మీ పిల్లలతో నాణ్యమైన సమయాన్ని గడపాలి. ఇది వారి మనసిక ఆరోగ్యానికి దోహదపడుతుంది "కీడెంచి మేలెంచాలి అని అంటారు
పెద్దలు అందుకే , మీ కుటుంబానికి ఆరోగ్య బీమా చెయించండి. అపద సమయం లో మీ కుటుంబాన్ని మీరె కాపాడుకోగలరు.

**రైటర్కాడగొని భవానీ**

# అర్హత ఉన్న చివరి వ్యక్తి వరకూ ప్రభుత్వ పథకాలు

## ఉమ్మడి కరీంనగర్ జిల్లా ఇన్చార్జి మంత్రి, మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి.



అర్హత ఉన్న చివరి వ్యక్తి వరకు ప్రభుత్వ పథకాలు అందుతాయని ఉమ్మడి కరీంనగర్ జిల్లా ఇన్చార్జి మంత్రి, రాష్ట్ర నీటిపారుదల పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి అన్నారు. ప్రభుత్వ పథకాల అమలులో భాగంగా రాష్ట్రవ్యాప్తంగా గ్రామాల్లో నిర్వహిస్తున్న గ్రామ సభల్లో భాగంగా తిమ్మాపూర్ మండలం రేణికుంటలో బుధవారం గ్రామసభ జరిగింది. ఈ కార్యక్రమానికి హాజరైన మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో విప్లవాత్మకమైన మార్పు కోసం కాంగ్రెస్ ప్రభుత్వం అడుగు ముందుకు వేసిందని అన్నారు. ఎంతమందికి అర్హత ఉంటే అంతమందికీ రేషన్ కార్డులు అందిస్తామని తెలిపారు. పెళ్లయిన వారికి విడిగా కొత్త రేషన్ కార్డులు, కుటుంబ సభ్యుల మార్పు చేర్పులు అన్ని పూర్తి చేస్తామని అన్నారు. గతంలో మీసేవ, ప్రజావాణి, సర్వేలలో సమర్పించిన దరఖాస్తులన్నీ పరిశీలిస్తామని, అర్హత ఉన్న వారందరికీ కార్డు ఇస్తామని అన్నారు. గ్రామ సభల్లో ప్రకటించిన జాబితాలో పేర్లు లేకున్నా అదే సభలో దరఖాస్తు సమర్పించాలని తెలిపారు. 2014లో 90 లక్షల రేషన్ కార్డులు ఉంటే గత పది సంవత్సరాలలో కేవలం 40,000 మందికి మాత్రమే రేషన్ కార్డు ఇచ్చారని తెలిపారు. ప్రస్తుతం ఈ ప్రభుత్వం 40 లక్షల కొత్త రేషన్ కార్డులు ఇస్తుందని అన్నారు. అందరికీ రేషన్ కార్డు అందిన తర్వాత ప్రతి వ్యక్తికి ఆరు కిలోల సన్న బియ్యం పంపిణీ చేస్తామన్నారు. అర్హత ఉన్న వాళ్లందరికీ ఇల్లు కట్టించే ప్రక్రియ చేపట్టామని, ఇండ్ల మంజూరు జాబితాలో పేరు లేకుంటే దరఖాస్తు సమర్పించాలని తెలిపారు. స్వంతస్థలం ఉన్నవారు ఇల్లు కట్టుకునేందుకు ఐదు లక్షల రూపాయలు ఇస్తున్నామని, ఎస్సీ ఎస్టీలకు మరో లక్ష ఆదనంగా ఇస్తామని తెలిపారు.

సాగు చేసేందుకు యోగ్యంగా ఉన్న ప్రతి ఎకరానికి సంవత్సరానికి 12000 రైతు భరోసా ఇవ్వబోతున్నామని తెలిపారు. పంట వేసినా వేయకున్నా వ్యవసాయానికి ముఖ్యంగా ఉంటే రైతు భరోసా అందుతుందని తెలిపారు. ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకంలో భాగంగా భూమిలేని వ్యవసాయ కూలీ కుటుంబానికి ఏడాదికి 12,000 అందజేస్తున్నామని అన్నారు. ఈ స్థాయిలో ఇన్ని ప్రభుత్వ పథకాలు ఒకేసారి అమలు చేయడం చరిత్రలో ఎక్కడా లేదని తెలిపారు. మానకొండూరు శాసనసభ్యులు డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ మాట్లాడుతూ కాంగ్రెస్ పేదల ప్రభుత్వమని అన్నారు. గతంలో ప్రజా పాలన సమయంలో దరఖాస్తు ఫారం సరిగ్గా నింపకపోవడం వల్ల ఇందిరమ్మ ఇండ్ల జాబితాలో పేరు లేనివారు మళ్లీ దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. గ్రామసభ పూర్తయిన తర్వాత కూడా ఎంపీడీవో కార్యాలయంలో దరఖాస్తు ఇవ్వవచ్చని అన్నారు. అన్ని దరఖాస్తులు పరిశీలిస్తామని తెలిపారు.

ఈ కార్యక్రమంలో రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి, జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి, అడిషనల్ కలెక్టర్లు లక్ష్మీ కిరణ్, ప్రఫుల్ దేశాయి, ట్రైనీ కలెక్టర్ అజయ్ యాదవ్, ఆర్డీవో మహేశ్వర్ పాల్గొన్నారు.

# ఆడపిల్లను ప్రోత్సహించాలి

గ్రామాల్లో నిర్వహిస్తున్న గ్రామ సభల్లో భాగంగా తిమ్మాపూర్ మండలం రేణికుంటలో బుధవారం గ్రామసభ జరిగింది. ఈ కార్యక్రమానికి హాజరైన మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో విప్లవాత్మకమైన మార్పు కోసం కాంగ్రెస్ ప్రభుత్వం అడుగు ముందుకు వేసిందని అన్నారు. ఎంతమందికి అర్హత ఉంటే అంతమందికీ రేషన్ కార్డులు అందిస్తామని తెలిపారు. పెళ్లయిన వారికి విడిగా కొత్త రేషన్ కార్డులు, కుటుంబ సభ్యుల మార్పు చేర్పులు అన్ని పూర్తి చేస్తామని అన్నారు. గతంలో మీసేవ, ప్రజావాణి, సర్వేలలో సమర్పించిన దరఖాస్తులన్నీ పరిశీలిస్తామని, అర్హత ఉన్న వారందరికీ కార్డు ఇస్తామని అన్నారు. గ్రామ సభల్లో ప్రకటించిన జాబితాలో పేర్లు లేకున్నా అదే సభలో దరఖాస్తు సమర్పించాలని తెలిపారు. 2014లో 90 లక్షల రేషన్ కార్డులు ఉంటే గత పది సంవత్సరాలలో కేవలం 40,000 మందికి మాత్రమే రేషన్ కార్డు ఇచ్చారని తెలిపారు. ప్రస్తుతం ఈ ప్రభుత్వం 40 లక్షల కొత్త రేషన్ కార్డులు ఇస్తుందని అన్నారు. అందరికీ రేషన్ కార్డు అందిన తర్వాత ప్రతి వ్యక్తికి ఆరు కిలోల సన్న బియ్యం పంపిణీ చేస్తామన్నారు. అర్హత ఉన్న వాళ్లందరికీ ఇల్లు కట్టించే ప్రక్రియ చేపట్టామని, ఇండ్ల మంజూరు జాబితాలో పేరు లేకుంటే దరఖాస్తు సమర్పించాలని తెలిపారు. స్వంతస్థలం ఉన్నవారు ఇల్లు కట్టుకునేందుకు ఐదు లక్షల రూపాయలు ఇస్తున్నామని, ఎస్సీ ఎస్టీలకు మరో లక్ష ఆదనంగా ఇస్తామని తెలిపారు. సాగు చేసేందుకు యోగ్యంగా ఉన్న ప్రతి ఎకరానికి సంవత్సరానికి 12000 రైతు భరోసా ఇవ్వబోతున్నామని తెలిపారు. పంట వేసినా వేయకున్నా వ్యవసాయానికి ముఖ్యంగా ఉంటే రైతు భరోసా అందుతుందని తెలిపారు. ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకంలో భాగంగా భూమిలేని వ్యవసాయ కూలీ కుటుంబానికి ఏడాదికి 12,000 అందజేస్తున్నామని అన్నారు. ఈ స్థాయిలో ఇన్ని ప్రభుత్వ పథకాలు ఒకేసారి అమలు చేయడం చరిత్రలో ఎక్కడా లేదని తెలిపారు. మానకొండూరు శాసనసభ్యులు డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ మాట్లాడుతూ కాంగ్రెస్ పేదల ప్రభుత్వమని అన్నారు. గతంలో ప్రజా పాలన సమయంలో దరఖాస్తు ఫారం సరిగ్గా నింపకపోవడం వల్ల ఇందిరమ్మ ఇండ్ల జాబితాలో పేరు లేనివారు మళ్లీ దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. గ్రామసభ పూర్తయిన తర్వాత కూడా ఎంపీడీవో కార్యాలయంలో దరఖాస్తు ఇవ్వవచ్చని అన్నారు. అన్ని దరఖాస్తులు పరిశీలిస్తామని తెలిపారు.

ఈ కార్యక్రమంలో రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి, జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి, అడిషనల్ కలెక్టర్లు లక్ష్మీ కిరణ్, ప్రఫుల్ దేశాయి, ట్రైనీ కలెక్టర్ అజయ్ యాదవ్, ఆర్డీవో మహేశ్వర్ పాల్గొన్నారు.





# రైతు ఆత్మహత్యలన్నీ ప్రభుత్వ హత్యలే

**రేవంత్ అనాలోచిత నిర్ణయాలతోనే అన్నదాతల ఆత్మహత్యలు కేవలం రైతు సంక్షేమం కోసమే అధ్యయన కమిటీ ఈ నెల 24 నుంచి నెల రోజుల పాటు రాష్ట్రమంతటా కమిటీ పర్యటన**

**బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్**

హైదరాబాద్ : రైతు ఆత్మహత్యలన్నీ ప్రభుత్వ హత్యలే అని బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కె.టి.రామారావు అన్నా రు. రేవంత్ ప్రభుత్వ తప్పుడు నిర్ణయాలు, ఇ చ్చిన హామీలు అమలు చేయకపోవడంతోనే అన్నదాతలు ఆత్మహత్యలు చేసుకుంటున్నారని విమర్శించారు. రైతు ఆత్మహత్యలపై వే సిన తమ కమిటీ వెనుక ఎలాంటి రాజకీయ ఉద్దేశ్యం లేదని, కేవలం రైతాంగానికి అండగా నిలబడాలన్న ఆలోచన తప్ప ఇంకేం లేదని స్పష్టం చేశారు. బుధవారం మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి నివాసంలో సమావేశమైన అధ్యయన కమిటీ తొలి సమావేశం జరిగింది. అనంతరం కెటిఆర్ మీడియాతో మాట్లాడుతూ, ఆదిలాబాద్ బ్యాంకులో ఆత్మహత్య చేసుకున్న రైతు విషాద ఘటనే ఈ కమిటీ వేయడానికి కారణం అని పేర్కొన్నారు.

బిఆర్ఎస్ అధ్యక్షుడు కెసిఆర్ ఆదేశం మేరకు ఏర్పాటైన ఈ కమిటీ శుక్రవారం(జనవరి 24) నుంచి పూర్వ ఆదిలాబాద్ జిల్లా నుంచి పని ప్రారంభిస్తుందన్నారు. రాబోయే నెల రోజులపాటు అన్ని జిల్లాలలో అన్ని వర్గాల రైతులను కలిసి రుణమాఫీ ఎంత మేరకు జరిగింది..? అసలు రాష్ట్రంలో ఏం జరుగుతుంది..?..కరెంటు సరఫరా ఎలా ఉంది..?.. సాగు పరిస్థితి ఎలా ఉంది..? మద్దతు ధర దొరకుతుందా..? బోనస్ ఏమైంది..? కొనుగోలు కేంద్రాలు ఏమయ్యాయి..? రైతు వేదికలు పనిచేస్తున్నాయా..? వంటి అంశాలను అధ్యయనం చేస్తుందని తెలిపారు. రైతాంగం ఎదుర్కుంటున్న సమస్యలను క్షేత్రస్థాయిలో పరిశీలించడంతో పాటు ఆత్మహత్యలకు కారణాలను అధ్యయనం చేసి నివేదికను రూపొందిస్తుందని, ఆ నివేదికను బిఆర్ఎస్ అధ్యక్షుడు కెసిఆర్‌తో పాటు రాష్ట్ర ప్రభుత్వానికి అందజేస్తుందని వెల్లడించారు.

రైతు డిక్లరేషన్ పేరిట కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ నాయకత్వంలో వరంగల్ వేదికగా రైతులకు కాంగ్రెస్ పార్టీ ఎన్నో హామీలను ఇచ్చిందని కెటిఆర్ అన్నారు. 2 లక్షల రుణమాఫీ, 15 వేల రైతు భరోసా, మద్దతు ధర, బోనస్ ఇవ్వడంతో పాటు విస్తారంగా కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేస్తామని చెప్పిన కాంగ్రెస్ హామీలను నమ్మి రైతులు ఆ పార్టీకి అధికారాన్ని అప్పగించారని పేర్కొన్నారు. అయితే ఆ నమ్మకాన్ని నిలబెట్టుకోవడంలో కాంగ్రెస్ దారుణంగా విఫలమైందని విమర్శించారు. రైతుల పట్ల కెసిఆర్‌కు ఉన్న ప్రేమ, ఆర్తి ప్రస్తుత పాలకుల్లో మచ్చుకైనా కనిపించడం లేదని చెప్పారు. ఎద్దు ఏడ్చిన వ్యవసాయం, రైతు ఏడ్చిన రాజ్యం బాగుపడదన్నపెద్దల మాటను వందకు వంద శాతం నమ్మి అందుకు తగ్గట్టుగానే 65 శాతం మంది ప్రజలు ప్రత్యక్షంగా ఆధారపడిన వ్యవసాయరంగ సంక్షేమానికి కెసిఆర్ ఎన్నో కార్యక్రమాలను అమలు చేశారని తెలిపారు. రైతుబంధు, రుణమాఫీ పేరుతో లక్ష కోట్ల రూపాయలను నేరుగా 70 లక్షల రైతుల ఖాతాల్లో వేసిన ఏకైక ముఖ్యమంత్రి భారతదేశ చరిత్రలో కెసిఆర్ ఒక్కరే అని పేర్కొన్నారు. కెసిఆర్ ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు రైతుల్లో ఆత్మవిశ్వాసం అపారంగా ఉండేదని తెలిపారు. రైతుబంధు, రైతు బీమా, 24 గంటల ఉచిత విద్యుత్తు, భూమిశిస్తు రద్దు, నీటి తీరువ రద్దు, చిన్న నీటి వనరులైన చెరువులను కాపాడే మిషన్ కాకతీయ, పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతల పథకం, కాళేశ్వరం, సీతారామ ప్రాజెక్టు నిర్మాణాలతో స్వతంత్ర భారత చరిత్రలో ఇప్పటివరకు ఎవరూ చేయని విప్లవాత్మక పనులను రైతుల కోసం కెసిఆర్ చేశారని చెప్పారు. రైతు ఆత్మహత్యలను గణనీయంగా తగ్గించిన రాష్ట్రంగా తెలంగాణను కేంద్ర ప్రభుత్వమే పార్లమెంటులో ప్రశంసించిందని గుర్తు చేశారు.ప్రజలు అడుగుతున్న ప్రశ్నలకు ప్రభుత్వం దగ్గర సమాధానం లేదు

ఒకే అబద్ధాన్ని వందసార్లు చెప్తే నిజమవుతుందన్న అపోహలో కాంగ్రెస్ ప్రభుత్వం ఉందని కెటిఆర్ విమర్శించారు. తమ హయాంలో 6 లక్షల 47 వేల పైచిలుకు రేషన్ కార్డులను మీ- సేవా కార్యాలయాల్లో ఇచ్చామన్నారు. ప్రస్తుత ప్రభుత్వానికి ఉన్న పబ్లిసిటీ పిచ్చి తమకు లేదని అన్నారు. రుణమాఫీ, రైతుబంధు గురించి గ్రామసభల్లో ప్రజలు అడుగుతున్న ప్రశ్నలకు ప్రభుత్వం దగ్గర సమాధానం లేదని పేర్కొన్నారు. ప్రజలంతా స్వచ్ఛందంగా ప్రభుత్వాన్ని నిలదీస్తున్నాని, ఆ ఆందోళల్లో ఎక్కడా తమ పార్టీ నేతలు లేరని వెల్లడించారు. హెూంమంత్రి లేకపోవడంతో రాష్ట్రంలో శాంతిభద్రతలు పడకేశాయని విమర్శించారు. ప్రజా సమస్యలను పరిష్కరించకుండా ప్రతిపక్షాల మీద అక్రమ కేసులు బనాయించడం, సోషల్ మీడియా పోస్టులకు భయపడి అరెస్టుల చేసే తాపత్రయం సిఎం రేవంత్‌ది అని పేర్కొన్నారు. ముఖ్యమంత్రి ప్రాధాన్యం ఫార్ములా కేసు అయితే, తమ ప్రాధాన్యత ఫార్మర్ అని స్పష్టం చేశారు. హైకోర్టు తీర్పుకు అనుగుణంగా త్వరలోనే నల్లగొండలో రైతు ధర్నా నిర్వహిస్తామని కెటిఆర్ వెల్లడించారు.

## ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలి





సత్యమేవజయతేబినారాయణఖేడ్మనూర్ మండలంలోని గ్రామలలో దుదగొండ, రానాపూర్ ,తుమ్నూర్, రాయపల్లి తదితర గ్రామాలలో ప్రజాపాలన గ్రామసభ నిర్వహించారు. గ్రామ సభలలో రైతు భరోసా, ఇందిరమ్మ ఇల్లు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, కొత్త రేషన్ కార్డుల లబ్ధిదారుల ఎంపిక నిర్వహించారు. ప్రభుత్వం అందించే సంక్షేమ పథకాలను అర్హులైన లబ్ధిదారులు సద్వినియోగం చేసుకోవాలని పేర్కొన్నారు.ఈ గ్రామ సభలలో మండల్ స్పెషల్ ఆఫీసర్ రఘుబాబు, ఎంపీఓ అహ్మద్ హుస్సేన్,ఏఈఓ సంధ్య, ఏపీఓ సయ్యద్ ఎస్సై శంకరయ్య ఆయా గ్రామాల స్పెషల్ అధికారులు,కార్యదర్శులు, మండల నాయకులు సుభాష్ పాటిల్, మాజీ సర్పంచులు శేరి రాజు, బ్రహ్మనంద్ రెడ్డి, దినకర్ తదితర గ్రామాల పెద్దలు,ఇతర నాయకులు పాల్గొన్నారు.

## పుట్టినరోజు వేడుకల్లో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే



సత్యమేవజయతేబినారాయణఖేడ్నారాయణఖేడ్ మండలం చాప్ట(కే) సీతారాంతండాకు చెందిన బిఆర్ఎస్ పార్టీ నాయకులు శంకర్ నాయక్ కుమారుని పుట్టినరోజు వేడుకలకు హాజరై చిన్నారికి శు భాకాంక్షలు తెలియజేసి ఆశీర్వదించిన నారాయణఖేడ్ మాజీ శాసనసభ్యులు మహా రెడ్డి భూపాల్ రెడ్డి వారితోపాటు మాజీ జడ్పిటిసి లక్ష్మీబాయి రవీందర్ నాయక్, మండల పార్టీ ఉపాధ్యక్షులు నర్సింలు ముదిరాజ్, మాజీ ఎంపిటిసి రాజు,మాజీ సర్పంచ్ నెహ్రు,నాయకులు సర్దార్ తదితరులు ఉన్నారు.

## మృతదేహానికి నివాళి



సత్యమేవజయతేబినారాయణఖేడ్సిర్గాపూర్ మండలం సుల్తానాబాద్ (నల్లవాగు) గ్రామానికి చెందిన బోయిని చంద్రవ్వ మరణించిన విషయం తెలుసుకొని వారి మృతదేవానికి నివాళులు అర్పించి వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ధైర్యాన్ని చెప్పిన నారాయణఖేడ్ మాజీ శాసనసభ్యులు మహా రెడ్డి భూపాల్ రెడ్డి వారితోపాటు మాజీ జిల్లా కో ఆప్షన్ సభ్యులు డాక్టర్ ఆలీ,మాజీ గ్రామ ఉపసర్పంచ్ భూషణం,నాయకులు మల్లయ్య, భూమయ్య, విట్టల్ రావు పటేల్, జ్ఞాను పటేల్ తదితరులు ఉన్నారు.

## హెచ్.ఐ.వి. ఎయిడ్స్ పై పురోగతి సమీక్ష.

డా. కె. వెంకటరమణ, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి, కరీంనగర్.కరీంనగర్ లోని అన్ని ప్రాంతాల్లో హెచ్.ఐ.వి. వ్యాధి నిర్ధారణ పరీక్షలను మరింతగా పెంచాలని, తద్వారా ఎయిడ్స్ వ్యాధి బాధితులకు సకాలంలో ఏ.ఆర్.టి., మందుల వాడకం జరుగుతుందని, కరీంనగర్ జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డా. కె. వెంకటరమణ, అన్నారు.

బుధవారం జిల్లా కేంద్రంలోని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి, కరీంనగర్ కార్యాలయ సమావేశ మందిరంలో పూర్వ కరీంనగర్ జిల్లా పరిధిలోని డి.ఏ.పి.సి.యు. సమీక్ష, సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడరు. జిల్లా అదనపు వైద్య ఆరోగ్యశాఖ అధికారిని డా. యం. సుధ, అధ్యక్షతన జరిగిన సమావేశంలో డి.ఏ.పి.సి.యు. – డి.పి.యం., కె. సురేందర్ రెడ్డి, సూపర్వైజర్ శ్రీనివాస్, సి.ఎల్.యం. స్టేట్ ప్రోగ్రామ్ మేనేజర్, అవినాష్ కుమార్, జిల్లా ప్రోగ్రామ్ మేనేజర్, టి. కృష్ణమూర్తి పాల్గొన్నారు. పి.పి.టి.సి.టి., డి.ఎస్.ఆర్.సి., ఏ.ఆర్.టి. కేంద్రాల కౌన్సిలర్లు, డేటా మేనేజర్లు, యన్.జి.ఓ., ప్రతినిధులు పాల్గొన్నారు.

అన్ని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల పరిధిలోగల ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్ సెంటర్లలో హెచ్.ఐ.వి. పరీక్షలు తప్పని సరిగా చేయాలన్నారు. హెచ్.ఐ.వి. వ్యాధి ఉన్నవారు క్రమం తప్పకుండా ఏ.ఆర్.టి. మందులు వాడాలని సూచించారు. హెచ్.ఐ.వి. కి సంబందించిన ఎటువంటి సమాచారాన్ని అయినా టోల్ ఫ్రీ 1097 ను ఫోన్ చేసి పొందవచ్చని అన్నారు.

## రసాభాస బిఆర్ఎస్ కుట్రే

హైదరాబాద్: రాష్ట్ర వ్యాప్తంగా తొలి రోజు జరిగిన గ్రామసభల్లో అక్కడక్కడ జరిగిన రసాభస, ఆందోళనలు, ఉద్రిక్తతలకు బిఆర్ఎస్ నాయకులే కారణమని, బిఆర్ఎస్ ఆదిప త్యం ఉన్న గ్రామాల్లోనే ఇలా జరిగిందని రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి డా.అనసూయ సీతక్క అన్నారు. గతంలో ఫామ్ హౌస్‌లో, ఎమ్మెల్యేలు ఇండ్లలో కూర్చొని లబ్ధిదారులను ఎంపిక చేశారని ఆరోపించారు. ప్రజాస్వామ్యబద్ధంగా తాము లబ్ధిదారులను గుర్తిస్తుంటే కావాలనే బీఆర్ఎస్ రాద్ధాంతం చేస్తోంద ని ఆగ్రహం వ్యక్తం చేశారు. సచివాలయంలో బు ధవారం మంత్రి మీడియా చిట్‌చాట్‌లో మాట్లాడుతూ పదేళ్ల తర్వాత గ్రామ సభలు జరుగుతున్నందున ప్రజలు సంతోషంగా ఉన్నారని, గ్రామ సభల్లోనే అర్హులను గుర్తిస్తున్నామని తెలిపారు. తొలి రోజు మంగళవారం మొత్తం 3410 గ్రామా ల్లో గ్రామసభలు జరగ్గా, కేవలం 142 గ్రామాల్లో నే ఆందోళనలు జరిగాయని తెలిపారు. అంటే కేవలం నాలుగు శాతం గ్రామాల్లోనే కొంత గొడ వ జరిగిందని, 96 శాతం గ్రామాల్లో ప్రశాంత వాతావరణంలో గ్రామసభలు జరిగినట్టు స్పష్టమైందని అన్నారు.౹

## ఎడిటోరియల్

# కార్పొరేట్ ఒత్తిళ్లలో విద్యార్థులు



భావిభారత పౌరులైన విద్యార్థులు కళాశాలలు పెట్టే ఒత్తిళ్లకు బలవుతున్నారు. వారానికి ఏడు రోజుల పాటు ఉదయం 6 గంటల నుండి రాత్రి 8 గంటల వరకు చదువుల పేర విద్యార్థులు కార్పొరేట్ విద్యాసంస్థలలో బంధీలవుతున్నారు. ఈ ఒత్తిడిని తట్టుకోలేక అనేక సమస్యలను ఎదుర్కొంటున్నారు. ఫీజులు కడుతున్న తల్లిదండ్రులు ర్యాంకుల మాయలో పడి, దాని వలన జరిగే నష్టాన్ని గ్రహించలేకపోతున్నారు.

రాష్ట్రంలో దాదాపుగా 13,249 ప్రైవేట్ స్కూళ్లు, 3568 ప్రైవేట్ కాలేజీలు ఉన్నాయి. వీటిలో అధిక భాగం కార్పొరేట్ విద్యా సంస్థలే. ఇక్కడ లక్షలాది మంది చదువుకుంటున్నారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం ప్రైమరీ పాఠశాలల్లో ఉదయం 9 గంటల నుండి సాయంత్రం 4 గంటల వరకు, యు.పి, ఉన్నత పాఠశాలల్లో ఉదయం 9 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు మాత్రమే తరగతులు నిర్వహించాలి. వీటిలో కూడా వారానికి మూడు రోజులు గంటపాటు ఆటలు ఆడించాలి. ఇక కళాశాలల విషయానికొస్తే ఇంటర్మీడియట్ కళాశాలల్లో ఉదయం 9 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు మాత్రమే నిర్వహించాలి. మన రాష్ట్రంలో 90 శాతం విద్యా సంస్థలు నిబంధనలు పాటించిన పాపాన పోలేదు. ఎన్.సి.ఆర్.బి నివేదిక ప్రకారం ఈ ఒత్తిడి తట్టుకోలేక 2014 నుంచి 2022 వరకు 3690 మంది విద్యార్థులు ఆత్మహత్యకు పాల్పడ్డారు. ఒక్క 2022 సంవత్సరంలోనే 575 మంది బలవన్మరణానికి పాల్పడ్డారు. దీన్నిబట్టే విద్యార్థులు ఎంత ఒత్తిడికి లోనవుతున్నారనేది మనం అర్థం చేసుకోవచ్చు.

ఈ వారంలోనే ఇంటర్మీడియట్ బోర్డు ఒక ప్రకటన విడుదల చేసింది. అదేమిటంటే ఒత్తిడి తగ్గించడం కోసం ఇంటర్ మొదటి సంవత్సరం పరీక్షలు రద్దు చేస్తున్నామని తెలిపింది. పరీక్షల రద్దు వలన ఒత్తిడి తగ్గుతుందనుకోవడం హాస్యాస్పదం. అసలు కార్పొరేట్ విద్యా సంస్థల అధిపతి అయిన మంత్రి పి.నారాయణను విద్యా కమిటీలో పెట్టడం ద్వారా ప్రభుత్వం ఏం సందేశం ఇవ్వాలనుకుంటుందో అర్థం కావడం లేదు. ఈ మధ్యనే పాఠశాలలో వంద రోజుల కార్యక్రమం పెట్టింది. వంద రోజులు పాటు విశ్రాంతి లేకుండా చదువుల పేరుతో విద్యార్థులను వేధిస్తే వారు ఏమైపోతారోననే ఆలోచన కూడా లేకుండా పోయింది.%తమ పిల్లల బంగారు భవిష్యత్తు కోసం కార్పొరేట్ విద్యాసంస్థల్లో చేరుస్తున్న తల్లిదండ్రులు ఒక విషయం ఆలోచించాలి. విద్యార్థులకు బంగారు భవిష్యత్తు కాదు కదా అసలు వారికి భవిష్యత్తు లేకుండా పోతుంది ఈ విధానాల వల్ల. అనేక మంది విద్యార్థులు ర్యాంకుల వేటలో సాగలేక ఆత్మహత్యలు చేసుకుంటున్నారు. ఇంకొంతమంది విద్యార్థులు ఒత్తిడిని లోలోపల దాచుకుంటూ ఆరోగ్య సమస్యలను కొనితెచ్చు కుంటున్నారు. ప్రభుత్వం ఇప్పటికైనా స్పందించి నిబంధనలకు అనుగుణంగా తరగతులు నిర్వహించేలా చర్యలు తీసుకోవాలి. ఇదే సందర్భంలో తల్లిదండ్రులు విద్యార్థులు ఎదుర్కొనే ఒత్తిడిని గ్రహించాలి. ఆ ఒత్తిడిని అధిగమించేలా ప్రణాళికలు రూపొందించాలి.

# సామ్రాజ్యవాదం -వాణిజ్య వైరం



అమెరికా నాయకత్వంలోని సామ్రాజ్యవాద దేశాలు ఏకపక్షంగా ఇతర దేశాలపై విధించే ఆంక్షలకు ఐరాస నుండి ఎటువంటి ఆమోద ముద్రా లేదు. తమ చెప్పుచేతల్లో మెలగడానికి నిరాకరించే సాహసానికి ఒడిగట్టినందుకు ప్రపంచంలో మూడో వంతు దేశాల మీద ఇప్పటివరకూ ఏదో ఒక విధమైన ఆంక్షలను విధించినట్టు ఒక అంచనా. పశ్చిమ దేశాలలోని ఆర్థిక సంస్థలలో ఆ యా దేశాలు పెట్టిన పెట్టుబడులను స్తంభింపజేయడం ఆ ఆంక్షలలోని ఒక భాగం. ఇరాన్, క్యూబా, ఉత్తర కొరియా వంటి దేశాల విషయంలో ఇదే జరుగుతోంది. ఇటీవల రష్యా కూడా వాటితో పాటు ఈ తరహా ఆంక్షలకు గురైంది. ఈ విధంగా సంపదను స్తంభింపజేయడం పెట్టుబడిదారీ సూత్రాలకే విరుద్ధం. అది కేవలం అంతర్జాతీయ దారి దోపిడీ మాత్రమే. కాని సామ్రాజ్యవాద దేశాలకు ఇటువంటి చర్యలు చేపట్టడంలో ఎటువంటి ఊగిసలాటలూ ఉండవు. పుండు మీద కారం జల్లినట్టు, ఇటీవల ఉక్రెయిన్ యుద్ధం సందర్భంగా స్తంభింపజేసిన రష్యన్ పెట్టుబడుల మీద వచ్చిన వడ్డీని ఆ రష్యా మీద ఉక్రెయిన్ సాగిస్తున్న యుద్ధానికే ఆర్థిక తోడ్పాటుగా అమెరికా అందించింది. ఇంకోవైపు నయా ఉదారవాద విధానాలను మూడవ ప్రపంచ దేశాల మీద అదే పనిగా రుద్దుతున్నారు. అదంతా ఆ దేశాల మంచికేనని మోసపుచ్చే విధంగా చెప్తున్నారు. అంతర్జాతీయ వ్యాపారం మీద ఎటువంటి షరతులూ, ఆంక్షలూ విధించకూడదన్నది ఆ విధానాలలో ఒక భాగం. కాని, అమెరికా తన వంతుకు వచ్చేసరికి మాత్రం అందుకు భిన్నంగా ఆంక్షలు విధించడానికి పూనుకుంది. తమ దేశంలో ఉపాధి అవకాశాలను పెంచుకోడానికి, వాణిజ్య లోటును తగ్గించుకోడానికి ఈ విధంగా చేస్తోంది. ఇతర దేశాలు మాత్రం ఆ విధంగా చేయడానికి వీలు లేదని కన్నెర్ర చేస్తుంది. అమెరికా అనుసరించే ఈ రక్షణాత్మక విధానం ప్రధానంగా చైనాను లక్ష్యంగా చేసుకుంది. ఇప్పుడు ఆ చర్యలను మరింత కఠినంగా అమలు చేయబోతున్నట్టు ట్రంప్ ప్రకటించాడు. చైనా నుండి వచ్చే దిగుమతులపై ఇప్పుడున్న సుంకాలకు తోడు అదనంగా మరో 10 శాతం సుంకాన్ని విధించనున్నట్టు ప్రతిపాదించాడు. చైనా నుండి అవాంఛనీయమైన ఔషధాలు దిగుమతి అవుతున్నాయని, అటువంటి సరుకులు రాకుండా చర్యలు తీసుకుంటామని చైనా నాయకులు హామీ ఇచ్చినా దానిని నిలుపుకోలేకపోయారని, అందుకే అదనపు సుంకాన్ని విధిస్తున్నామని ట్రంప్ తన చర్యను సమర్థించుకుంటున్నాడు. తాను ఏమనుకుంటే అది చేయగలనని అమెరికన్ సామ్రాజ్యవాదం భావిస్తోంది. తాను ఏం చేస్తే అదే చట్టం అన్నట్టు ఉంది. పెట్టుబడిదారీ వ్యవస్థ సూత్రాలనే తాను ఉల్లంఘించినా, తక్కిన దేశాలు ఏ సూత్రాలను పాటించాలో నిర్దేశించే తాను అవే సూత్రాలను ఉల్లంఘించినా అమెరికా లెక్క చేయదు. ఐతే, ఈ ఏకపక్ష ధోరణి ఇప్పుడు తీవ్ర సవాలును ఎదుర్కుంటోంది. ఇంకా చెప్పాలంటే కుక్క కాటుకి చెప్పు దెబ్బ అన్న పరిస్థితిని అమెరికా చవిచూస్తోంది. సెమి కండక్టర్ల తయారీకి సంబంధించిన టెక్నాలజీని చైనాకు ఎగుమతి చేయకూడదని అమెరికా నిషేధించింది. దానికి ప్రతిస్పందనగా చైనా యాంటిమోనీ అనే లోహాన్ని అమెరికాకు ఎగుమతి చేయకుండా నిషేధించింది (ఈ యాంటిమోనీని వివిధ "భద్రతా" సంబంధిత కార్యకలాపాలలో వినియోగిస్తారు.). దాని వలన అమెరికాలో యాంటిమోనీ ధర విపరీతంగా పెరిగింది. ఇటీవల తాము అమెరికా నుండి ముడిచమురు కొనుగోలును మొత్తంగా ఆపేస్తున్నామని చైనా ప్రకటించింది. ఇది అమెరికాకు పెద్ద దెబ్బ. ఇప్పటికే అమెరికన్ చమురు దిగుమతులను చైనా తగ్గించుకుంటూ వస్తోంది. 2023లో 15.06 కోట్ల బ్యారెళ్ళ ముడిచమురును దిగుమతి చేసుకుంటే దానిని 2024లో 8.19 కోట్ల బ్యారెళ్ళకు తగ్గించుకుంది. అంటే 46 శాతం తగ్గింది. అమెరికా నుండి ముడిచమురును కొనుగోలు చేసే దేశాలలో రెండవ అతి పెద్ద కొనుగోలుదారుగా ఉండిన చైనా ఇప్పుడు ఆరవ స్థానానికి తగ్గింది. ఇప్పుడు పూర్తిగా ఆ దిగుమతులను అమెరికా నుండి నిలిపివేయబోతోంది.

ట్రంప్ హయాంలో అమెరికా ప్రపంచంలోనే అతి పెద్ద ముడి చమురు ఉత్పత్తిదారుగా, ఎగుమతిదారుగా తయారైంది. రష్యా నుండి యూరోపియన్ దేశాలు సహజ వాయువును దిగుమతి చేసుకోడానికి నిర్మించిన 'నార్డ్ స్ట్రీమ్' గ్యాస్ పైప్ లైన్‌ను 2022లో పేల్చివేయడం వెనుక సిఐఎ హస్తం ఉందని అమెరికన్ పాత్రికేయుడు సైమోర్ హెర్ష్ బలంగా వాదిస్తున్నాడు. అలా పేల్చివేయడం ద్వారా యూరప్ దేశాలు రష్యా నుండి దిగుమతి చేసుకునే బదులు అమెరికా మీద ఆధారపడవలసి వస్తుందన్నదే అమెరికా వ్యూహం. ఆ తర్వాత వాస్తవంగా అదే జరిగింది. కాని ఇప్పుడు చైనా అమెరికా నుండి చమురు కొనుగోలును నిషేధిస్తే అమెరికా కొత్త కొనుగోలుదారులను వెతుక్కోవలసి వస్తుంది.

అమెరికా నుండి ముడి చమురు దిగుమతులను నిలిపి వేయాలని చైనా నిర్ణయించడం కేవలం ఒక తక్షణ వాణిజ్య ప్రతీకార చర్య మాత్రమే కాదు. అమెరికా మీద ఇంధన అవసరాల కోసం ఆధారపడే స్థితి నుండి బైటపడాలన్న ఆలోచన కూడా ఉంది. అలా ఆధారపడే స్థితి కొనసాగితే భవిష్యత్తులో అమెరికా ఎప్పుడైనా చైనాను బ్లాక్‌మెయిల్ చేసే అవకాశం ఉంటుంది.

అమెరికా నుండి వచ్చే ముడిచమురు దిగుమతులను నిలిపివేస్తే అప్పుడు చైనా ఇంధన అవసరాలు ఎలా తీరుతాయి? దీనిని పరిష్కరించడానికి రష్యా నుండి, ఇరాన్ నుండి, వెనిజులా నుండి ముడి చమురు దిగుమతులను పెంచుకోవాలని చైనా నిర్ణయించింది. ఈ మూడు దేశాలూ అమెరికా దాడులకు లక్ష్యంగా ఉన్న దేశాలే. అవన్నీ అమెరికా ఆంక్షలను ఎదుర్కొంటున్నాయి. ఆంక్షల కారణంగా ఆ దేశాల నుండి ఎగుమతి అయ్యే ముడిచమురు ప్రస్తుతానికి చౌకగా దొరుకుతోంది. రష్యా నుండి ముడి చమురు కొనుగోలును పెంచితే అటు అమెరికా మీద ఆధారపడడమూ తగ్గుతుంది, ఇటు చౌకగా చమరు కూడా లభిస్తుంది. ఇది రెండు విధాలా చైనాకు ప్రయోజనకరమే. దానికి భిన్నంగా ట్రంప్ యూరప్ మార్కెట్‌ను చేజిక్కించుకుని సాధించిన "విజయానికి" బదులు చైనా మార్కెట్‌ను కోల్పోయాడు. దానితోబాటు చైనాను ఒత్తిడి చేయగల శక్తి కూడా తగ్గిపోయింది. చైనా అనుసరిస్తున్న ఈ వైఖరి పట్ల ట్రంప్ చాలా ఆగ్రహంతో ఉన్నాడు. చైనా అమెరికాతో వాణిజ్య యుద్ధానికి దిగుతోందని ఆరోపిస్తున్నాడు. ఐతే, అమెరికాయే ఈ వాణిజ్య యుద్ధాన్ని ప్రారంభించింది అన్నది వాస్తవం. దానికి ప్రతిస్పందనగా చైనా రక్షణాత్మక చర్యలు చేపట్టింది. ఇంతకాలమూ నిస్సహాయంగా ఉండే బడుగు దేశాలను బెదరగొట్టడానికి, వాటిని తనకు అనుగుణంగా లొంగదీసుకోడానికి అమెరికా అనుసరిస్తున్న ఆంక్షల వ్యూహానికి భిన్నమైన దిశగా అంతర్జాతీయ వాణిజ్య ఒప్పందాలు ఇప్పుడు మొదలయ్యాయి. ఇవి అమెరికన్ సామ్రాజ్యవాద ఆధిపత్యాన్ని బలహీనపరుస్తాయి. చాలా పరిమితమైన, వేళ్ళ మీద లెక్కించగల సంఖ్యలో ఉండే దేశాల మీద ఆంక్షలు విధించినంతకాలమూ ఆ ఆంక్షలు చాలా బలంగా ప్రభావం చూపగలిగాయి. ఆ దేశాలను లొంగదీసుకోడానికి తోడ్పడ్డాయి. కాని ఎప్పుడైతే అమెరికా ఆంక్షలకు గురయ్యే దేశాల సంఖ్య బాగా పెరిగిపోయిందో, అప్పుడు ఆ విధంగా ఆంక్షలకు గురైన దేశాల నడుమ ప్రత్యామ్నాయ వాణిజ్య ఏర్పాట్లకు ప్రాతిపదిక ఏర్పడింది. ప్రపంచంలోని దేశాలలో మూడవ వంతు దేశాలు గనుక అమెరికన్ ఆంక్షలకు గురైతే ఆ దేశాలు తమ నడుమ కుదుర్చుకునే ప్రత్యామ్నాయ ఒప్పందాలు అమెరికన్ ఆధిపత్యాన్ని కుదిపివేయగలుగుతాయి. ఈ పరిణామాల ప్రభావం అమెరికన్ డాలర్ మీద కూడా పడుతుంది. చైనా చమురు దిగుమతి చేసుకోబోయే ప్రధాన దేశాలలో రష్యా, ఇరాన్ ఇప్పటికే బ్రిక్స్ కూటమిలో ఉన్నాయి. ఇక మూడో దేశం వెనిజులా కూడా ఆ కూటమిలో చేరడానికి తయారుగా ఉంది. అంటే బ్రిక్స్ భాగస్వామ్య దేశాల నడుమ వాణిజ్యం పెరుగుతుంది అన్నమాట. ఈ వాణిజ్యం డాలర్ మాధ్యమంలో జరగవలసిన అవసరం ఏమీ లేదు. ఇప్పటికి ఇంకా ఒక ప్రత్యామ్నాయ కరెన్సీ ఏది అన్న విషయంలో ఒక నిర్ణయం ఏదీ జరగలేదు. కాని బ్రిక్స్ దేశాల నడుమ జరిగే వాణిజ్యంలో డాలర్‌కు ఏ పెత్తనమూ ఉండదు అన్నది మాత్రం స్పష్టం. ఇటీవల కజన్‌లో జరిగిన బ్రిక్స్ దేశాల శిఖరాగ్ర సమావేశపు సందేశం ఇదే. చమురు దిగుమతికి ప్రత్యామ్నాయాన్ని ఏర్పాటు చేసుకున్న క్రమంలో నుంచే డాలర్‌కు ప్రత్యామ్నాయాన్ని ఏర్పాటు చేసుకునే క్రమం కూడా మొదలౌతుంది. అమాంతంగా ఒక్కసారి డాలర్ పెత్తనం అదృశ్యం అయిపోదు. కాని దాని ఆధిపత్యం దెబ్బ తినే దిశగా పరిణామాలు మొదలయ్యాయని ఖచ్చితంగా చెప్పవచ్చు. ఇది సామ్రాజ్యవాద పెత్తనం నుండి విముక్తి పొందేందుకు అవకాశాలను పెంచే పరిణామం అని చెప్పవచ్చు. మూడవ ప్రపంచ దేశాలను తన గుప్పెట్లో ఇరికించుకున్న నయా ఉదారవాద వ్యవస్థ ఇంక ముందుకు పోగలిగిన పరిస్థితి లేదు. దాని ముందు దారి మూసుకుపోయింది. దాని ఫలితంగా శ్రామిక ప్రజలు అనుభవించే కష్టాలు మిక్కుటమౌతున్నాయి. ఈ నయా ఉదారవాద వ్యవస్థ చట్రం పరిధి లోపటే ప్రస్తుత సంక్షోభానికి పరిష్కారం అనేది లభించదు అన్నది స్పష్టం. ఐతే, ఈ చట్రాన్ని బద్దలుగొట్టుకుని బైటపడే క్రమం కూడా కష్టాల మయమే. నయా ఉదారవాద విధానాల వలన ప్రస్తుతం ఎక్కువగా ఎవరు బాధితులుగా ఉన్నారో వారే ఆ చట్రం నుండి బైట పడే క్రమంలో కూడా ఎక్కువ బాధలను ఎదుర్కోవలసి వస్తుంది. ఉదాహరణకు: ఏ మూడవ ప్రపంచ దేశమైనా నయా ఉదారవాద చట్రాన్నుంచి బైటపడి ప్రజలకు అనుకూలంగా ఆర్థిక వ్యవస్థను నిర్వహించాలని నిర్ణయించిందనుకుందాం. అప్పుడు ఆ దేశంలోని పెట్టుబడులు వెంటనే బైటకు తరలిపోతాయి. అలా పెట్టుబడులు బైటకు తరలిపోకుండా ఆంక్షలు విధించారనుకుందాం. అప్పుడు బైట నుండి ఆ దేశానికి వచ్చే పెట్టుబడుల ప్రవాహం నిలిచిపోతుంది. అనతి కాలంలోనే ఆ దేశపు వాణిజ్య లోటు పెరిగిపోతుంది. అలా జరగకుండా ఉండాలంటే ఆ దేశం ఎగుమతుల, దిగుమతుల మీద కూడా నియంత్రణ విధించాలి. దానివలన దేశంలో ప్రజలకు కావలసిన వస్తువులకు కొరత ఏర్పడుతుంది. వాటి ధరలు పెరుగుతాయి. అప్పుడు ప్రజల కొనుగోలు శక్తి తగ్గుతుంది. నయా ఉదారవాద చట్రం నుండి బైట పడడానికి ఒక దేశం చేసే ప్రయత్నాలు ఆ మార్పు జరిగే క్రమంలో ప్రజలను ఈ మాదిరిగా కష్టాలకు గురి చేస్తాయి. ఐతే, డాలర్‌కు ప్రత్యామ్నాయంగా ఏదైనా ఏర్పాటు గనుక జరిగితే ఈ కష్టాలు చాలా మేరకు తగ్గిపోతాయి. ముఖ్యంగా ఆ యా దేశాల నడుమ జరిగే ద్వైపాక్షిక వ్యాపార ఒప్పందాలు ఇందుకు దోహదం చేస్తాయి. సోవియట్ యూనియన్ ఉనికిలో ఉన్న కాలంలో చాలా దేశాలతో అది ఇటువంటి ఒప్పందాలను కుదుర్చుకునేది. ఆ ఒప్పందాలు ఉభయ దేశాలకూ ప్రయోజనకరంగా ఉండేవి. ఇప్పుడు అటువంటి ఒప్పందాలకు, నయా ఉదారవాద చట్రాన్ని బద్దలుగొట్టుకుని బైట పడడానికి అవకాశాలు పెరుగుతున్నాయి. చైనా తన ముడిచమురు దిగుమతుల కోసం చేసుకుంటున్న ప్రత్యామ్నాయ ఏర్పాట్లు అటువంటి అవకాశాల పెరుగుదలకు సంకేతం.

# అంతరిక్షంలో భారత్ మరో విజయం

గత ఏడాది డిసెంబర్ 30న ప్రారంభించిన స్పేస్ డాకింగ్ ఎక్స్‌పెరిమెంట్ (స్పేడెక్స్) మిషన్‌ను 2025 జనవరి 16న భారత్ విజయవంతంగా పూర్తి చేసి చారిత్రాత్మక విజయాన్ని సాధించింది. దీంతో అంతరిక్షంలో రెండు ఉపగ్రహాలను కలిపే డాకింగ్ ప్రక్రియను చేపట్టగల అమెరికా, రష్యా, చైనాల తర్వాత దేశాల సరసన చేరింది. ఈ విజయంతో ప్రపంచంలో ఈ సాంకేతిక విజయాన్ని సాధించిన నాలుగో దేశంగా భారత్ అవతరించింది. అంతరిక్ష చరిత్రలో భారత్ తన పేరును లిఖించుకుంది. 'డాకింగ్‌లో ఇస్రో చేపట్టిన స్పాడెక్స్ మిషన్ విజయం సాధించి చరిత్ర సృష్టించింది. ఈ క్షణాన్ని చూడటం మాకు గర్వంగా ఉంది' అని ఇస్రో పేర్కొంది. ఈ సాంకేతిక పురోగతి అంతరిక్ష రంగంలో భారతదేశ పురోగతిని నొక్కిచెప్పడమే కాకుండా మరింత సంక్లిష్టమైన మిషన్లకు కొత్త అవకాశాలను తెరుస్తుంది. ప్రపంచ అంతరిక్ష సమాజంలో కీలక పాత్ర పోషిస్తున్న దేశస్థానాన్ని బలోపేతం చేస్తుంది. స్పాడెక్స్ స్వదేశీ ఆవిష్కరణలలో భారతదేశం పురోగతికి నిదర్శనం. ఇది ప్రపంచ అంతరిక్ష పటంలో తన స్థానాన్ని మరింత బలోపేతం చేసింది.

అంతరిక్షంలో 'డాకింగ్' అనే పదం రెండు అంతరిక్ష వస్తువులు (అంతరిక్ష నౌక లేదా ఉపగ్రహాలు వంటివి) కలిసి ఒక నిర్దిష్ట ప్రయోజనం కోసం చేరే ప్రక్రియను సూచిస్తుంది. సరళంగా చెప్పాలంటే రెండు అంతరిక్ష వాహనాలు స్వయంచాలకంగా కనెక్ట్ అయినప్పుడు స్పేస్ డాకింగ్ జరుగుతుంది. ఇది భవిష్యత్ అంతరిక్ష యాత్రలకు కీలకం. ఈ మిషన్ భారతదేశ అంతరిక్ష సామర్థ్యాలలో గణనీయమైన పురోగతిని సూచిస్తుంది. భవిష్యత్తులో మరింత సంక్లిష్టమైన, ప్రతిష్ఠాత్మక అంతరిక్ష ప్రయత్నాలకు ఇస్రోను నిలబెట్టింది. స్పేస్ డాకింగ్ టెక్నాలజీలో స్పాడెక్స్ భారత్‌ను గ్లోబల్ లీడర్‌గా నిలబెడుతుంది. అంతరిక్షంలో పెద్ద నిర్మాణాలను అసెంబ్లింగ్ చేయాల్సిన భవిష్యత్ స్పేస్ మిషన్‌లకు ఇది చాలా అవసరం. ఇందులో స్పేస్ స్టేషన్‌లను నిర్మించడం లేదా భారీ పేలోడ్ మిషన్‌లను నిర్వహించడం వంటివి ఉంటాయి. చంద్రుని అన్వేషణ, అంతరిక్ష కేంద్రాల నిర్వహణ వంటి రాబోయే అంతరిక్ష యాత్రలకు స్పేస్ డాకింగ్ ఒక కీలకమైన అవసరం. ఈ మిషన్‌ను విజయవంతంగా నిర్వహించడం ద్వారా ఇస్రో అటానమస్ డాకింగ్‌కు పునాది వేస్తోంది.

చంద్రయాన్ 4 వంటి భవిష్యత్ మిషన్లకు ఇది కీలకమైన సామర్థ్యం. గగన్ యాన్ మిషన్, చంద్రుడిపైకి భారతీయ వ్యోమగామిని పంపడం, భారత్ అంతరిక్ష స్పేస్ స్టేషన్ ఏర్పాటు వంటి భారతదేశ ప్రతిష్ఠాత్మక అంతరిక్ష లక్ష్యాలకు మద్దతు ఇవ్వడంలో స్పాడెక్స్ మిషన్ కీలకపాత్ర పోషిస్తుంది. చంద్ర యాత్రలను చేపట్టడం, అక్కడి నుండి నమూనాలను తిరిగి తీసుకురావడం, ఇండియన్ స్పేస్ స్టేషన్ (బిఎఎస్)ను అభివృద్ధి చేయడం వంటి భారతదేశం భవిష్యత్తు ప్రతిష్ఠాత్మక అంతరిక్ష ప్రణాళికలకు ఈ మిషన్ కీలకం. రెండు చిన్న వ్యోమనౌకలను ఉపయోగించి వాటిని సమీకరించడం, డాకింగ్ టెక్నాలజీని అభివృద్ధి చేయడం, ప్రదర్శించడం. డాక్ చేయబడ్డ స్థితిలో కంట్రోల్‌ని డిస్ ప్లే చేయడం. టార్గెట్ చేయబడ్డ స్పేస్ క్రాఫ్ట్ జీవిత కాలాన్ని పొడిగించే సామర్థ్యాన్ని ప్రదర్శించడం. డాక్ చేసిన వ్యోమనౌకల మధ్య విద్యుత్ శక్తి బదిలీని పరీక్షించడం లాంటి లక్ష్యాలను కలిగి ఉంది. స్పాడెక్స్ అనేది పిఎస్ఎల్వి ప్రయోగం ద్వారా ప్రయోగించిన రెండు చిన్న వ్యోమనౌకల అంతరిక్షంలో డాకింగ్‌ను ప్రదర్శించడానికి రూపొందించిన తక్కువ ఖర్చుతో కూడిన సాంకేతిక ప్రదర్శన మిషన్. పోలార్ శాటిలైట్ లాంచ్ వెహికల్ (పిఎస్ఎల్వి) -సి60 (స్పేస్ డాకింగ్ ఎక్స్‌పీరిమెంట్) స్పాడెక్స్‌ను శ్రీహరికోటలోని సతీష్ ధావన్ స్పేస్ సెంటర్ నుంచి 2024 డిసెంబర్ 30న ఇస్రో ప్రయోగించింది. వ్యోమనౌకను విజయవంతంగా ప్రయోగించడంతో మిషన్ ప్రారంభమైంది. ఉపగ్రహ సేవలు, అంతరిక్ష కేంద్రం కార్యకలాపాలు, గ్రహాంతర అన్వేషణ వంటి కీలకమైన సామర్థ్యం ఉన్న వ్యోమనౌకలు లేదా ఉపగ్రహాలను డాకింగ్, అన్‌డాకింగ్ చేయడంలో భారతదేశం సాంకేతిక నైపుణ్యాన్ని ప్రదర్శించడం ఈ అపూర్వ మిషన్ లక్ష్యం. డాకింగ్ ప్రక్రియను అత్యంత కచ్చితత్వంతో నిర్వహించారు. ఈ వ్యోమనౌక 15 మీటర్ల దూరం నుంచి 3 మీటర్ల దూరం వరకు నిరంతరాయంగా కలిసి కచ్చితత్వంతో డాకింగ్ ప్రారంభించి స్పేస్ క్రాఫ్ట్‌ను విజయవంతంగా ప్రవేశపెట్టింది. దీని తరువాత ఉపసంహరణ సజావుగా పూర్తయింది. తరువాత స్థిరత్వం కోసం దృఢత్వం జరిగింది. డాకింగ్ అనంతరం రెండు ఉపగ్రహాలను ఒకే వస్తువుగా సమీకృత నియంత్రణను విజయవంతంగా సాధించి భారత సాంకేతిక నైపుణ్యాన్ని చాటింది. రానున్న రోజుల్లో ఈ వ్యవస్థను మరింత పరీక్షించడానికి శాటిలైట్ సెపరేషన్ క్యాంపెయిన్, పవర్ ట్రాన్స్‌ఫర్ పరీక్షలను నిర్వహించనున్నారు. స్పాడెక్స్ ఉపగ్రహాలలో ఒకటి 15 మీటర్ల వద్ద స్థానాన్ని కలిగి ఉంది. స్పాడెక్స్ మిషన్‌లో రెండు చిన్నఉపగ్రహాలు ఉన్నాయి. అవి ఒకటి సిడిఎక్స్ 01. ఇది ఛేజర్. రెండు ఎస్‌డిఎక్స్ 02 ఇది లక్ష్యం. ఒక్కొక్కటి 220 కిలోల బరువు ఉంటాయి. ఏదైనా వ్యోమనౌక డాకింగ్ సమయంలో ఛేజర్లుగా (క్రియాశీల వ్యోమనౌక) పనిచేయగలదు. సోలార్ ప్యానెల్స్, లిథియం అయాన్ బ్యాటరీలు, పటిష్ఠమైన పవర్ మేనేజ్‌మెంట్ సిస్టం ఉన్నాయి. యాటిట్యూడ్ అండ్ ఆర్బిట్ కంట్రోల్ సిస్టమ్ (ఎఒసిఎస్)లో స్టార్ సెన్సర్లు, సన్ సెన్సార్లు, మాగ్నెటోమీటర్లు, రియాక్షన్ వీల్స్, మాగ్నెటిక్ టార్కర్లు, థ్రస్టర్లు వంటి యాక్చువేటర్లు ఉంటాయి. ఉపగ్రహ కక్ష్యలో డాకింగ్ ప్రక్రియను ప్రదర్శించడానికి అనేక సంక్లిష్ట ప్రక్రియలు ఉన్నాయి. డాకింగ్ తర్వాత రెండు ఉపగ్రహాలు ఒకే స్పేస్ క్రాఫ్ట్‌గా పనిచేస్తాయి. డాకింగ్ విజయాన్ని ధ్రువీకరించడానికి విద్యుత్ శక్తి ఒక ఉపగ్రహం నుండి మరొక ఉపగ్రహానికి బదిలీ చేయబడుతుంది. విజయవంతంగా డాకింగ్, అన్ డాకింగ్ తర్వాత స్పేస్ క్రాఫ్ట్‌ను వేరు చేసి అప్లికేషన్ మిషన్‌లకు ఉపయోగిస్తారు. అన్ డాకింగ్ సమయంలో వ్యోమనౌకను వేరు చేయడం ద్వారా వారి ప్రైవేట్ పేలోడ్ కార్యకలాపాలు ప్రారంభమవుతాయి. ఈ పేలోడ్లు అధిక రిజల్యూషన్ చిత్రాలు, సహజ వనరుల పర్యవేక్షణ, వృక్ష అధ్యయనాలు, కక్ష్య రేడియేషన్ పర్యావరణ కొలతలను అందిస్తాయి. డాకింగ్ మెకానిజం, నాలుగు కెమెరాలు, డాకింగ్ సెన్సార్లతో కూడిన సెట్. పవర్ ట్రాన్స్‌ఫర్ టెక్నాలజీ, స్వదేశీ స్వయంప్రతిపత్తితో డాకింగ్ సాంకేతికత, స్పేస్ క్రాఫ్టల మధ్య స్వయంప్రతిపత్త కమ్యూనికేషన్ కోసం ఇంటర్ శాటిలైట్ కమ్యూనికేషన్ లింక్ (ఐఎస్ఎల్), ఇతర వ్యోమనౌకల స్థితిని తెలుసుకోవడానికి ఇన్‌బిల్ట్ ఇంటెలిజెన్స్‌తో జతచేయబడింది. ఇతర వ్యోమనౌకల సాపేక్ష స్థానం, వేగాన్ని నిర్ణయించడానికి జిఎన్ఎస్ఎస్ ఆధారిత రిలేటివ్ ఆర్బిట్ డెసిషన్ అండ్ ప్రొపరేషన్ (ఆర్ఓడిపి) ప్రాసెసర్ ఉంది. హార్డ్ వేర్, సాఫ్ట్ వేర్ డిజైన్ వాలిడేషన్ టెస్టింగ్ రెండింటికీ సిమ్యులేషన్ టెస్ట్ బెడ్స్ ఉన్నాయి.

# పరుగు పెడుతున్న పసిడి ధర.. పసిడి ప్రియులకు ఇక కన్నీళ్లేనా!



డొనాల్డ్ ట్రంప్ అమెరికా అధ్యక్ష బాధ్యతలు చేపట్టాక పసిడి ధర తగ్గుతుందని భావించారు. కానీ సీన్ రివర్స్ అయ్యింది. ఆగేదే లే అంటూ పరుగులు పెడుతోంది బంగారం ధర. ప్రస్తుతానికి 82వేల రూపాయలు దాటేసింది. ఇది ఇంతటితో ఆగుతుందా? లక్షమార్క్‌ను దాటేయడం ఖాయమేనా? మధ్యతరగతి ప్రజలు పసిడి కొనడం ఇక కలేనా? అసలు గోల్డ్ రేట్లు అమాంతం పెరగడానికి కారణాలేంటి?ఈ ఏడాది ప్రారంభం నుంచి పసిడి ధరలు బ్రేకు లేకుండా పెరుగుతూనే ఉన్నాయి. ఈ క్రమంలో మకర సంక్రాంతి దగ్గరపడిన బంగారం ధర భారీగా పెరుగుతోంది. హైదారాబాద్‌లో 24 క్యారెట్ల బంగారం 82వేల రూపాయల మార్క్ దాటేసింది. ఇప్పటి వరకు స్థిరంగా ఉన్న బంగారం ధర ఒక్కసారిగా పెరిగిపోయింది. అయితే పసిడి ధర పెరగడానికి చాలా కారణాలు కనిపిస్తున్నాయి. డొనాల్డ్ ట్రంప్ అమెరికా అధ్యక్ష బాధ్యతలు చేపట్టాక పసిడి ధర తగ్గుతుందని భావించారు. కానీ సీన్ రివర్స్ అయ్యింది.ట్రంప్ వచ్చి రాగానే పాలసీలు మార్చడంతో గ్లోబల్ ఇన్వెస్టర్లలో గందరగోళం నెలకొంది. స్టాక్‌మార్కెట్‌లో తమ పెట్టుబడులను వెనక్కి తీసుకుంటున్నారు. ఆ మొత్తాన్ని బంగారం కొనుగోళ్ల వైపు మళ్లిస్తున్నారు. భారత రిజర్వ్ బ్యాంక్ తోపాటు ప్రపంచవ్యాప్తంగా ఉన్న సెంట్రల్ బ్యాంక్‌లు విపరీతంగా బంగారాన్ని కొనుగోలు చేస్తున్నాయి. ఇది కూడా బంగారం ధరలు పెరగడానికి కారణంగా కనిపిస్తున్నాయి. యుద్ధ భయాలు కూడా గోల్డ్ రేట్లపై ప్రభావం చూపిస్తున్నాయి. చాలామంది స్టాక్‌మార్కెట్‌లు అంత సేఫ్ కాదన్న అంచనాతో ఉన్నారు. దీంతో బంగారంపైనే భారీగా ఇన్వెస్ట్ చేస్తున్నారు. ఫైనల్‌గా పసిడి ధర ఆల్ టైమ్ రికార్డ్ వైపుగా దూసుకెళ్తోంది. అతి త్వరలో లక్ష రూపాయల మార్క్‌ను టచ్ చేయడం ఖాయమన్న అంచనాలు ఉన్నాయి.అంతర్జాతీయ మార్కెట్లో గోల్డ్ రేట్లు భారీగా పెరుగుతున్నాయి. ఈ క్రమంలో దేశీయ గోల్డ్ రేట్లు ఇంకా పెరుగుతాయా? బడ్జెట్లో ఎలాంటి నిర్ణయాలు ఉండే అవకాశం ఉంది? ఫిబ్రవరి 1 తర్వాత బంగారం పయనం ఎటు అన్న చర్చ జోరందుకుంది. బంగారం ధరలు కట్టడి చేసేందుకు ఫిబ్రవరి 1న ప్రవేశపెట్టే వార్షిక బడ్జెట్‌లో కీలక నిర్ణయాలు తీసుకోవాలని సగటు పసడి ప్రియులు కోరుతున్నారు. గతేడాది జులైలో ప్రవేశపెట్టిన బడ్జెట్‌లో బంగారం దిగుమతులపై కస్టమ్స్ డ్యూటీని 15 శాతం నుంచి 6 శాతానికి తగ్గించారు. దీంతో గోల్డ్ రేట్లు ఒక్కసారిగా దిగి వచ్చాయి. మళ్లీ బడ్జెట్ ప్రవేశపెట్టే సమయం వచ్చేసింది. ఈ క్రమంలో మరోసారి సుంకాలు తగ్గించి బంగారం ధరల పెరుగుదలను కట్టడి చేయాలని ఆశిస్తున్నారు.జులై, 2024లో బంగారం దిగుమతులపై సుంకాలు తగ్గిచడంతో ఆ తర్వాతి నెల ఆగస్టు 2024లో బంగారం దిగుమతులు 104 శాతం పెరిగాయి. అదే సమయంలో భారత్ నుంచి నగలు, రత్నాల ఎగుమతులు 23శాతానికి పడిపోయాయి. కస్టమ్స్ డ్యూటీ తగ్గించడంతో బంగారం వినియోగం భారీగా పెరిగింది. అది దేశ వాణిజ్య లోటును భారీగా పెంచింది. ఈ అసమానతలను తగ్గించేందుకు కేంద్రం మళ్లీ బంగారం దిగుమతులపై కస్టమ్స్ డ్యూటీ పెంచాలనే ఆలోచనలో ఉన్నట్లు తెలుస్తోంది. ఫిబ్రవరి 1, 2025 రోజున ప్రవేశపెట్టే బడ్జెట్‌లో దీనిపై ప్రకటన చేసే అవకాశం ఉందని బులియన్ మార్కెట్ వర్గాలు భావిస్తున్నాయి. అదే జరిగితే దేశీయంగా బంగారం ధరలకు రెక్కలు రానున్నాయి. ఫిబ్రవరి 1 తర్వాత గోల్డ్ రేటు సామాన్యులకు అందనంతగా పరుగులు పెట్టే సూచనలే కనిపిస్తున్నాయి.బంగారం రేట్లు పెరిగేందుకు కస్టమ్స్ డ్యూటీ పెంచడం ఒక్కటే కారణం కాదని నిపుణులు చెబుతున్నారు. బడ్జెట్‌లో ప్రభుత్వం సుంకాలు పెంచకపోయినా దేశీయంగా బంగారం ధరలు మరింత పెరిగే అవకాశాలు ఉన్నాయంటున్నారు. ఇందుకు యుద్ధ భయాలు, అంతర్జాతీయ మార్కెట్‌లో గోల్డ్ రేట్లు, అమెరికా కొత్త ప్రభుత్వ నిర్ణయాలు, డాలర్ విలువ లాంటి అంశాలు కారణమవుతాయని చెబుతున్నారు. ఫైనల్‌గా పసిడి ధర సామాన్యుడికి అందనంత దూరంలో ఉండటం ఖాయంగా కనిపిస్తోంది.మహా కుంభ్‌లో అదానీ కుటుంబం ఇస్కాన్‌లోని మహాప్రసాద సేవలో పాల్గొన్న తర్వాత లేటే హనుమాన్ ఆలయంలో ప్రార్థనలు చేసింది. ఇక్కడ రోజుకు లక్షకు పైగా ఉచిత భోజన పంపిణీకి అదానీ మద్దతు ఇస్తోంది. గోరఖ్‌పూర్‌లోని ప్రముఖ గీతా ప్రెస్ ముద్రించిన..అదానీ గ్రూప్ ఛైర్మన్ గౌతమ్ అదానీ కుమారుడు జీత్ వివాహం వచ్చే నెలలో జరగనుంది. జీత్ అదానీ 7 ఫిబ్రవరి 2025న దివా షాను వివాహం చేసుకోనున్నారు.

# వ్యాపారం

## స్టాక్‌మార్కెట్ కుదుపు.. తగ్గిపోయిన పొదుపు..

## సంక్షోభంలో భారత మార్కెట్..




సేవింగ్స్. ఎప్పుడో విన్నట్లుంది కదూ. దాన్ని మర్చిపోయి చాలా కాలమైంది కదూ. నెలాఖరుకి అప్పోసప్పో చేయాల్సిందే. క్రెడిట్ కార్డు బయటికి తీయాల్సిందే. ఇక సేవింగ్స్ ఎక్కడ? జేబుల్లో క్యాష్ సంగతి తర్వాత ఎటుచూసినా డేంజర్‌బెల్స్. స్టాక్ మార్కెట్ బేర్‌మంటోంది. రియల్ ఎస్టేట్ చూస్తే ఢమాల్. రూపాయి మారాంచేసే పాపాయిలా గుక్కపెట్టి ఏడుస్తోంది. ఇన్ని అపశకునాల మధ్య ఇక బంగారంమీద మీద పెట్టడానికి పెట్టుబడులు పుట్టేదెక్కడ? చావుకబురు చల్లగా చెబుతున్నా తెలుగురాష్ట్రాలే కాదు.. దేశమంతా ఇదే సీన్.%సునామీలా ముంచేస్తోంది ఆర్థిక సంక్షోభం. ట్రంప్ అడుగుపెట్టిన వేళావిశేషం.. భల్లూకపు కౌగిట్లో నలిగిపోతోంది మన మార్కెట్. రియల్‌ఎస్టేట్ ఈగలు తోలుకుంటోంది. బడ్జెట్ తర్వాత చూద్దామన్నట్లు కస్టమర్లు కూడా వెయిటింగ్. ఇక బంగారం రేటు భగ్గుమంటుంటే.. పెట్టుబడులు పెట్టేవారు లేక బులియన్ మార్కెట్ కూడా కళతప్పుతోంది. ఇక డాలర్‌తో పోలిస్తే రికార్డు స్థాయిలో క్షీణిస్తోంది మన రూపాయి. ఇన్ని ప్రతికూలతలుంటే అప్పుచేసయినా పప్పుకూడు తినాలనే మన సమాజంలో ఇక సేవింగ్స్‌కి ఛాన్స్ ఎక్కడుంది?మదుపరులను ఎడాపెడా వాయించేస్తోంది స్టాక్‌మార్కెట్. ఆ మధ్య వరుస సెషన్లలో రోజూ లక్షలకోట్ల నష్టాలు. 52వారాల్లో దాదాపు 86వేల గరిష్టస్థాయిని అందుకున్న సెన్సెక్స్ కొత్త సంవత్సరంలో 76వేల దరిదాపుల్లోకి వచ్చేసింది. అంటే ఆర్నెల్లలోనే 10వేల పాయింట్లు ఢమాల్. ట్రంప్ గద్దెనెక్కిన మర్నాడు ఏడునెలల కనిష్ఠానికి పడిపోయింది సెన్సెక్స్. ఏడున్నర లక్షల కోట్ల మదుపరుల సంపద మటాష్. అమెరికా సుంకాల భయానికి తోడు నెగిటివ్ ట్రెండ్‌తో స్టాక్‌మార్కెట్‌లో ఎటుచూసినా హాహాకారాలు. ఈ ఊచకోత బుధవారం కూడా కొనసాగుతుందనుకుంటే గుడ్డిలో మెల్లలా చివర్లో కాస్త కుదుటపడింది.మాయాజూదంలా మారిపోయింది మన స్టాక్‌మార్కెట్. చీమ చిటుక్కుమన్నా మార్కెట్‌లో భూకంపమొచ్చినట్లు ఊగిపోతోంది. ఆమధ్య కొత్త వైరస్ వార్తలొచ్చాయో లేదో కొన్నిరోజులు పడుతూనే ఉంది. కేవలం ఇండియాలోనేనా, మిగతా దేశాల్లో కూడా అలాగే ఉందా అంటే అమెరికా తప్ప అందరి పరిస్థితీ తుమ్మితే ఊడే ముక్కులాగే ఉంది. కొన్ని దేశాలను మాంద్యం భయం వెంటాడుతోంది. మిడిల్ ఈస్ట్‌లో జియోపాలిటిక్స్ ప్రమాదకరంగా మారాయి. ఈ భయాలన్నీ ప్రస్తుతం ఆసియా మార్కెట్లను దెబ్బతీస్తున్నాయి. ఈమధ్య జపాన్ నిక్కీ 225 ఇండెక్స్ ఏకంగా 13 శాతం క్రాష్ అయి ఏడ్నెల్ల కనిష్ఠానికి పడిపోయింది. తైవాన్, దక్షిణ కొరియా, ఆస్ట్రేలియా, హాంకాంగ్, షాంఘై అన్ని స్టాక్ మార్కెట్లకు ఇలాంటి అనుభవాలున్నాయి. మన మార్కెట్ రికవరీ అవుతుందా? మళ్లీ లాభాల బాట పడుతుందా అంటే కొందరు ఎస్ అంటున్నా.. మదుపరులకు ధైర్యం సరిపోవడంలేదు. జనవరిలో భారతీయ స్టాక్ మార్కెట్ల నుంచి విదేశీ పెట్టుబడిదారులు 44వేల396 కోట్లను ఉపసంహరించుకున్నారు. త్రైమాసిక ఫలితాలు కూడా మార్కెట్‌లో కుదుపులకు కారణమయ్యాయి. ఫారెన్ పోర్ట్‌ఫోలియో ఇన్వెస్టర్లు భారత ఈక్విటీల నుంచి పెట్టుబడులు వెనక్కి తీసుకుంటూనే ఉన్నారు. ఇప్పటికే 58 వేల కోట్లదాకా

# నిప్పులు చెరిగిన టీమిండియా బౌలర్లు.. స్వల్ప స్కోరుకే పరిమితమైన ఇంగ్లాండ్..




ఇండియా %జం% ఇంగ్లాండ్ తొలి 20లో భారత బౌలర్లు అద్భుత ప్రదర్శన చేశారు. అర్ష్‌దీప్ సింగ్ ఆరంభంలో రెండు కీలక వికెట్లు తీసి ఆధిపత్యం చూపాడు, వరుణ్ చక్రవర్తి జోరుగా బౌలింగ్ చేసి జోస్ బట్లర్, లివింగ్‌స్టోన్‌లను అవుట్ చేశాడు. ఇంగ్లాండ్ కేవలం 132 పరుగులకే ఆలౌట్ అవ్వగా, బట్లర్ 68 పరుగులతో ఒంటరి పోరాటం చేశాడు. భారత జట్టు లక్ష్యాన్ని సులభంగా ఛేదించే అవకాశాలు ఉన్నాయి.


ఈడెన్ గార్డెన్ లో జరుగుతున్న ఇండియా %జం% ఇంగ్లాండ్ తొలి %ు%20 లో మొదటి ఇన్నింగ్స్ ముగిసింది. 20 ఓవర్లలో ఇండియా ఇగ్లాండ్ ను 132 పరుగులకే కట్టడి చేసింది. సూర్యకుమార్ యాదవ్ టాస్ గెలిచి బౌలింగ్ ఎంచుకోవడం మ్యాచ్‌లో కీలక నిర్ణయమైంది. ఇంగ్లాండ్ ఇన్నింగ్స్ 132 పరుగులకే ఆలౌట్ అయ్యింది. రషీద్ 8 పరుగులతో నాటౌట్‌గా నిలిచాడు. ఇంగ్లాండ్ ఇన్నింగ్స్ లో జోస్ బట్లర్ తప్ప ఆ ఇన్నింగ్స్‌లో ఎవ్వరూ పెద్దగా రాణించలేదు. 44 బంతుల్లో 68 పరుగులతో బట్లర్ మాత్రమే ప్రభావం చూపించాడు. కెప్టెన్ బట్లర్, హ్యారీ బ్రూక్‌తో కలిసి ఓమోస్తరమైన భాగస్వామ్యం నెలకొల్పాడు. కాని బ్రూక్ అవుట్ అవడంతో ఇంగ్లాండ్ ఇన్నింగ్స్ లో క్రమం తప్పకుండా వికెట్లు పడ్డాయి. బ్రూక్ 17 పరుగులతో రెండో అత్యధిక స్కోరర్‌గా నిలిచాడు.

ఇంగ్లాండ్ వంటి ప్రమాదకరమైన జట్టును కేవలం 132 పరుగుల సాధారణ లక్ష్యానికి పరిమితం చేస్తూ భారత బౌలర్లు చక్కని ప్రదర్శన చేశారు. టాస్ గెలిచి సూర్యకుమార్ యాదవ్ బౌలింగ్ ఎంచుకోగా..అర్ష్‌దీప్ సింగ్ ఇంగ్లండ్ ఓపెనర్లు సాల్ట్, డకెట్ లను ప్రారంభంలోనే తొలగిస్తూ మ్యాచ్‌పై భారత ఆధిపత్యానికి పునాదులు వేశాడు. ఈ క్రమంలో, అతను %ు20×%లలో భారతదేశం తరఫున అత్యధిక వికెట్లు సాధించిన బౌలర్‌గా నిలిచాడు.అనంతరం, వరుణ్ చక్రవర్తి తన మ్యాజిక్ చూపించి, అదే ఓవర్లో బ్రూక్, లివింగ్‌స్టోన్‌లను క్లీన్ బౌల్డ్ చేశాడు. జోస్ బట్లర్ పోరాడుతూ అర్ధసెంచరీ చేశాడు, కానీ వరుణ్ తన స్పెల్‌లో మళ్ళీ వచ్చి ఇంగ్లాండ్ కెప్టెన్‌ను కూడా పెవిలియన్‌కు పంపాడు. అక్షర్ పటేల్ తన తొలి ఓవర్లో 15 పరుగులు ఇచ్చి ఖరీదైన బౌలింగ్ చేశాడు, కానీ తానూ బౌన్స్‌బ్యాక్ చేసి తన 4 ఓవర్లలో 22/2 గణాంకాలతో ముగించాడు.కెప్టెన్ జోస్ బట్లర్ తన ఫిఫ్టీతో ఇంగ్లండ్ ఆశలను సజీవంగా ఉంచాడు, అయితే వరుణ్ మరోసారి దాడికి ఎగబడుతూ బట్లర్‌ను అవుట్ చేసి కీలకమైన వికెట్ సాధించాడు. అక్షర్ పటేల్ తన మొదటి ఓవర్‌లో 15 పరుగులు ఇచ్చి ఖరీదైన ఆరంభం చేసినా, చివరికి తన 4 ఓవర్లలో 22/2తో మంచి ఫినిష్ చేశాడు. హార్దిక్ పాండ్య కూడా జాకబ్ ని అవుట్ చేసి తన ఖాతాలో ఒక వికెట్ చేర్చుకున్నాడు. హార్దిక్ వేసిన ఆఖరి ఓవర్‌లో ఇంగ్లండ్ ఇన్నింగ్స్ ముగిసింది, అయితే అతను జోఫ్రా ఆర్చర్‌ను 12 పరుగుల వద్ద తొలగించాడు. చివరి బంతికి మార్క్ వుడ్ (1) రనౌట్ అయ్యాడు.

మొత్తం చూస్తే, భారత జట్టు ప్రదర్శించిన బౌలింగ్ పూర్తిగా అద్భుతంగా నిలిచింది. ఇప్పుడు, ఈ లక్ష్యాన్ని సులభంగా ఛేదించే అవకాశాలను వారు పొందగలరు. చూడాలి మరి ఇండియా ఎలా చేసింగ్ చేస్తుందో.

# క్రీడలు

## వర్త్ వర్మ వర్త్.. కళ్లు చెదిరేలా పట్టాడు క్యాచ్.. వైజాగ్ కుర్రోడి ఎఫర్ట్ కి సలాం కొట్టాల్సిందే




భారత్-ఇంగ్లాండ్ తొలి టీ20లో నితీష్ కుమార్ రెడ్డి తన ఫీల్డింగ్‌తో మ్యాచ్‌ను మలుపుతిప్పాడు. బట్లర్ ఆడిన భారీ షాటును పట్టిన అద్భుత క్యాచ్‌తో పాటు, వరుణ్ చక్రవర్తి, అర్ష్‌దీప్ కలిసి ఇంగ్లాండ్‌ను 132 పరుగులకే పరిమితం చేశారు. బట్లర్ 68 పరుగులతో పోరాడినా, ఇతర బ్యాటర్లు విఫలమయ్యారు. భారత్ బౌలింగ్ ప్రభావంతో, స్వల్ప లక్ష్యాన్ని ఛేదించడానికి మార్గం తేలిక అవుతుందో చూడాలి.

%ఎఱనవశీ%: వర్త్ వర్మ వర్త్.. కళ్లు చెదిరేలా పట్టాడు క్యాచ్.. వైజాగ్ కుర్రోడి ఎఫర్ట్ కి సలాం కొట్టాల్సిందే

భారత్-ఇంగ్లండ్ మధ్య కోల్‌కతాలోని ఈడెన్ గార్డెన్స్‌లో జరిగిన తొలి టీ20లో భారత ఆల్‌రౌండర్ నితీష్ కుమార్ రెడ్డి తన అద్భుతమైన ఫీల్డింగ్‌తో మ్యాచ్‌కి కీలకమైన మలుపు తీసుకువచ్చాడు. రెండు అద్భుతమైన క్యాచ్‌లను పట్టుకుని, ఇంగ్లండ్ ఇన్నింగ్స్‌ను కుదిపేశాడు. ముఖ్యంగా, ఇంగ్లండ్ కెప్టెన్ జోస్ బట్లర్‌ను అవుట్ చేయడంలో నితీష్ రెడ్డి చూపించిన చాపల్యత భారత విజయంలో కీలకంగా మారింది. 17వ ఓవర్‌లో బట్లర్, భారత స్పిన్నర్ వరుణ్ చక్రవర్తిని ఎదుర్కొంటూ భారీ షాట్‌కు యత్నించగా, నితీష్ డీప్ స్క్వేర్ లెగ్ వద్ద డైవ్ చేసి అద్భుత క్యాచ్‌ను అందుకున్నాడు. ఈ క్షణం వరుణ్ చక్రవర్తి మ్యాచ్లో తన మూడో వికెట్‌ను సాధించడంలో సహాయపడింది.

ఇంతకుముందు కూడా, ఇంగ్లండ్ బ్యాటర్ ఫిల్ సాల్ట్, బెన్ డకెట్‌ను అర్ష్‌దీప్ సింగ్ చౌకగా పెవిలియన్‌కు పంపడంతో భారత బౌలింగ్ దాడి ప్రభావవంతంగా సాగింది. వరుణ్ చక్రవర్తి, అర్ష్‌దీప్ సింగ్, హార్దిక్ పాండ్యా, అక్షర్ పటేల్‌ల సమిష్టి బౌలింగ్ ప్రతిభతో ఇంగ్లండ్ 132 పరుగుల స్వల్ప స్కోరుకే ఆలౌటైంది. బట్లర్ మాత్రమే ఇంగ్లిష్ బ్యాటింగ్‌ను కొంత సమర్థంగా ముందుకు నడిపించాడు. 44 బంతుల్లో 68 పరుగులు సాధించి, తన ఇన్నింగ్స్‌ను 8 ఫోర్లు, 2 సిక్సర్లతో అదరగొట్టాడు.

తొలి ఇన్నింగ్స్‌లో బట్లర్ అర్ధశతకం సాధించినప్పటికీ, ఇతర ఇంగ్లాండ్ బ్యాటర్లు భారత బౌలింగ్ దాడికి ఎదురయ్యే మార్గం కనిపించలేదు. ముఖ్యంగా, నితీష్ రెడ్డి ఫీల్డింగ్‌తో అదరగొట్టాడు. అతను వరుణ్ చక్రవర్తి బౌలింగ్‌లో రెండుసార్లు కీలకమైన క్యాచ్‌లు పట్టి, ఇంగ్లండ్‌కు గట్టి దెబ్బ కొట్టాడు. ఒకసారి వరుణ్ బంతిని సిక్స్‌గా మలచిన కుడిచేతి బ్యాటర్, మరోసారి భారీ షాట్‌కి యత్నించగా, నితీష్ అత్యుత్తమ డైవింగ్ క్యాచ్‌తో అతడిని పెవిలియన్‌కు పంపించాడు.

సత్యమేవ జయతే



# బీటలు వారుతున్న కంచుకోట..

# దండకారణ్యంలో ఆఖరి మజిలీ..!

ఎన్నో ఆటుపోట్లను ఎదుర్కొని నిలబడింది మావోయిజం. రూపాంతరాలు చెందుతూ, ప్రాంతాలను, స్థావరాలను మార్చుకుంటూ చివరకు దండకారణ్యం చేరింది. అక్కడ బలమైన శక్తిగా ఉంది. పరిపాలన తమ కనుసన్నల్లో సాగేలా చూసుకుంది. పాలకులైనా.. పోలీసులైనా తమ మాట వినకుంటే సహించేది లేదన్న స్థాయికి వెళ్లింది. అలాంటి మావోయిజం ఇప్పుడు దండకారణ్యంలో ఏ స్థాయికి చేరింది? %భూస్వాములు, జమీందార్ల అరాచకాలు.. వారు చేయించిన వెట్టిచాకిరీ, అధికార మదం, అహంకారం, అణచివేత నుంచి పుట్టిందే నక్సలిజం. చారుమజుందార్ పిలుపుతో ఎంతోమంది రైతులు, యువకులు నక్సలిజం వైపు మళ్లారు. 1960, 1970ల్లో మావో సిద్ధాంతాలతో నక్సలిజం వైపు ఆకర్షితులైన వేలాది మంది యువకులు ఆయుధాలు పట్టారు. భూములు కాపాడుకోడానికి.. అస్థిత్వాన్ని నిలుపుకోడానికి, అణచివేతను ఎదుర్కోడానికి తూటాలు పేల్చారు. వేలాది మందిని చంపి.. జనంలో హీరోలయ్యే ప్రయత్నాలు చేశారు.వివిధ రాష్ట్ర ప్రభుత్వాలు, కేంద్రం కలిసి మావోయిస్టులను అణచివేయాలన్న ప్రయత్నాలు చేశాయి. ఇప్పటికీ చేస్తూనే ఉన్నాయి. రకరకాల వ్యూహాలతో అన్నలను తుదముట్టించాలని చూస్తున్నాయి. కాని దండకారణ్యం కాపాడుతోంది. మావోయిస్టులకు పెట్టని కోటగా మారిన అడవి.. వారికి ఊపిరిలూదుతోంది. ఇక అన్నల పని అయిపోయింది అనుకున్నప్పుడల్లా.. పచ్చని అడవే.. ఎర్ర జెండాలకు కోటగా మారి.. ఆశ్రయమిచ్చి పోషిస్తోంది. నాలుగు రాష్ట్రాల ప్రభుత్వాలకు తలనొప్పిగా మారిన మావోయిస్టులకు ఈ దండకారణ్యం కోటగా మారింది. దీని చారిత్రక, భౌగోళిక, సామాజిక పరిస్థితులేంటో తెలుసుకుందాం..!జానపదాలు, సామాజిక సమస్యలతో కూడిన పాటలు విని.. ఉద్యమానికి ఆకర్షితులైన వారు ఎంతోమంది ఉన్నారు. అడవుల్లో అన్నలతో కలిసి ఉద్యమంలో పాల్గొని హీరోలుగా మారాలని ఉవ్విళ్లూరిన యువత ఉంది. మావో రచనలు.. సాయుధ పోరాటాలు, విప్లవ గీతాలు ఇలా ఎన్నో ఫ్యాక్టర్స్ ఒకప్పటి యువతను తమవైపు ఆకర్షితమయ్యేలా చేశాయి. అందుకే మావోయిజం చాపకింద నీరులా పాకింది. 1970 నుంచి 2000 సంవత్సరం వరకు ఉవ్వెత్తున ఎగసింది. పశ్చిమ బెంగాల్, ఒడిషా, ఉమ్మడి మధ్యప్రదేశ్, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలను వణికించాయి. ఎంతలా అంటే.. నక్సలైట్లు హైదరాబాద్ వచ్చిమరీ గ్రేహౌండ్స్‌ని స్థాపించిన ఐపీఎస్ వ్యాస్‌ను అంతమొందించారు. అప్పుడు పీపుల్స్‌వార్‌లో ఉన్న గ్యాంగ్‌స్టర్ నయీం ఈ పనిచేసి హీరో అవ్వాలని చూశాడు. ఆతర్వాత జరిగిన పరిణామాల్లో పీపుల్స్ వార్ తుడిచిపెట్టుకుపోయింది. అది కాస్తా మావోయిస్టు పార్టీగా రూపాంతరం చెందింది.

నక్సలిజం అయినా.. మావోయిజం అయినా.. ఒకటే పంథా.. ప్రజాసమస్యలు తీర్చేందుకు రక్తపాతాన్ని సృష్టించారు. నాయకులను చంపారు, భూసాములు, ఆసాములను అంతమొందించారు, పోలీసులను మట్టుబెట్టారు. ఐఏఎస్, ఐపీఎస్‌లను సైతం ప్రాణాలు తీసే వరకు వదల్లేదు. ఇది ప్రజా ఉద్యమమా? తీవ్రవాదమా అన్నట్లుగా తయారైంది పరిస్థితి. కొందరు ప్రజలు కోసం పోరాడితే.. ఇంకొందరు తుపాకీ మీద మోజుతో అడవుల్లోకి వెళ్లారు. ఒకానొక సమయంలో మావోయిజం ప్రజలనే భయపెట్టింది.

ఎన్నికలు నిర్వహించాలంటే అటు అధికారులకు, పోటీ చేయాలంటే ఇటు ప్రజలకు తలనొప్పిలా మారింది. ఇలాంటి అవాంతరాల వల్ల ప్రభుత్వాలు మావోయిస్టుల ఏరివేతకు ఎన్నో ప్రయత్నాలు చేశాయి. ఐదు రాష్ట్రాల్లో పాతుకుపోయి ఉగ్రరూపంలో ఉన్న ఉద్యమాన్ని అణచివేసేందుకు చిత్తశుద్ధితో ముందడుగు వేశాయి. 2004లో అప్పటి సీఎంగా వైఎస్సార్ పదవి చేపట్టిన తర్వాత.. కేంద్రం, రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ ఉండడంతో మావోయిస్టులను అణచివేయడానికి మరిన్ని నిధులు రాబట్టగలిగారు. 2006లోనే 2వేల కోట్ల రూపాయలతో అత్యాధునిక ఆయుధాలు గ్రేహౌండ్స్‌కు ఇప్పించారు. అంతేకాదు ఆర్మీసాయం కూడా తీసుకునేందుకు అనుమతులు తెచ్చుకున్నారు. పలు ఆపరేషన్ల తర్వాత ఉమ్మడి ఏపీ నుంచి మావోయిస్టులు దాదాపు బోర్డర్ దాటి వెళ్లిపోయారు. కొన్ని ఏళ్ల ముందు ములుగు జిల్లాలో ఉన్న బొగత జలపాతం ప్రపంచానికి తెలుసా? అప్పట్లో ఈ జలపాతాన్ని కూడా మావోయిస్టులు డెన్‌గా వాడుకున్నారు. ఇప్పుడిప్పుడే జనాలు అక్కడకు వెళ్తున్నారు. అటు మధ్యప్రదేశ్, ఛత్తీస్‌గఢ్, ఒడిశా ప్రభుత్వాలు కూడా మావోయిస్టులను అణచివేస్తూ వస్తుండడంతో వారి బోర్డర్స్ అన్నీ కుదించుకుపోయాయి. కాని ఆ ఒక్క ప్రాంతం మాత్రం పెట్టని కోటగా మారింది. అదే దండకారణ్యం.సెంట్రల్ ఇండియాలో ఉన్న దండకారణ్యం అంటే.. మావోయిస్టులకు పెట్టని కోట. తెలంగాణ బోర్డర్‌లో ఉన్న గోదావరి నది నుంచి.. ఒడిశాలో ఉన్న మహానది వరకు.. ఏపీ-ఒడిశా బోర్డర్‌లో ఉన్న కొరాపుట్ నుంచి మధ్యప్రదేశ్‌లోని చంద్రపూర్ వరకు విస్తరించి ఉంది. నిజానికి ఈ ప్రాంతం మొత్తం గిరిజన జాతుల వారు నివసిస్తుంటారు. లంబాడీ, కోయ, గోండు, చెంచు, శంతల, సౌర, భూమిహార్, కొండ రెడ్లు ఇలా 32 జాతులకు చెందిన గిరిజనులు ఉన్నారు. వీరికి అడవే ఆధారం. ఇక్కడే వారి జీవనపోరాటం. అడవిని వదిలి బయటకు వెళ్లే పరిస్థితి లేదు. అయితే కొన్ని దశాబ్దాల క్రితం ఈ అడవులను చేజిక్కించుకునేందుకు ఎంతోమంది ప్రయత్నాలు చేశారు. దండకారణ్యంలో దొరికే సంపద కోసం గిరిజనులను పారదోలేందుకు స్కెచ్‌లు గీశారు. కాని మావోయిస్టులకు వారికి అండగా నిలిచారు. నిజంగా అండగా నిలిచారన్నదాని కంటే.. క్విడ్ ప్రో కో లాంటి ఒప్పందం జరిగిందనే చెప్పాలి. తాము బతకాలంటే గిరిజనుల అండ కావాలి. అటు గిరిజనులదీ అదే పరిస్థితి. దీంతో మీరు మాకు సహకరించండి.. మేము మీకు సహకరిస్తాం అన్నట్లుగా మారింది దండకారణ్యంలో పరిస్థితి.ఇక్కడ బొగ్గు, ఐరన్ ఓర్, మాంగనీస్, బాక్సైట్, రాగి, సీసం వంటి విలువైన ఖనిజ సంపద ఉంది. ఇక సారవంతమైన ప్రదేశాలు, నదులు, జలపాతాలు ఇలా అపారమైన ప్రకృతి సంపద కూడా ఉంది. వీటన్నింటికి కాపాడడానికి కాపరులుగా గిరిజనులు.. వారికి బాడీ గార్డులుగా మావోయిస్టులు నిలిచారు. పోలీసులు గ్రామాల్లోకి ప్రవేశించిన వారిని చిత్రహింసలు పెట్టినా





మావోయిస్టుల గురించి ఒక్క ముక్క కూడా బయటకు చెప్పేవారు కాదు. అలా అని పోలీసుల ఆగడాలకు చెక్ పెడతూ అడవిలో అన్నలు వివిధ మార్గాల్లో వారిని నిలువరించేవారు. తుపాకులు, మెషీన్‌గన్‌లు, గ్రెనేడ్‌లు, ల్యాండ్‌మైన్లు, క్లేమోర్ మైన్లు, రాకెట్‌లాంచర్లు ఇలా ఎన్నో ఆయుధాలను సమకూర్చుకుని.. దండకారణ్యాన్ని ఏలుతూ వచ్చారు.20 ఏళ్లుగా అబూజ్‌మఢ్ అడవులను ఏలుతూ వచ్చారు మావోయిస్టులు. మారణహోమాలను సృష్టించారు. పోలీసులు, జవాన్ల ప్రాణాలను తీశారు. గతంలో కేంద్రంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం మావోయిస్టుల ఏరివేతకు ఒకడుగు ముందుకు వేస్తే.. 11 ఏళ్లుగా అధికారంలో ఉన్న బీజేపీ ప్రభుత్వం రెండడుగులు ముందుకేసింది. దశాబ్దాల క్రితం సల్వాజుడుం ఫెయిల్యూర్ మోడల్‌గా మారడంతో.. కేంద్రం మరో ఎత్తు వేసింది. ఆపరేషన్ సమాధాన్‌తో ముందుకొచ్చింది. రాజ్‌నాథ్ సింగ్ హోంమంత్రిగా ఉన్నపుడు ఈ సమాధాన్‌ను లాంచ్ చేశారు. కాని మావోయిజాన్ని అంతమొందించలేకపోయారు. దీనికి కారణం మావోయిస్టులకు ఉన్న బలమైన నెట్‌వర్క్. దండకారణ్యంలో చీమ చిటుక్కుమన్నా వారికి తెలిసిపోతుంది. ఎక్కడ పోలీసుల అలికిడి ఉందో.. ఎటువైపు వెళ్తే సేఫ్‌గా బయటపడగలమో అణువణువూ వారికి తెలుసు.కొన్నేళ్ల క్రితం ఆంధ్రాఒరిస్సా బోర్డర్‌లో జరిగిన భారీ ఎన్‌కౌంటర్ తర్వాత అంతా అయిపోయిందనుకున్నారు. అగ్రనేతలంతా దొరికిపోయారనే భావించారు. కాని వారు స్పాట్ నుంచి చాకచక్యంగా తప్పించుకున్నారు. వారిలో మావోయిస్టు అగ్రనేతలు ఆర్కే, చలపతి, జగన్ ఉన్నారు. ఇలా పటిష్టమైన నెట్‌వర్క్ వల్లే వారు తప్పించుకోగలిగారు. గిరిజనులతో మమేకమై.. ఇన్‌ఫార్మర్లతో ఎప్పటికప్పుడు సమాచారం తెప్పించుకుంటూ ముందుకు వెళ్లారు మావోయిస్టులు.వారు ఎక్కడ ఎలాంటి బాంబులు అమర్చారో తెలియని పరిస్థితి ఉండేది. ఎక్కడ కాలు పెడితే మైన్లు పేలతాయో అర్థంకాని స్థితిలో పోలీసులు ఉండేవారు. అంతేకాదు.. తమ డంప్‌ను పదిలంగా ఉంచడానికి ఎన్నో అండర్‌గ్రౌండ్ టన్నెల్స్‌ను ఏర్పాటు చేసుకున్నారు. భారీగా ఆయుధాలను స్వయంగా తయారు చేసుకున్నారు. గతంలో పోలీస్ స్టేషన్ల మీద పడి ఆయుధాలు దొంగిలించే మావోయిస్టులు.. ఆతర్వాత స్వయంగా తయారు చేసుకుని ఆయుధాగారాన్ని పెంపొందించుకున్నారు. అలా దండకారణ్యంలో అడుగు పెడితే ప్రాణాలపై ఆశలు వదిలేసుకోడమే అన్న పరిస్థితికి వచ్చారు పోలీసులు.

అయితే మోదీ ప్రభుత్వం నెట్‌వర్క్‌లను కట్ చేయడానికి ఎన్నో ప్రయత్నాలు చేసింది. చట్టాలను మార్చింది. ఉపా చట్టంలో ఎన్నో సవరణలు తీసుకొచ్చి ఒక్కొక్కరిని వేరుచేస్తూ.. ఇన్‌ఫార్మర్లను తెంచేస్తూ పోయింది. ఆతర్వాత ఆపరేషన్ కగార్ పేరుతో మావోయిస్టులపై గ్రాండ్ స్కేల్‌లో ఎటాక్స్ చేపట్టింది. జిల్లా స్థాయిల్లో అధికారులను బలపర్చింది. కలెక్టర్లు, ఎస్పీలు, డీఎస్పీలు, సీఐ, ఎస్సైలతో సహా అందర్నీ మార్చేసింది. దీంతో గ్రౌండ్‌లో మరింత క్లియరెన్స్ దొరికింది. దూకుడుగా ఉండే అధికారులను నియమించడం వల్ల ఇన్‌స్టాంట్ ఎటాక్స్ చేయడానికి వీలుపడింది. ఇన్‌ఫార్మర్ వ్యవస్థను నాశనం చేయడమేకాదు.. తమ కోవర్టు వ్యవస్థను విస్తరించడం ద్వారా అన్నలకు ఎక్కడికక్కడ చెక్ పెడుతూపోయారు. 650 క్యాంపులతో నిఘావ్యవస్థ ఏర్పాటు చేసి 'ఆపరేషన్ కగార్'తో పైచేయి సాధిస్తూ వెళ్లారు. ఏడాది వ్యవధిలో 300 మంది మావోయిస్టులను అంతం చేశారు. దీని ద్వారా మిగిలిన వారికి తీవ్ర హెచ్చరికలు పంపుతున్నారు.20 ఏళ్లుగా అబూజ్‌మఢ్ కేంద్రంగా ఏకఛత్రాధిపత్యంగా దండకారణ్యాన్ని కంచుకోటగా మలచుకున్న మావోయిస్టులు ఇప్పుడు గడ్డు పరిస్థితులను ఎదుర్కొంటున్నారు. కేంద్ర కమిటీ సభ్యులు సైతం ప్రత్యక్ష ఎన్‌కౌంటర్లలో చనిపోతున్నారు. దండకారణ్యం, డీవీసీఎం కమిటీ సభ్యులదీ అదే పరిస్థితి. ఎండాకాలం వస్తే.. ఆకురాలిపోయి, బలగాల డ్రోన్ కెమెరాలకు చిక్కే ప్రమాదం.. టన్నెల్స్‌లోనూ ఉండలేని పరిస్థితి. ఈ నేపథ్యంలో ఎక్కడ తలదాచుకోవాలో తెలియని దుస్థితి..! లొంగిపోయిన నక్సలైట్లను పోలీసులు డీఆర్జీ పేరుతో బలగాలుగా మారుస్తూ.. మావోయిస్టులపై ఆయుధాలుగా మలచుకుంటున్నారు. వారు ఇచ్చే సమాచారంతో.. అడవుల్లో వారినే ముందుకు నడుపుతూ నక్సల్స్‌పై 'ఆపరేషన్ కగార్' పేరుతో వేట సాగిస్తున్నారు. బస్తర్‌లోని 7 జిల్లాల్లో సుమారు 8 వేల మంది డీఆర్జీ బలగాలను నియమించారు. వీరితోపాటు.. సీఆర్పీఎఫ్, కోబ్రా బలగాలతో దండకారణ్యంలో 650కి పైగా బేస్ క్యాంపులను ఏర్పాటు చేశారు. మావోయిస్టుల కదలికలపై సమాచారం వచ్చిందే తడవుగా.. ఈ క్యాంపుల నుంచి బలగాలు కూంబింగ్‌కు వెళుంటాయి. దీంతో ఇప్పుడు అబూజ్‌మఢ్ లాంటి నక్సల్స్ కంచుకోటల్లో బలగాలు పాగా వేస్తున్నాయి.

ఇలా గత ఏడాది ఆరంభం నుంచి 42 ఎన్‌కౌంటర్లు జరగ్గా.. 300 మందికి పైగా మావోయిస్టులు మృతిచెందారు. వీరిలో శంకర్రావు, సాగర్, నర్సింహారావు వంటి భారీ రివార్డులున్న నక్సలైట్లు కూడా ఉన్నారు. చలపతి ఇటీవలి ఎన్‌కౌంటర్‌లో చనిపోవడంతో మిగిలిన అగ్రనేతల్లో గుబులు మొదలైంది. మావోయిస్టు అగ్రనేత గణపతిపై రూ.2.52 కోట్ల రివార్డు ఉంది. మరో నేత కేశవరావు అలియాస్ బస్వరాజ్‌పై రూ.1.5 కోట్లు, గెరిల్లా యుద్ధ నిపుణుడు మాద్వి హిడ్మాపై రూ. కోటి రివార్డు ఉన్నట్లు పోలీసు రికార్డులు చెబుతున్నాయి.

మావోయిస్టుల కోట బీటలు వారుతోంది. ఇన్నాళ్లూ వారికి పెట్టనికోటగా ఉన్న ఛత్తీస్‌గఢ్‌లోని దండకారణ్యం.. క్రమంగా భద్రతా బలగాల అధీనంలోకి వస్తోంది. గత నాలుగు నెలల్లో ఈ ప్రాంతంలో మావోయిస్టు పార్టీకి వివిధ రూపాల్లో భారీ నష్టం వాటిల్లడమే ఇందుకు నిదర్శనం. నలువైపుల నుంచి చొచ్చుకొస్తున్న కేంద్ర, ఛత్తీస్‌గఢ్ రాష్ట్ర భద్రతా బలగాలు మావోయిస్టులకు కంటి మీద కునుకులేకుండా చేస్తుండగా.. ఈ విపత్తు నుంచి బయటపడే మార్గాల అన్వేషణలో కేంద్ర కమిటీ తలమునకలైందని తెలుస్తోంది.టెక్నాలజీ ముందు నిలవలేకపోతున్న మావోయిస్టు పార్టీఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించుకుంటూ భద్రతా బలగాలు వరుసపెట్టి దాడులు చేస్తున్నాయి. 14 మందితో కూడిన మావోయిస్టు పార్టీ కేంద్ర కమిటీలో ఎక్కువ మంది వృద్ధాప్య సమస్యలతో సతమతం అవుతున్నారు. భద్రతా బలగాలు ఇలానే చొచ్చుకు వస్తే.. కేంద్ర కమిటీ సభ్యులను తరలించడానికి సురక్షిత స్థావరాల కోసం మావోయిస్టులు వెదుకుతున్నట్లు తెలుస్తోంది. భద్రతా బలగాల సాంకేతిక పరిజ్ఞానం ముందు మావోయిస్టు పార్టీ తట్టుకొని నిలబడగలరా అనే ప్రశ్నలు ఉత్పన్నమవుతున్నాయి. శాంతి చర్చలు జరపాల్సిన చోట.. మారణహోమం చేయడం తగదన్న వాదనలు కూడా వస్తున్నాయి. బలగాలు వాడే సాంకేతిక పరిజ్ఞానం ఎలా ఉందంటే.. ఇటీవల ఎన్‌కౌంటర్లో మరణించిన చలపతి కథే ఇందుకు నిదర్శనం. మావోయిస్టు కేంద్ర కమిటీ సభ్యుడు కావడంతో, చలపతికి రక్షణగా ఎప్పుడూ ఎనిమిది నుంచి 10 మంది సెక్యూరిటీ ఉండేది. చాలాసార్లు ఈయన పోలీసుల దాడి నుంచి తప్పించుకున్నాడు. కానీ ఈసారి మాత్రం పక్కా సమాచారంతో భద్రతా బలగాలు మావోయిస్టులను చుట్టుముట్టి కాల్పులకు దిగడంతో చలపతి చనిపోయాడు. ఈ ఎన్‌కౌంటర్‌కు ఒక సెల్ఫీ కారణమైంది. తన భార్య అరుణతో గతంలో సెల్ఫీ దిగారు చలపతి. 2016 మేలో జరిగిన ఓ ఎన్‌కౌంటర్ తర్వాత ఒక ఫోన్ పోలీసులకు దొరికింది. టెక్నాలజీ సాయంతో సెల్ఫీ దిగిన లొకేషన్‌ను డీకోడ్ చేశారు. ఫోన్‌లో దొరికిన ఇన్‌ఫర్మేషన్‌తోపాటు.. ఫొటో దిగిన సమాచారం కూడా ఇందుకు తోడ్పడడంతో చలపతి అడ్డంగా దొరికిపోయారు.నిజానికి దండకారణ్యం మావోయిస్టులకు ఎన్నో ఇచ్చింది. ఆ అడవుల్లో వారికి తెలిసినన్ని దారులు ఎవరికీ తెలియవు. కాని బలగాలు అంతకు పై ఎత్తులు వేసి.. మావోయిస్టులను చుట్టుముట్టారు. ఇక వారికి చరమగీతం పాడడమే తరువాయి అంటోంది కేంద్రం.

## కుంభమేళాలో ఆకట్టుకుంటున్న బాహుబలి బాబా.. భీముడ్ని పోలిన రూపంతో



ప్రయాగ్‌రాజ్ కుంభమేళాకు భక్తుల తాకిడి కొనసాగుతోంది. సాధారణ భక్తజనంతో పాటు సాధు ,సంతువులతో అధ్యాత్మిక నగరి కిటకిలాడుతోంది. భారీగా తరలివస్తున్న భక్తులతో త్రివేణి సంగమంలో ఆధ్యాత్మిక శోభ కొనసాగుతోంది. భక్తుల భజనలు, హర్ హర్ మహాదేవ్ నామస్మరణతో ప్రయాగ్‌రాజ్ మార్మోగుతోంది. ఇక కుంభమేళాకు వస్తున్న చిత్రవిచిత్ర బాబాలు నెట్టింట వైరల్ అవుతున్నారు.ఉత్తర్‌ప్రదేశ్‌లోని ప్రయాగ్‌రాజ్‌లో 'మహా కుంభమేళా' భక్తజన సందోహంతో కోలాహలంగా ఉంది. ఈ మహా కుంభమేళాకు దేశ నలుమూలల నుంచి రకరకాల బాబాలు, సాధువులు తరలివస్తున్నారు. ఈ కుంభమేళాలో చిత్ర విచిత్రమైన బాబాలు భక్తులను ఆకట్టుకుంటున్నారు. వారిని దర్శించేందుకు భక్తులు సైతం క్యూ కడుతున్నారు. ఒకరు తలపై బార్లీ పంట సాగుచేస్తుంటే.. మరొకరేమో సంవత్సరాలుగా స్నానమే చేయలేదు. 45 కిలోల బరువున్న రకరకాల రుద్రాక్షలు ధరించిన వారు మరొకరు.. ఇలా చెప్పుకుంటే పోతే లిస్టు కాస్తపెద్దగానే ఉంటుంది. అయితే తాజాగా రష్యన్ బాబాగా పిలువబడే మరో బాబా అందరి దృష్టిని ఆకర్షించాడు. ఆ బాబా కథాకమామీషు ఏంటో తెలుసుకుందాం.మహాకుంభ మేళాలో రష్యాకు చెందిన 'బాహుబలి బాబా' ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తున్నారు. ఆరడుగుల ఎత్తు, కండలు తిరిగిన దేహం, అందమైన ముఖవర్చస్సుతో అందరినీ ఇట్టే ఆకట్టుకుంటున్నారు. అందుకే అందరూ ఆయన్ను 'బాహుబలి బాబా' అని పిలుస్తున్నారు. ప్రస్తుతం ఈయన సోషల్ మీడియాలో పాపులర్ అయిపోయారు. రష్యాలో ఉపాధ్యాయుడైన ఈయన ప్రపంచంలోని చాలా దేశాల్లో టూరిస్టుగా తిరిగారు. ఈ క్రమంలోనే 30 ఏళ్ల క్రితం భారత పర్యటనకు వచ్చారు. అదే ఆయన జీవితాన్ని మలుపు తిప్పింది. సనాతన ధర్మంతో ఇక్కడే ఆయనకు పరిచయం ఏర్పడింది. హిందూధర్మం గొప్పతనాన్ని గ్రహించి వెంటనే దాన్ని స్వీకరించారు. తన పేరును ఆత్మప్రేమ్ గిరి మహరాజ్‌గా మార్చుకున్నారు. భారత్‌లోనే కొంతకాలం ఉండి హిందూ పురాణాలు, ఇతిహాసాలను చదివాక నేపాల్‌కు వెళ్లి అక్కడ సనాతన ధర్మాన్ని ప్రచారం చేస్తున్నారు. కుంభమేళా, మహాకుంభ మేళాలు జరిగినప్పుడల్లా నేపాల్ నుంచి భారత్‌కు వచ్చి వెళుంటారు. కండలు తిరిగిన దేహంతో, మెరిసే ముఖంతో ఉన్న ఈ బాబాను చూసిన మహాభారతంలోని భీముడు గుర్తుకువస్తున్నాడని చాలామంది కామెంట్స్ పెడుతున్నారు.

## బీజేపీకి మద్దతు ఉపసంహరిస్తున్నట్లు ప్రకటించిన మణిపూర్ జేడీయూ నేత.. ఇంతలోనే..!



మణిపూర్‌లో భారతీయ జనతా పార్టీ పాలిత ప్రభుత్వానికి మద్దతు ఉపసంహరించుకుంటున్నట్లు నితీష్ కుమార్ నేతృత్వంలోని జేడీయూ పార్టీ ప్రకటించడం రాజకీయ వర్గాల్లో చర్చకు దారితీసింది. అయితే ఇది జరిగిన వెంటనే, బీజేపీ ప్రభుత్వానికి జేడీయూ మద్దతు కొనసాగుతుందని ఆ పార్టీ కేంద్ర నాయకత్వం ఒక ప్రకటన విడుదల చేసింది. అలాగే మణిపూర్‌లో జేడీయూ పార్టీ నేతకు ఉద్వాసన పలికారు.బీహార్ ముఖ్యమంత్రి నితీష్ కుమార్ నేతృత్వంలోని జనతాదళ్ (యునైటెడ్) బుధవారం (జనవరి 22) మణిపూర్ ప్రభుత్వానికి తన మద్దతును ఉపసంహరించుకుంది. మణిపూర్‌లో సీఎం ఎన్ బీరెన్‌సింగ్ నేతృత్వంలో బీజేపీ ప్రభుత్వం కొనసాగుతోంది. ఈ మేరకు %జీణఖ% ఒక లేఖ విడుదల చేసింది. మణిపూర్ ప్రభుత్వం నుండి మద్దతు ఉపసంహరించుకుంటున్నట్లు అధికారికంగా ప్రకటించింది.జేడీయూ 2022 నుంచి బీజేపీతో పొత్తు పెట్టుకుంది. కానీ ఇప్పుడు అధికార ప్రభుత్వానికి దూరమైంది. 2022లో ఆరుగురిలో ఐదుగురు % ఎమ్మెల్యేలు %దీబీూ%కి మద్దతు ఇచ్చారు. దీంతో మణిపూర్ రాష్ట్రంలో %దీబీూ% అధికారంలోకి వచ్చింది. ఇప్పుడు %జీణఖ% భారతీయ జనతా పార్టీ ప్రభుత్వానికి మద్దతు ఉపసంహరించుకుంటూ గవర్నర్‌కు అధికారిక లేఖను సమర్పించింది.జేడీయూ మద్దతు ఉపసంహరించుకున్నప్పటికీ, ముఖ్యమంత్రి బీరెన్ సింగ్ నేతృత్వంలోని బీజేపీ ప్రభుత్వ సుస్థిరతపై ఎలాంటి ప్రభావం ఉండదు. రాష్ట్ర అసెంబ్లీలో బీజేపీకి ఉన్న మెజారిటీ ఏ మాత్రం రాజకీయ జోక్యం లేకుండానే అధికారంలో కొనసాగడం మణిపూర్ రాజకీయాల్లో మార్పుకు సంకేతం. అయితే, బీజేపీ ప్రభుత్వ చర్యలు, నిర్ణయాలపై దీని ప్రభావం ఇప్పట్లో కనిపించదు.అయితే ఇంతలోనే మణిపూర్‌లోని జనతాదళ్ (యునైటెడ్) బిజెపి ప్రభుత్వానికి మద్దతు ఉపసంహరించుకుంటున్నట్లు ప్రకటించిన తర్వాత, పార్టీ డ్యామేజ్ కంట్రోల్‌లోకి వెళ్లింది. మణిపూర్ యూనిట్ జేడీయూ అధ్యక్షుడు క్షేత్రమయుమ్ బీరెన్ సింగ్‌ను పార్టీ నుంచి తొలగించింది. దీంతో పాటు, మణిపూర్‌లో ఎన్ బీరెన్ సింగ్ నేతృత్వంలోని బిజెపి ప్రభుత్వానికి మద్దతు కొనసాగిస్తామని పార్టీ ప్రకటించింది. మద్దతు ఉపసంహరణ వాదనలు నిరాధారమైనవి అని పార్టీ విడుదల చేసిన ప్రకటనలో పేర్కొంది. కేంద్ర నాయకత్వాన్ని సంప్రదించకుండానే మద్దతు ఉపసంహరించుకోవాలనే నిర్ణయాన్ని పునరుద్ఘాటిస్తూ సింగ్ ఒక లేఖ రాశారని ఆ ప్రకటన పేర్కొంది. %జీణఖ% తన బహిష్కరణకు క్రమశిక్షణా రాహిత్యమే కారణమని పేర్కొంది. రాష్ట్రంలో జాతీయ స్థాయిలో భారతీయ జనతా పార్టీతో పొత్తు కొనసాగుతుందని జేడీయే నాయకత్వం స్పష్టం చేసింది.2013లో తొలిసారిగా నరేంద్ర మోదీ ప్రధాని అభ్యర్థి అయిన తర్వాత బీజేపీతో జేడీయూ పొత్తును తెంచుకున్న సంగతి తెలిసిందే. నితీష్ కుమార్ ఈ నిర్ణయం మతతత్వానికి వ్యతిరేకంగా పోరాటం అని పేర్కొన్నారు. దీని తర్వాత బీహార్‌లో జేడీయూ భిన్నమైన మార్గాన్ని అవలంబించింది. ఆర్జేడీతో మహాకూటమిని ఏర్పాటు చేసింది. ఆ తర్వాత 2017లో ఆర్జేడీ, కాంగ్రెస్‌తో మహాకూటమిని నితీష్ కుమార్ విడదీసి మళ్లీ బీజేపీతో చేతులు కలపడం బీహార్ రాజకీయాల్లో పెద్ద పరిణామంగా భావించారు. బీజేపీ, జేడీయూ కలిసి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసి నితీశ్ కుమార్ ముఖ్యమంత్రి అయ్యారు.ఆగస్టు 2022లో జేడీయూ మరోసారి బీజేపీతో పొత్తును తెంచుకుంది. నితీష్ కుమార్ దీనిని బీజేపీ కుట్ర, ఒత్తిడి రాజకీయం అని అభివర్ణించారు. దీని తర్వాత జేడీయూ ఆర్జేడీ, కాంగ్రెస్ తదితర పార్టీలతో కలిసి మహాకూటమి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసింది. బీహార్ రాజకీయాల్లో బీజేపీ, జేడీయూల కూటమి ఏర్పడి చాలాసార్లు తెగిపోయింది. అయితే, ప్రస్తుతం బీహార్‌లో భారతీయ జనతా పార్టీ, జనతాదళ్ యునైటెడ్ సంకీర్ణ ప్రభుత్వం నడుస్తోంది.

## అయోధ్యలో శ్రీరాముని విగ్రహ ప్రతిష్ఠాపన తొలి వార్షికోత్సవం..భక్తజన సంద్రం

ఆంగ్ల క్యాలెండర్ ప్రకారం, అయోధ్యలో రామ్ లల్లా విగ్రహ ప్రాణ ప్రతిష్ఠ తొలి వార్షికోత్సవం సందర్భంగా బుధవారం దేశం అంతటి నుంచి వేలాది మంది భక్తులు రామ్ మందిరాన్ని దర్శించుకున్నారు. అయోధ్యలో కొత్తగా నిర్మించిన ఆలయంలో రామ్ లల్లా విగ్రహానికి నిరుడు జనవరి 22న ప్రాణ ప్రతిష్ఠ చేశారు. ప్రధాని నరేంద్ర మోడీ సారథ్యంలో ఆ మైలురాయి ఉత్సవం జరిగింది. గట్టి భద్రత ఏర్పాట్ల మధ్య శ్రీరాముని విగ్రహ దర్శనార్థంబుధవారం సాయంత్రం పొద్దుపోయేంత వరకు ఆలయానికి వస్తూనే ఉండగా, 'జై శ్రీరామ్' పవిత్ర నినాదం మిన్నంటిందని అధికారులు తెలియజేశారు.

# ఒక్క రోజులో 100 ఎగ్జిక్యూటివ్ ఆర్డర్స్? అమెరికా అధ్యక్షుడిగా ట్రంప్ ఏం చేస్తారు?



అమెరికా అధ్యక్షుడిగా బాధ్యతలు చేపట్టిన వెంటనే తన ప్రతిష్ఠాత్మక అజెండాను అమలు చేసే విషయంలో అందరికీ "తల తిరిగేలా" ప్రచండ వేగంతో పరిపాలన కొనసాగిస్తానని డోనల్డ్ ట్రంప్ హామీ ఇచ్చారు.అమెరికా 47వ అధ్యక్షుడిగా ట్రంప్ బాధ్యతలు చేపట్టిన కొన్ని గంటలలోపే దాదాపు 100 ఎగ్జిక్యూటివ్ ఆర్డర్స్ జారీ చేయవచ్చని మీడియా కథనాలు చెబుతున్నాయి.అధ్యక్షుడు ఫెడరల్ ఏజెన్సీలకు జారీ చేసే ఆదేశాలు వలసల నుంచి సరిహద్దు విధానం, వాతావరణ మార్పులపై చర్యలు, ఇంధనం, క్రిప్టో కరెన్సీ లాంటి అనేక అంశాలను ప్రభావితం చేయవచ్చు.ఈ ఆదేశాలకు పార్లమెంట్ అనుమతి అవసరం లేదు. వీటిని రద్దు చేయడం, తొలగించడం, ఆపెయ్యడం లాంటివి జరిగేదాకా లేదా వీటి కాలపరిమితి ముగిసే వరకు చట్టం మాదిరిగా అమల్లో ఉంటాయి. అమెరికన్ పార్లమెంట్‌లో రిపబ్లికన్లకు పట్టుంది. అయితే ట్రంప్ ప్రణాళికల్లో కొన్నింటిని కోర్టుల్లో లేదా మరో చోట సవాలు చేస్తామని హక్కుల సంస్థలు, డెమోక్రటిక్ గవర్నర్లు చెబుతున్నారు.
అధ్యక్షుడిగా బాధ్యతలు చేపట్టిన తొలి రోజు నుంచే అమెరికా చరిత్రలో ఎన్నడూ లేనంత భారీ స్థాయిలో అక్రమవలసదారుల్ని తిప్పి పంపించే కార్యక్రమం ప్రారంభిస్తానని ట్రంప్ ఎన్నికల ప్రచారంలో హామీ ఇచ్చారు.
సరైన పత్రాలు లేకుండా అమెరికాలో ఉంటూ నేరాలకు పాల్పడుతున్న వారిపై ఫిర్యాదు చేసేందుకు హాట్ లైన్ ఏర్పాటు చేస్తామని ట్రంప్ అమ్ములపొదిలో కీలక అస్త్రం, సరిహద్దు సీజర్ టామ్ హొమన్ ప్రకటించారు.అలాగే ఫెడరల్ అధికారులు చర్చిలు, స్కూళ్ల మీద దాడి చేయకుండా చాలా కాలంగా అమల్లో ఉన్న విధానానికి ముగింపు పలుకుతానని ట్రంప్ ప్రకటించారు.
అక్రమ వలసదారుల్ని సామూహికంగా తిప్పి పంపించే కార్యక్రమం చేపడితే, అందుకు అవసరమైన విమానాలు, ఇతర వనరుల సమస్యలతో పాటు ఇమ్మిగ్రేషన్, మానవహక్కుల కార్యకర్తల నుంచి న్యాయపరమైన సవాళ్లు కూడా ఎదురయ్యే అవకాశం ఉంది.
ట్రంప్ అధ్యక్ష భవనంలోకి అడుగు పెట్టగానే మెక్సికన్లను తిప్పి పంపించే కార్యక్రమం చేపట్టవచ్చు. ప్రస్తుతం అమెరికాలో ఆశ్రయం కోరుతున్న మెక్సికన్ల సంఖ్య 70 వేలు ఉంది.అమెరికాలో పుట్టిన వారికి అమెరికా పౌరసత్వం లభిస్తుందనే 150 ఏళ్ల నాటి రాజ్యాంగబద్ధమైన హక్కు హాస్యాస్పదమైనదని, దీన్ని తొలి రోజునే తొలగిస్తానని ట్రంప్ చెప్పారు.అయితే ఇది అంత తేలికైన వ్యవహారం కాదు. కేవలం ఎగ్జిక్యూటివ్ ఆర్డర్ జారీ చేస్తే సరిపోదు. ఎందుకంటే పౌరసత్వం అనేది అమెరికన్ రాజ్యాంగం ఇచ్చిన హక్కు. రాజ్యాంగాన్ని మార్చాలంటే శాసనపరంగా చాలా క్లిష్టమైన వ్యవహారం.ప్రజల ఆరోగ్యాన్ని రక్షించేందుకు అమెరికాలోకి వలసలు రాకుండా సరిహద్దుల్ని మూసివేసేందుకు టైటిల్ 42 అనే పిలిచే ప్రతిపాదనను 1944లో తీసుకొచ్చారు. కోవిడ్ సమయంలో దీన్ని ఉపయోగించారు. ఈసారి అలాంటి వ్యాధి ఏదైనా విజృంభిస్తే, దాన్ని ఉపయోగించుకుని అమెరికా దక్షిణ సరిహద్దును మూసివేస్తారని అమెరికన్ మీడియా అంచనా వేసింది.ట్రంప్ తొలిసారి అధ్యక్షుడైన తర్వాత అమెరికా- మెక్సికో మధ్యన గోడ నిర్మించేందుకు ఎగ్జిక్యూటివ్ ఆదేశాలపై సంతకం చేశారు. ఇప్పటికే అక్కడక్కడా గోడ నిర్మాణం పూర్తయింది. ఇంకా కొన్ని చోట్ల పనులు మిగిలి ఉన్నాయి. ఈసారి ట్రంప్ దీని నిర్మాణం పూర్తి చేయవచ్చు.ఫొటో క్యాప్షన్,చైనా నుంచి దిగుమతి అయ్యే వస్తువుల మీద 60 శాతం పన్నులు విధిస్తానని ట్రంప్ గతంలో చెప్పారు.
అమెరికన్ ఉత్పత్తులకు ప్రాధాన్యత ఇచ్చేందుకు, ఇతర దేశాల నుంచి దిగుమతి చేసుకునే వస్తువులపై భారీగా సుంకాలు విధిస్తామని ట్రంప్ చెప్పారు.ట్రంప్ తొలిసారి అధ్యక్ష బాధ్యతలు చేపట్టినప్పుడు సుంకాలు విధించారు. అందులో చైనా మీద విధించిన కొన్ని సుంకాలను జో బైడెన్ కొనసాగించారు.
అయితే ఈసారి అన్ని దిగుమతుల మీద 10 శాతం పన్నులు విధిస్తామని, మెక్సికో, కెనడా నుంచి వచ్చే వాటి మీద 25శాతం, చైనా నుంచి దిగుమతి అయ్యే వస్తువుల మీద 60 శాతం సుంకాలు విధిస్తామని ట్రంప్ చెప్పారు. అధ్యక్ష బాధ్యతలు చేపట్టిన తొలి రోజునే సుంకాల పెంపుపై ఎగ్జిక్యూటివ్ ఆర్డర్స్ జారీ చేస్తానని ట్రంప్ గతంలో అన్నారు.పన్నులు పెంచితే వినిమయ వస్తువుల ధరలు పెరిగే అవకాశం ఉంది. నిత్యావసరాల ధరలు పెరిగే ద్రవ్యోల్బణం పెరుగుతుంది. ట్రంప్ తమ ఉత్పత్తుల మీద పన్నులు పెంచితే తాము కూడా అమెరికా నుంచి దిగుమతి అయ్యే వస్తువుల మీద పన్నులు పెంచాలని కొన్ని దేశాలు ఆలోచిస్తున్నాయి.
ట్రంప్ క్రిప్టో కరెన్సీకి అత్యధిక ప్రాధాన్యత ఇస్తున్నారు. అధ్యక్ష ఎన్నికల్లో ఆయన విజయం సాధించిన తర్వాత క్రిప్టో విలువ 30 శాతం పెరిగింది.ట్రంప్ వీలైనంత త్వరగా జాతీయ స్థాయిలో బిట్ కాయిన్లను పోగు చేస్తారని కొంతమంది భావిస్తున్నారు. బంగారం, చమురు నిల్వల మాదిరిగానే బిట్ కాయిన్లను కూడా నిల్వ చేస్తారని భావిస్తున్నారు."అమెరికన్లకు ప్రయోజనం అందించేలా శాశ్వతంగా జాతీయ ఆస్తిగా ఉంటుంది" అని ట్రంప్ గతంలో చెప్పారు. క్రిప్టో మద్దతుదారులు ఈ ప్రణాళికను ప్రస్తుతిస్తున్నారు.ఫొటో క్యాప్షన్,అమెరికా ఇంధన భద్రత కోసం జో బైడెన్ విధానాల్ని ఉపసంహరించుకుంటూ ట్రంప్ నిర్ణయం తీసుకునే అవకాశం ఉంది.కాలుష్యాన్ని నియంత్రించేందుకు, పచ్చదనాన్ని మెరుగుపరిచేందుకు నిధులు, మౌలిక వసతులు కల్పించడంతో పాటు వరుస నిర్ణయాలు, చట్టాలు చేసిన వ్యక్తిగా జో బైడెన్ గుర్తింపు తెచ్చుకున్నారు. ఆయన సాధించిన విజయాల్లో ఇది ఒకటి.పర్యావరణానికి సంబంధించి బైడెన్ తీసుకున్న అనేక నిర్ణయాలను తాను తొలగిస్తానని ట్రంప్ స్పష్టం చేశారు. ఫెడరల్



ప్రభుత్వ భూముల్లో ఖనిజ వనరుల వెలికితీతకు ఆయన కార్యనిర్వాహక ఆదేశాలు జారీ చేసే అవకాశం ఉంది. ఇంధనం విషయంలో అమెరికా స్వయం సమృద్ధి సాధించేందుకు ఇది కీలకం అని ట్రంప్ భావిస్తున్నారు. పవన విద్యుదుత్పత్తికి సంబంధించి ఆమోదించిన కొత్త ప్రాజెక్టుల్ని రద్దు చేయడంతో పాటు ఎలక్ట్రిక్ వాహనాలు తప్పనిసరి అనే విధానాన్ని కూడా రద్దు చేస్తామని ట్రంప్ హామీ ఇచ్చారు.2017లో ట్రంప్ వైట్‌హౌస్‌లోకి అడుగుపెట్టిన ఆరు నెలలకే పారిస్ ఒప్పందం నుంచి వైదొలగుతున్నట్లు ప్రకటించారు.2021లో బైడెన్ అధ్యక్ష బాధ్యతలు చేపట్టిన తొలి రోజే ఈ ఒప్పందంలో అమెరికా తిరిగి చేరింది. అయితే ట్రంప్ ఈసారి అధ్యక్షుడైన వెంటనే పారిస్ ఒప్పందం నుంచి అమెరికా మళ్లీ వైదొలగనుంది. వారికి క్షమాభిక్ష
2021లో అమెరికన్ పార్లమెంట్ మీద దాడి కేసులో దోషులుగా తేలిన వందల మంది సోమవారం ట్రంప్ అధ్యక్ష బాధ్యతలు చేపట్టడం కోసం ఎదురు చూస్తున్నారు. ఆయన అధ్యక్ష భవనంలోకి అడుగు పెట్టగానే వారికి క్షమాభిక్ష పెట్టే అవకాశం ఉంది.
"వారిలో చాలా మందికి క్షమాపణ చెప్పాలనుకుంటున్నాను. అయితే అది అందరికీ కాదు. ఎందుకంటే ఒకరిద్దరు హద్దులు దాటి ప్రవర్తించారు" అని ట్రంప్ స్పష్టం చేశారు.అమెరికన్ కాంగ్రెస్ మీద ట్రంప్ మద్దతుదారులు దాడి చేసి నాలుగేళ్లైంది. ఆ దాడులకు సంబంధించి 1,583 మందిని అరెస్ట్ చేసినట్లు న్యాయ విభాగం తెలిపింది. ఇందులో 600 మందికిపైగా నిందితులపై 'అధికారుల మీద దాడి చేయడం' లేదా 'వారి విధులను అడ్డుకోవడం' వంటి అభియోగాలు మోపారు.యుక్రెయిన్‌కు అమెరికా మందుపాతరలు.. సరఫరాకు బైడెన్ ఆమోదం
అధ్యక్షుడిగా బాధ్యతలు చేపట్టిన తొలి రోజే యుక్రెయిన్‌లో యుద్ధానికి ముగింపు పడేలా చేస్తానని ట్రంప్ చెప్పారు. తర్వాత అందుకు ఆరు నెలలు పట్టవచ్చన్నారు. యుక్రెయిన్ విషయంలో ఆయన వ్యూహం ఏంటి? ఏం చేస్తారు? అనే దానిపై స్పష్టత లేదు. ట్రంప్ అధ్యక్షుడిగా బాధ్యతలు చేపట్టడానికి ముందే గాజాలో కాల్పుల విరమణ అమలులోకి తెచ్చిన ఘనతను తన ఖాతాలో వేసుకున్నారు. అధ్యక్షుడు బైడెన్ దీన్ని 'జోక్' అని అభివర్ణించినప్పటికీ, ట్రంప్‌తో పాటు ఆయన సంధానకర్త వల్లనే కాల్పుల విరమణ ఒప్పందం కుదిరిందనే అంతర్జాతీయ కథనాలు చెబుతున్నాయి.తీవ్రవాదాన్ని ప్రోత్సహిస్తున్న దేశాల జాబితా నుంచి క్యూబాను తొలగిస్తూ జో బైడెన్ తీసుకున్న నిర్ణయాన్ని వెనక్కి తీసుకుంటూ ట్రంప్ ఎగ్జిక్యూటివ్ ఆర్డర్‌ను తీసుకురావచ్చు. వెనెజ్వేలా మీద మళ్లీ ఆంక్షలు విధించే అవకాశం ఉంది. ట్రంప్ తొలిసారి అధ్యక్షుడైనప్పుడు కూడా ఈ రెండు దేశాలను లక్ష్యంగా చేసుకున్నారు. ఈసారి ఈ వైఖరిలో ఎలాంటి మార్పు ఉండకపోవచ్చు.
ప్రపంచంలో అతిపెద్ద ద్వీపం, డెన్మార్క్‌లో భాగమై స్వతంత్ర ప్రతిపత్తితో ఉన్న గ్రీన్‌ల్యాండ్‌ను స్వాధీనం చేసుకునేందుకు ట్రంప్ ప్రయత్నిస్తారా? ట్రంప్ పాలనలో అత్యంత ఆసక్తికరమైన అంశం ఇది. ఇప్పటికే అక్కడ అమెరికన్ సైనిక స్థావరం ఉంది. కెనడా అమెరికాలో 51వ రాష్ట్రం అవుతుందా? ఎప్పటిలాగే ఆయన ఈ రెండు అంశాల మీద జోక్ చేశారా?ట్రంప్ ఏ ప్రణాళిక కూడా ఆచరణాత్మకంగా కనిపించడం లేదు. విస్తరణ వాదంతో ఇటీవల ట్రంప్ చేసిన వ్యాఖ్యలపై అనేక దేశాలు సందేహాలు వ్యక్తం చేస్తున్నాయి.ఇటీవల కొన్నేళ్లుగా, అమెరికాలోని స్కూళ్లు, వాణిజ్య సంస్థలు మహిళలు, వివక్ష ఎదుర్కొంటున్న మైనార్టీలను ప్రోత్సహించేలా విధానాలను అమలు చేస్తున్నాయి.వీటిని, "వైవిధ్యం, సమానత్వం, సమభావన"గా పేర్కొంటున్నారు. అయితే దీన్ని అనేక మంది సంప్రదాయవాదులు వ్యతిరేకిస్తున్నారు. దీనికి వ్యతిరేకంగా కేసులు కూడా నడుస్తున్నాయి. ట్రంప్ వీటన్నింటినీ తొలగిస్తామని చెప్పారు. మెటా, వాల్‌మార్ట్, అమెజాన్ లాంటి పెద్ద సంస్థలు అధ్యక్ష ఎన్నికలు పూర్తైనప్పటి నుంచి ఈ విధానాన్ని పక్కన పెట్టాయి.డీఈఐ కార్యక్రమాన్ని అమలు చేస్తున్న స్కూళ్లకు కేంద్ర నిధులు అందించడాన్ని నిలిపివేస్తూ ట్రంప్ ఎగ్జిక్యూటివ్ ఆర్డర్ జారీ చేసే అవకాశం ఉంది. క్రిటికల్ రేస్ థియరీ బోధించే స్కూళ్లకు కూడా నిధులు నిలిపివెయ్యవచ్చు.తన కంటే ముందు పని చేసిన రిపబ్లికన్ల మాదిరిగానే, ట్రంప్ కూడా మెక్సికన్ సిటీ పాలసీని పునరుద్ధరించవచ్చు. ఇందులో భాగంగా అబార్షన్ కౌన్సిలింగ్ నిర్వహించే అంతర్జాతీయ గ్రూపులకు ఫెడరల్ ఫండింగ్‌ను నిలిపివేస్తారు.కేంద్ర ఆరోగ్య సంస్థలు అబార్షన్ చేయకుండా నిరోధిస్తూ రూపొందించిన 'టైటిల్ ఎక్స్' నిబంధనను ట్రంప్ పునరుద్ధరించే అవకాశం ఉందని భావిస్తున్నారు.స్కూళ్లు, ఆరోగ్య సేవల్లో "లింగ మార్పిడి పిచ్చి" అని పిలిచే దానిని ట్రంప్ పదే పదే విమర్శిస్తూ వచ్చారు. లింగమార్పిడి చేయించుకున్న మహిళలను క్రీడల్లో పాల్గొనడాన్ని నిషేధిస్తానని చెప్పారు.మగవారితో సెక్స్‌కు నో.. పిల్లలు కనడానికి నో.. ఏమిటీ 4బీ ఉద్యమం?అమెరికా 47వ అధ్యక్షుడిగా తాను ప్రమాణ స్వీకారం చేసిన తర్వాత టిక్ టాక్ మీదున్న నిషేధాన్ని తాత్కాలికంగా 90 రోజులపాటు వాయిదావేసే అవకాశాలు 'ఎక్కువగా ఉన్నాయని' ట్రంప్ చెప్పారు.ఈ అంశంపై మొదటి రోజునే అధ్యక్ష కార్యాలయం నుంచి ప్రకటన వచ్చే అవకాశం ఉందని ఎన్‌బీసీ న్యూస్‌తో చెప్పారు.ట్రంప్ గతంలో టిక్‌టాక్‌పై నిషేధానికి మద్దతిచ్చారు. అయితే ఇటీవల తన నిర్ణయాన్ని మార్చుకన్నారు. గతేడాది ఎన్నికల ప్రచారం సమయంలో తన వీడియోలకు టిక్‌టాక్‌లో బిలియన్ల కొద్దీ వ్యూస్ వచ్చాయని గుర్తు చేశారు.

# నగరమా? ఇది శవాగారమా?

గాజా స్ట్రిప్‌లో జరిగిన విధ్వంసం స్థాయిని రెస్క్యూ వర్కర్లు, పౌరులు అంచనా వేయడం మొదలుపెట్టారు.శిథిలాలలో పదివేలకు పైగా మృతదేహాలు ఉండొచ్చని గాజా సివిల్ డిఫెన్స్ ఏజెన్సీ చెప్పింది. ఇది గాజాలోని ప్రధాన అత్యవసర ప్రతిస్పందన సేవల సంస్థ.
వంద రోజుల్లోగా మృతదేహాలన్నీ వెలికితీయాలని తాము భావిస్తున్నామని బీబీసీకి ఏజెన్సీ అధికార ప్రతినిధి మహమూద్ బాసల్ చెప్పారు. కానీ, బుల్డోజర్లు ఇతర పరికరాల కొరత కారణంగా మృతదేహాల వెలికితీత ఆలస్యమయ్యేలా ఉందని ఆయన అన్నారు.ఆదివారం నాటి కాల్పుల విరమణ తర్వాత, గాజాలో తీసిన కొత్త ఫోటోలు 15 నెలల కాలంలో ఇజ్రాయెల్ చేసిన దాడుల్లో జరిగిన విధ్వంసాన్ని కళ్లకు కడుతున్నాయి. ముఖ్యంగా ఎన్‌క్లేవ్‌కు ఉత్తరాన జరిగిన విధ్వంసకాండను చూపుతున్నాయి.గాజాలోని 60 శాతం నిర్మాణాలు నాశనమయ్యాయని గతంలో ఐక్యరాజ్యసమితి అంచనా వేసింది.
ఆదివారం కాల్పుల విరమణ మొదలు కాగానే బాంబుల మోతల స్థానంలో సంబరాలు కనిపించాయి. కానీ, గాజా అంతటా ప్రజలు ఎదుర్కొంటున్న పరిస్థితులు నిరాశజనకంగానే ఉన్నాయి.యుద్ధం వల్ల గాజాకు చెందిన 20 లక్షల మందికి పైగా ప్రజలు నిరాశ్రయులు అయ్యారని ఐక్యరాజ్యసమితి వరల్డ్ ఫుడ్ ప్రోగ్రామ్ (డబ్ల్యూఎఫ్‌పీ) పేర్కొంది. వారంతా ఆదాయం లేక, బతకడం కోసం సహాయంగా లభించే ఆహారం (ఫుడ్ ఎయిడ్)పైనే పూర్తిగా ఆధారపడ్డారని తెలిపింది.ఆదివారం కాల్పుల విరమణ మొదలైన తక్షణమే గాజాలోకి సహాయ సామగ్రి రావడం మొదలైంది. ఆదివారం గాజా స్ట్రిప్‌లోకి సహాయక సామగ్రిని తీసుకొచ్చిన 630కి పైగా లారీలు వెళ్లినట్లు ఐక్యరాజ్యసమితి తెలిపింది.సోమవారం ఈ ఎన్‌క్లేవ్‌లోకి మరో 915 లారీలు సహాయక సామగ్రితో ప్రవేశించినట్లు, 15 నెలల క్రితం యుద్ధం మొదలైనప్పటి నుంచి చూస్తే ఇదే అత్యధికం అని ఐక్యరాజ్యసమితి వెల్లడించింది.గాజా స్ట్రిప్‌కు తిరిగి జీవం పోసే సవాలులో సహాయక సామగ్రి రావడం కేవలం తొలి అడుగు మాత్రమేనని గాజాలోని ఐక్యరాజ్యసమితి పాలస్తీనియన్ రెఫ్యూజీ ఏజెన్సీ 'యూఎన్‌ఆర్‌డబ్ల్యూఏ' తాత్కాలిక డైరెక్టర్ శామ్ రోజ్ అన్నారు.
"మేం కేవలం ఆహారం, ఆరోగ్య సంరక్షణ, భవనాలు, రోడ్లు, మౌలిక వసతుల నిర్మాణం గురించి మాత్రమే మాట్లాడటం లేదు. ఇక్కడి ప్రజలు, వ్యక్తులు, కుటుంబాలు, కమ్యూనిటీలను తిరిగి నిలబెట్టాల్సిన అవసరం ఉంది.ఈ 16 నెలలుగా వారు అనుభవించిన వేదన, బాధ, నష్టాలు, క్షోభ, దు:ఖం, అవమానాలు, క్రూరత్వం నుంచి వారిని బయటకు తీసుకురావాలి. దీనికి చాలా సమయం పడుతుంది" అని ఆయన వివరించారు.తొలి విడత మార్పిడిలో భాగంగా హమాస్ చెర నుంచి విముక్తి పొందిన ముగ్గురు బందీల కుటుంబాలు సోమవారం రాత్రి ఇజ్రాయెల్‌లోని టెల్ అవీవ్‌లో ఒక న్యూస్ కాన్ఫరెన్స్‌లో మాట్లాడాయి.ఎమిలీ డమారి తల్లి మాండీ డమారీ మాట్లాడుతూ, తన కూతురు ధైర్యంగా ఉందని కోలుకుంటోందని చెప్పారు. 2023 అక్టోబర్ 7న హమాస్ చేసిన దాడిలో ఎమిలీ తన చేతి వేళ్లు రెండింటిని కోల్పోరు.చెర నుంచి బయటపడిన రోమి గోనెన్ తల్లి మైరవ్ లెషెమ్ గోనెన్ కూడా మాట్లాడారు.
"మా రోమి తిరిగొచ్చింది. అన్ని కుటుంబాలు మళ్లీ తమ వారిని కలుసుకోవాలి. మిగతా కుటుంబాలను తలుచుకుంటే బాధగా ఉంది" అని మైరవ్ అన్నారు.ఈ న్యూస్ కాన్ఫరెన్స్‌కు ముందు ఇజ్రాయెల్ అధికారులు కొత్త ఫుటేజీని విడుదల చేశారు. ఆదివారం గాజానుంచి బయటకొచ్చిన కొన్ని క్షణాల తర్వాత డమారి (28), గోనెన్ (24), డోరోన్ స్టీన్‌బ్రిచర్ (31) కన్నీళ్లతో తమ తల్లులతో మాట్లాడుతున్నట్లుగా ఆ ఫుటేజీలో కనిపిస్తుంది.ఒకవేళ కాల్పుల విరమణ తొలి దశ కొనసాగితే, రాబోయే 40 రోజుల్లో ఇజ్రాయెల్ జైళ్లలో ఉన్న 1800 మంది పాలస్తీనియన్ ఖైదీల విడుదలకు బదులుగా, గాజా నుంచి మరో 30 మంది ఇజ్రాయెల్ బందీలు బయటకు వస్తారు.%15నెలలకు పైగా సాగిన యుద్ధంలో గాజాలో 46,900 మందికి పైగా చనిపోయారని, 1,10,700 మందికి పైగా గాయపడ్డారని పాలస్తీనా ఆరోగ్య మంత్రిత్వ శాఖ అంచనా వేసింది.ఇందులో సామాన్య ప్రజలు, పోరాటయోధుల సంఖ్యను మంత్రిత్వశాఖ గుర్తించలేదు. కానీ, మృతుల్లో మహిళలు, చిన్నారులే ఎక్కువని వెల్లడించింది.

# 76 మంది చనిపోయిన హోటల్‌లో సరైన అగ్నిమాపక వ్యవస్థ లేదా?








తుర్కియేలోని ప్రఖ్యాత స్కీ రిసార్ట్ హోటల్‌లో భారీ అగ్నిప్రమాదం జరిగింది. ఈ ప్రమాదంలో 76 మందికిపైగా మరణించారు.మంటలనుంచి తప్పించుకునేందుకు కొందరు కిటికీల నుంచి కిందకు దూకారు.బోలు నగరంలో చెక్కతో నిర్మించిన 12 అంతస్తుల 'గ్రాండ్ కార్టల్ హోటల్'లో ఈ ప్రమాదం జరిగింది.ప్రమాద సమయంలో హోటల్‌లో 234 మంది ఉన్నారు. సెలవు రోజు కావడంతో రద్దీ ఎక్కువగా ఉంది.మంటలు అదుపులోకి రావడానికి 12 గంటల సమయంమృతుల సంఖ్య భారీగా ఉన్నట్టు తుర్కియే ఇంటరీయర్(హోం) మంత్రిత్వ శాఖ ప్రకటించింది.
ప్రమాదం నుంచి తప్పించుకునేందుకు కిటికీ నుంచి దూకడానికి ప్రయత్నించి ఇద్దరు మరణించారు. మంటలు అదుపులోకి తీసుకురావడానికి 12 గంటల సమయం పట్టిందని, హోటల్ యజమాని సహా 9మందిని అరెస్టు చేసినట్టు తుర్కియే న్యాయ శాఖ మంత్రి చెప్పారు.మృతుల్లో ఇస్తాంబుల్‌లోని ఫెనర్‌బాష్ స్పోర్ట్స్ క్లబ్ స్విమ్మర్, పదేళ్ల వెదియా నిల్ అపాక్, తన తల్లి ఫెర్డా ఉన్నట్టు నిర్ధరించారు. ఘటన తీవ్రంగా బాధించిందని క్లబ్ ఇన్‌స్టాగ్రామ్ పోస్టులో తెలిపింది.హోటల్‌లో చెఫ్ అయిన ఎస్లెమ్ ఉయానిక్, స్థానికంగా ప్రముఖ వ్యాపారవేత్త కూతురు సెరెన్ యమన్ డోగన్, ఆమె 17 ఏళ్ల కూతురు లలిన్ అగ్నిప్రమాదంలో చనిపోయారు.సొజ్కు న్యూస్ పేపర్ రైటర్ నెదిమ్ తుర్క్‌మెన్, ఆయన భార్య ఐసె నేవా, వారి ఇద్దరు పిల్లలు మృతుల్లో ఉన్నారు. ఓజీన్ యూనివర్సిటీ బిజినెస్ స్కూల్ డీన్, ప్రొఫెసర్ అటాకన్ యాల్సిన్ ప్రమాదంలో మరణించారు.24 ఏళ్ల దిలారా ఎర్మానోగ్లు గాయపడ్డారు. ఆమెను వెతికేందుకు బోలు వెళ్లిన తండ్రికి గుండెపోటు వచ్చింది. ఆరోగ్య కార్యకర్తలు ఆయనకు చికిత్స అందించారు.ప్రమాదంలో 51 మంది గాయపడ్డారని తుర్కియే ఆరోగ్య శాఖ మంత్రి కెమాల్ మెమిసోగ్లు తెలిపారు. వారిలో ఒకరు అత్యవసర విభాగంలో చికిత్స పొందుతున్నారని, 17 మంది డిశ్చార్జ్ అయ్యారని చెప్పారు.కిటికీల నుంచి వేలాడుతున్న నారలాంటిదాన్ని పట్టుకుని మంటల్లో కాలుతున్న భవనం నుంచి తప్పించుకునేందుకు బాధితులు ప్రయత్నాలు చేస్తున్న దృశ్యాలు సోషల్ మీడియాలో వైరల్ అయ్యాయి.మంటలు చెలరేగినప్పుడు తాను రెండో అంతస్థులో ఉన్నానని స్కీ ఇన్‌స్ట్రక్టర్ నెస్మి కెప్సెటుటాన్ బీబీసీతో చెప్పారు. స్కీ గది నుంచి తాను తప్పించుకోగలిగానని తెలిపారు. తర్వాత ఆయన సహాయక కార్యక్రమాల్లో పాలుపంచుకున్నారు.హోటల్ యాజమాని కుటుంబం ప్రమాదం జరిగిన సమయంలో అక్కడే ఉందని ప్రత్యక్షసాక్షులు చెప్పారు. కుటుంబంలో కొందరిని బయట చూశానని కెప్సెటుటాన్ తెలిపారు.ప్రమాదానికి కారణం ఇంకా గుర్తించలేదు. హోటల్ నాలుగో అంతస్తులోని రెస్టారెంట్ విభాగంలో మంటలు చెలరేగి పై అంతస్తులకు వ్యాపించామని ప్రాథమిక రిపోర్టులు తెలియజేస్తున్నాయని బోలు గవర్నర్ అబ్దులాజిజ్ ఐడిన్ చెప్పారు.బోలు ప్రధాన ప్రాంతం నుంచి కర్టల్‌కయాలోని హోటల్‌కు వెళ్లే దారి అంతా మంచుతో గడ్డకట్టిన వాతావరణం ఉండడంతో అగ్నిమాపక యంత్రాలు ప్రమాద స్థలిని చేరుకోవడానికి గంటకు పైగా సమయం పట్టిందని ఐడిన్ తెలిపారు. 267 మంది సిబ్బందిని అత్యవసర సర్వీసుల విభాగం ప్రమాదస్థలానికి పంపింది.
మంటలు వ్యాపించినప్పుడు పిల్లలు సహా అతిథులు గదుల్లో చిక్కుకుని ఉన్నారా అన్న కోణంలో దర్యాప్తు చేస్తున్నారు.హోటల్ నుంచి తప్పించుకునేందుకు రెండు సురక్షిత మార్గాలున్నాయని ఇంటీరియర్ మంత్రిత్వశాఖ తెలిపింది. తాను 30 నుంచి 35 మందిని రక్షించగలిగానని హోటల్ వర్కర్ ఒకరు చెప్పారు.మంటలకు గల కారణాలపై దర్యాప్తు చేస్తున్నామని న్యాయశాఖ మంత్రి యిల్మాజ్ టంక్ చెప్పారు.2024లో హోటల్‌లో చివరిసారి తనిఖీలు జరిపారు. అగ్నిప్రమాదాల భద్రతకు సంబంధించి ఎలాంటి లోపాలు కనిపించలేదని పర్యటక శాఖమంత్రి చెప్పారు.
అయితే, నిబంధనల ప్రకారం ఆటోమేటిక్ అగ్నిమాపక వ్యవస్థ ఉండాలని తుర్కియే ఇంజినీర్స్ ఆర్కిటెక్ట్స్ యూనియన్ చాంబర్స్(టీఎంఎంవోబీ) తెలిపింది.ఆటోమాటిక్ స్ప్రింక్లర్ వ్యవస్థను 2008లో ఏర్పాటుచేసినట్టు హోటల్ వెబ్‌సైట్ ఫోటోల్లో కనిపిస్తోందని, నిజానికి దాన్ని ఏర్పాటుచేయలేదని యూనియన్ ఓ ప్రకటనలో తెలిపింది.మృతులకు నివాళిగా తుర్కియేలో ఒక రోజు సంతాపదినం పాటిస్తున్నారు. తుర్కియే జెండాను సగానికి అవనతం చేశారు.

# మహిళ హ్యాండ్‌బ్యాగ్‌పై అనుమానం.. ఓపెన్ చేసిన చూడగా ఖాకీలకే ఊహించని ఝలక్..!

ఇక్కడ ఒక మహిళ బ్యాగ్‌ని చూసిన పోలీసుల కళ్లు బైర్లు కమ్మేసినంత పనైంది. ఆ వెంటనే సదరు మహిళను అరెస్టు చేశారు పోలీసులు. ఆమె ఉపయోగించిన బ్యాగ్‌పై ఎవరూ ఎక్కడ చూడని విధంగా వింతగా కొన్ని అక్షరాలు రాసి ఉండటం గమనించిన పోలీసులు ఒక్కసారిగా అవాక్కయ్యారు.. ఆ వెంటనే ఆమెను అదుపులోకి తీసుకుని విచారించగా ఖాకీలకే మైండ్ బ్లాంక్ అయినంత పనైంది. ఆ బ్యాగ్ తెరిచి చూసిన పోలీసులు ఆమెను అరెస్ట్ చేసి స్టేషన్‌కు తరలించారు. పూర్తి వివరాల్లోకి
%అమెరికా నుంచి ఓ ఆసక్తికర కేసు వెలుగులోకి వచ్చింది. ఇక్కడ ఒక మహిళ బ్యాగ్‌ని చూసిన పోలీసుల కళ్లు బైర్లు కమ్మేసినంత పనైంది. ఆ వెంటనే సదరు మహిళను అరెస్టు చేశారు పోలీసులు. ఆమె ఉపయోగించిన బ్యాగ్‌పై ఎవరూ ఎక్కడ చూడని విధంగా వింతగా కొన్ని అక్షరాలు రాసి ఉండటం గమనించిన పోలీసులు ఒక్కసారిగా అవాక్కయ్యారు.. ఆ వెంటనే ఆమెను అదుపులోకి తీసుకుని విచారించగా ఖాకీలకే మైండ్ బ్లాంక్ అయినంత పనైంది. ఆ బ్యాగ్ తెరిచి చూసిన పోలీసులు ఆమెను అరెస్ట్ చేసి స్టేషన్‌కు తరలించారు. పూర్తి వివరాల్లోకి వెళితే
%పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం, ఆమె బ్యాక్‌ప్యాక్‌లో మెథాంఫేటమిన్, డ్రగ్ సామాగ్రిని గుర్తించిన పోలీసులు సదరు మహిళను అరెస్టు చేశారు. ఆశ్చర్యకరమైన విషయం ఏంటంటే.. డ్రగ్స్ రికవరీ చేసిన బ్యాగుపై.. విచిత్రంగా ఇలా రాసి ఉంది.. అసలు ఈ బ్యాగ్‌లో ఎలాంటి డ్రగ్స్ లేవని రాసి ఉంది. రోడ్డుపై పార్క్ చేసిన కారును పోలీసులు సోదా చేయగా అందులో మహిళతో పాటు డ్రగ్స్, కొన్ని రకాల ఇంజెక్షన్లు, డిజిటల్ స్కేల్స్, ఇతర మత్తుపదార్థాలు ఉండడంతో షాక్ తిన్నారు. కానీ, బ్యాగ్‌పై రాసి ఉన్న లైన్ చదివి అందరూ ఆశ్చర్యపోయారు.